# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*[Part II—Proceedings other than Questions and Answers]*

*OFFICIAL REPORT*

---

*Fifty fourth Day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Friday, the 28th March* 1958

The House met at Half Past Eight of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

## QUESTIONS AND ANSWERS

[SEE PART I]

## BUSINESS OF THE HOUSE

శ్రీ బసవమానయ్య (అంధోలు): నేను ఒక షార్ట్‌నోటీసు క్వశ్చన్ ఇచ్చానండి. దానిని మీరు ఒప్పుకొన్నారు. దానికి ఎప్పుడు జవాబు చెప్పబడుతుందో సెలవిస్తారా?

మిస్టర్ స్పీకర్: దానినిగురించి మంత్రులకు వ్రాయటం జరిగింది. 31వ తారీఖున దానికి జవాబు వస్తుందని ఆశిస్తున్నాము. ఆ రోజున జవాబువస్తే, ఆ షార్ట్‌నోటీసు క్వశ్చన్ తీసుకోబడుతుంది.

శ్రీ యస్. వి. కె. ప్రసాద్ (చెన్నూరు): హరిజనుల ఇళ్లు పీకివేసిన సంగతి గురించి, 74 వ రూలు క్రింద నేను ఒక తీర్మానం ఇచ్చాను. అది ఇచ్చి 12 రోజులైంది. అది చాలా ముఖ్యమైన విషయం కాబట్టి, దానినిగురించి ఎప్పుడు చెప్పగలరో తెలియజేస్తారా?

మిస్టర్ స్పీకర్: దానినిగురించి ఇంకా రాలేదు. రాగానే తీసుకోబడుతుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, నేను రూలు 74 క్రింద ఒక తీర్మానం ఇచ్చాను. అది ఇంతవరకు రాలేదు. అది 31వ తేదీనైనా తప్పక వస్తుందాండి? అక్కడ రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి, దానినిగురించి తొందరగా వచ్చేటట్లు చూస్తారా?

మిస్టర్ స్పీకర్: అవన్నీ ఆ యా మంత్రులకు పంపబడినవి. వాటికి జవాబు రాగానే తీసుకోవటం జరుగుతుంది. 31 వ తేదీనాటికి అవి వస్తాయని ఆశిస్తున్నాను. 31వ తేదీనాడు అవి వస్తే, తీసుకొందాము.

## DEMANDS FOR GRANTS FOR FURTHER EXPENDITURE IN THE YEAR 1957-58

*The Minister for Finance (Dr. B. Gopala Reddi):* Mr. Speaker Sir, I beg to move, on the recommendation of the Governer.

"That the following Demands for Grants for further expenditure be granted :

*(A) Expenditure on Revenue Account*

| | | Rs. |
|---|---|---|
| Demand No. | III — Stamps Administration | 7,43,000 |
| ,, | IV — Forest Department | 2,32,800 |
| ,, | VII — General Sales Tax and Other Taxes and Duties Administration | 9,35,200 |
| ,, | IX — Heads of State, Ministers and Headquarters Staff | 10,50,600 |
| ,, | X — State Legislature | 70,000 |
| ,, | XI — District Administration and Miscellaneous | 14,38,600 |
| ,, | XIV — Police | 8,16,400 |
| ,, | XVI — Education | 4,05,900 |
| ,, | XVII — Medical | 80,400 |
| ,, | XVIII — Public Health | 9,12,500 |
| ,, | XXIII — Industries | 100 |
| ,, | XXIV — Welfare of Scheduled Tribes, Castes Etc. | 1,07,900 |
| ,, | XXV — Other Miscellaneous Departments | 5,86,000 |

| | | | Rs. |
|---|---|---|---|
| Demand No. | XXVI | — Civil Works | 14,13,100 |
| ,, | XXVIII | — Famine | 70,00,000 |
| ,, | XXXII | — Stationery and Printing | 9,65,400 |
| ,, | XXXIII | — Miscellaneous | 200 |
| | | Total 'A' | 1,67,58,100 |

*B. Other Expenditture*

| | | | |
|---|---|---|---|
| Demand No. | XXXVI | — Compensation to Zamindars | 7,40,000 |
| ,, | XXXVII | — Capital outlay on Irrigation | 74,51,600 |
| ,, | XXXIX | — Capital outlay on Schemes of Agricultural improvements and research | 26,27,000 |
| ,, | XL | — Capitál outlay on Industrial Development | 6,04,700 |
| ,, | XLI | — Capital outlay on Multipurpose River Schemes | 85,83,300 |
| ,, | XLII | — Capital outlay on Civil Works | 800 |
| ,, | XLIII | — Capital outlay on Electricity Schemes | 8,04,48,600 |
| ,, | XLIV | — Other state Works | 100 |
| ,, | XLVI | — Commuted Value of Pensions | 4,23,000 |
| ,, | XLVII | — Capital outlay on State Schemes of Government Trading | 39,43,800 |
| ,, | XLVII-A | — Appropriations to the Contingency Fund | 20,00,000 |
| ,, | XLVIII | — Loans and Advances by the State Government | 100 |
| ,, | XLIX | — Inter-State Settlement | 1,63,500 |
| | | Total 'B' | 10,69,86,500 |
| | | Grand Total ... | 12,37,44,600 |

*Mr. Speaker :* Motion moved.

*DEMAND No. III — Stamps Administration - Rs.* 7,43,000

*Sri Baswa Manaiah (Andole) :* I beg to move:

To reduce the allotment of Rs. 7,43,000 for
Stamps Administration by Rs. 100

(కాపీయిస్ట్స్ వర్కర్సు యూనియన్ సెక్రటరీ గారిని పత్రికా ప్రకటన కావించిన నెపమున వారు రూల్సు ప్రకారము ప్రభుత్వ ఉద్యోగులలో లెక్కించబడిన వారైనను పనినుండి తొలగించిన ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 7,43,000 for
Stamps Administration by Rs. 100

(అవసరమయిన స్టాంప్స్ తాలూకా ట్రజరీ ఆఫీసులలో స్టాకు ఉంచలేని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 7,43,000 for
Stamps Administration by Rs. 100

(న్యాయము ప్రసాదించు మార్గముల సంబంధమయిన స్టాంపుల విలువల పెంచు విధానములను విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 7,43,000 for
Stamps Administration by Rs. 100

(కాపీయిస్ట్ వర్కర్సు యూనియన్ వారి కోరికలు మన్నించని విధానమును విమర్శించగలందులకు)

*DEMAND No. IV— Forest Department - Rs.* 2,32,800

*Sri Vavilala Gopalakrishnayya :* I beg to move :

To reduce the allotment of Rs. 2,32,800 for
Forest Department by Rs. 100

To impress upon the Government to allot the forest lands to the poor landless villagers of Bodanam, Gopalapuram, Kompalli, Chityala Yamajigudem in the Kompalli Reserve Forest for cultivation as they are not found useful for regeneration of forests.

*Sri Baswa Manaiah:* I beg to move:

To reduce the allotment of Rs. 2,32,800 for Forest Department by Rs. 100

(దేశ వెన్నెముక అయిన రయితులకు వ్యవసాయము మరియు గృహ అవసరాలకై కనీస కలపనయిన యిచ్చు ఆలోచనలేని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 2,32,800 for Forest Department by Rs. 100

(వ్యవసాయ పశువులకై గడ్డి మేపుటకు ఏ కనీస అడవిస్థలము కేటాయించని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 2,32,800 for Forest Department by Rs. 100

(సంవత్సరాల తరబడి సాగుచేయుచున్న వ్యవసాయదారుల అడవి భూములను పట్టాలపై యివ్వని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 2,32,800 for Forest Department by Rs. 100

(వ్యవసాయదారులు మరియు గొల్లల, లంబాడీల మొదలయిన వారి నుండి ఉద్యోగులు దక్షిణలు పుచ్చుకొన్నను ప్రభుత్వము మూకీభవించువిధానము విమర్శించుటకు)

*DEMAND No. VII—General Sales Tax and Other Taxes and Duties Administration - Rs. 9,35,200*

*Sri Vavilala Gopalakrishnayya*: I beg to move:

To reduce the allotment of Rs. 9,35,200 for General Sales Tax and Other Taxes and Duties Administration by Rs. 100

To criticise the policy of the Goveranment in not yet constituting the State Sales Tax Advisory Committe.

*Sri Baswa Manaiah*: I beg to move:

To reduce the allotment of Rs. 9,35,200 for General Sales Tax and Other Taxes and Duties Administration by Rs. 100

(కేంద్రప్రభుత్వమువారు బీదల తినుబండారములపై పన్ను తీసివేయమని కోరినను ప్రభుత్వము పట్టించుకోని విధానమును విమర్శించగలందులకు.)

To reduce the allotment of Rs. 9,35,200 for General Sales Tax and Other Taxes and Duties Administration by Rs. 100

(సేల్సుటాక్సు అధికారులకు విచక్షణలేకుండా ప్రజలకు అవమానకరమగు మరియు లంచగొండితనముకు దోహదమొసంగు అధికారములిచ్చు ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 9,35,200 for General Sales Tax and Other Taxes and Duties Administration by Rs. 100

(సేల్సుటాక్సుతో రాబడు సుమారు 10 కోట్లు ఆదాయమును తెలంగాణాలో మధ్యపాన నిషేధమునకై ఖర్చుచేయని ప్రభుత్వవిధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 9,35,200 for General Sales Tax and Other Taxes and Duties Administration by Rs. 100

(స్వయం రైతు చెరుకు పండించి స్వయం గానుగ ఆడించి బెల్లంతయారు చేసిన దానిపై సేల్సు టాక్సు తీసుకొను ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

*DEMAND No. IX—Heads of State, Ministers and Headquarters Staff - Rs.* 10,50,600

*Sri Vavilala Gopalakrishnayya:* I beg to move:

To reduce the allotment of Rs. 10,50,600 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To criticise the attitude of the Government in retrenching the staff of the Secretarait and other offices as per the recomendation of Economy Committee before it is presented to the Legislature and threadbare discussion have taken place.

To reduce the allotment of Rs. 10,50,600 for Heads of States, Ministers and Headquarters Staff by Rs. 100

To criticise the Government in stopping the Election of District Boards even after spending a substantial amount on preparing many electoral rolls in old Andhra State districts.

To reduce the allotment of Rs. 10,50,600 for Heads of States, Ministers and Headquarters Staff by Rs. 100

To criticise the Government in not constituting a Committee for each Department to go into the whole working and suggest ways and means te scrutinize the work and good implementation at less cost.

*Sri Baswa Manaiah*: I beg to move :

To reduce the allotment of Rs. 10,50,600 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

(ప్రజామంత్రులు తమ వేతనములు తగ్గించక లోగడకంటె ఖర్చులు మరి మరి హెచ్చించుకొను ప్రభుత్వవిధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 10,50,600 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

(స్టేట్ సెలూన్సు పై 32,000 మరియు మంత్రుల యిండ్లకై ప్రజాద్రవ్యమును నిర్దాక్షిణ్యముగా వ్యయపరచు ప్రభుత్వవిధానముపై విమర్శించుటకు)

To reduce the allotment of Rs. 10,50,600 for Heads of State' Ministers and Headquarters staff by Rs. 100

(మంత్రుల మరియు హెడ్ క్వార్టర్సు స్టాఫుపై అనవసరమయిన ఆడంబర వ్యవహారములపై వ్యయపరచు ప్రభుత్వవిధానమును విమర్శించగలందులకు)

*DEMAND No. X—State Legislature - Rs.* 70,000

*Sri Vavilala Gopalakrishnayya* : I beg to move :

To reduce the alloment of Rs. 70,000 for State Legislature by Rs. 100

To impress upon the Government to see the reply of the interpellation is received by the legislature with the admittance of the Speaker.

*Sri Baswa Manaiah :* I beg to move :

To reduce the allotment of Rs. 70,000 for State Legislature by Rs. 100

(ప్రతి యం. యల్. ఎ. కు ఒక కనీస గృహావసతి కల్పించలేని ప్రభుత్వ విధానమును ఖండించగలందులకు.)

To reduce the allotment of Rs. 70,00 for State Legislature by Rs. 100

(లెజిస్లేచరు భవనంలో మరో టెలిఫోను యం. యల్. ఎ. లకై నెలకొల్పలేనటువంటి ప్రభుత్వ అసమర్ధతను విమర్శించగలందులకు.)

To reduce the allotment of Rs. 70,000 for State Legislature by Rs. 100

(యం. యల్. ఎ. ల వసతి గృహానిర్వహణ పరిశుభ్రత, నల్లులబాధ మొదలయిన పరిశుభ్రతపట్ల చిన్న చూపుతోచూపు ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు.)

*DEMAND No. XI—Administration and Miscellaneous*
Rs. 14,38,600

*Sri Vavilala Gopalakrishnayya :* I beg to move :

To reduce the allotment of Rs. 14,38,600 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the policy of the Government to appoint a Committee to go into the working of the Taluq offices, their staff, workload, and to suggest a scheme taking into consideration of the new administrative responsibilities, planning, statistics aud other dovelopmental activities.

*Sri M. Satayanarayana Raju (Cheepurupalli-General) :* I beg to move :

To reduce the allotment of Rs. 14,38,600 for District Administration and Miscellaneous by Rs. 100

To discuss the slackness of work of District Collectors and their staff.

*Sri Baswa Manaiah :* I beg to move:

To reduce the allotment of Rs. 14,38,600 for District Administration and Miscellaneous by Rs. 100

(తెలంగాణా తాలూకా కేంద్రాలకు ఆర్. ఐ. ఫిర్కా పెద్దగ్రామాలకు రోడ్లు వేయించని ప్రభుత్వ విధానమును ఖండించగలందులకు)

To reduce the allotment of Rs. 14,38,600 for District Administration and Miscellaneous by Rs. 100

(హైదరాబాదు వ్యవస్థలో ప్రతి పెటిషన్‌కు రశీదుయిచ్చు ప్రగతియుక్తమైన వ్యవస్థలు మార్చి ఆంధ్రప్రదేశ్‌లో రశీదు ఇవ్వని అప్రయుక్తమైన ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

*DEMAND No: XIV— Police - Rs. 8,16,400*

*Sri M. Satyanarayana Raju :* I beg to move :

To reduce the allotment of Rs. 8,16,400 for Police by Rs. 100

To discuss the failure of Government to trace out a case though several murders and criminal offences are occuring in Chipurupalli Taluk.

*Sri Baswa Manaiah :* I beg to move :

To reduce the allotment of Rs. 8,16,400 for Police by Rs. 100

శరవేగముగా పెరుగుచున్న లంచగొండి విధానమును విమర్శించగలందులకు, ప్రభుత్వము ఆపలేని విధానమును విమర్శించుటకు

To reduce the allotment of Rs. 8,16,400 for Police by    Rs. 100

(చోరీలు, డాకాలు మొదలయిన అశాంతి శరవేగముగా పెరుగుచున్నను ప్రభుత్వము ఆపలేక నేరస్థుల చక్కబెట్టని పాలసీని విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 8,16,400 for Police by    Rs. 100

(యస్. ఐ. మహమ్మద్ ఇబ్రహీం శేకుమాలుగారు బీద హరిజన కూలి రైతులపై తప్పుడు కేసులు పెట్టి లంచాలు పొందుచున్న వ్యవహారం గురించి చర్యకై శ్రీ నరశింహారెడ్డి ఎం. ఎల్. ఎ. గారు ఐ. జి. పి. కి వ్రాసుకున్నను ఏమీచేయని పాలసీని విమర్శించుటకు)

To reduce the allotment of Rs. 8,16,400 for Police by    Rs. 100

(మంత్రిగారికి జోగిపేటలో యస్. ఐ. శేకుమాలు పి. యస్. గారి లంచగొండితనము బీదల పీడన తప్పుడు కేసులగురించి మెమోరాండం ఇవ్వగా డి. యస్. పి. గారికి విచారణ యం. యల్. ఎ. గారి సమక్షములో చేయ మని ఆజ్ఞాపించినను ఆరు మాసములయినా విచారణలేని విధానమును విమ ర్శించుటకు)

*DEMAND No. XVI — Education - Rs.* 4,05,900

*Sri Vavilala Gopalakrishnayya :* I beg to move:

To reduce the allotment of Rs. 4,05,900 for Education by    Rs. 100

To criticise the Government in not yet integrating the Library Act

*Sri M. Satyanarayana Raju :* I beg to move:

To reduce the allotment of Rs. 4,05,900 for Education by    Rs. 100

To discuss the utter negligence of Government for the improvement of elementary education

*Sri Basava Manaiah :* I beg to move:

To reduce the allotment of Rs. 4,05,900 for Education by    Rs. 100

తెలంగాణా ప్రాంతములో మిడిల్ షైపు బిల్డింగులో మిడిలు కమ్ హైస్కూలు నడుపు ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు

To reduce the allotment of Rs. 4,05,900 for
Education by Rs. 100

(తెలంగాణా ప్రాంతమున ప్రతి తాలూకాకు ఒక కాలేజి వ్యవస్థ చేయ లేని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 4,05,900 for
Education by Rs. 100

(తెలంగాణా విద్యావ్యవస్థను అధ్వాన్నమునుండి పైకి తే ప్రయత్నము చేయని ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

To reduce the allotment of Rs. 4,05,900 for
Education by Rs. 100

(తెలంగాణములో నిర్బంధ విద్యావిధానముతేని ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

*DEMAND No. XVII — Medical - Rs.* 80,400

*Sri Vavilala Gopalakrishnayya :* I beg to move :

To reduce the allotment of Rs 80,400 for
Medical by Rs. 100

To criticise the Government in getting the lapse of about one crore rupees of Central Government grant.

*Sri Basava Manayya :* I beg to move :

To reduce the allotment of Rs. 80,400 for
Medical by Rs. 100

ప్రతి ఆర్. ఐ. హాల్కా పెద్ద గ్రామానికొక దవాఖాన అక్కడి హాల్కా 15000 జనసంఖ్యకైన నెలకొల్పలేని ప్రభుత్వ విధానమును విమర్శించ గలందులకు)

To reduce the allotment of Rs. 80,400 for
Medical by Rs. 100

(దవాఖానాలకు అవసరమైన మందులుతేని ప్రభుత్వ విధానమును విమర్శించ గలందులకు)

To reduce the allotment of Rs. 80,400 for
Medical by Rs. 100

(తెలుగురాని డాక్టర్లను ఆంధ్రకు పంపడం, హిందీ రానివారిని హైదరాబాదు రాచేయు ప్రభుత్వ విధానమును ఖండించగలందులకు)

To reduce the allotment of Rs. 80,400 for
Medical by Rs. 100

(ఉన్నతాధికారి అన్యాయ ప్రవర్తనచే మిస్ మాథనుగారి దుర్మరణ సంఘటనపై విచారణ గావించని ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

*DEMAND No. XVIII—Public Health - Rs.* 9,12,500

*Sri Vavilala Gopalakrishnayya:* I beg to move:

To reduce the allotment of Rs. 9,12,500 for Public Health by Rs. 100

To criticise the Government in not controlling the wild prevaence of small-pox in the whole State in rural and urban areas.

*Sri Baswa Manaiah:* I beg to move:

To reduce the allotment of Rs. 9,12,500 for Public Health by Rs. 100

(తెలంగాణాలో కలరా, మసూచిక మొదలయిన వ్యాధుల నివారణకై మందులు స్టాకు సమయానికి పంపలేని ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

To reduce the allotment of Rs: 9,12,500 for Public Health by Rs. 100

(మలేరియా, ఇన్ఫ్లుయంజా, టయిఫాయిడ్, మసూచికము, కలరా, కెప్రసీ, క్యాన్సరు, టి. బి. మొదలయిన వ్యాధుల నివారణకు తగిన వ్యవస్థ చేయలేని ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

*DEMAND No. XXIII—Industries - Rs.* 100

*Sri Vavilalala Gopalakrishnayya:* I beg to move;

To reduce the allotment of *R*s. 100 for Industries by Rs. 100

To criticise the policy of Government for not constituting a Khadi and Village Industries Board and not enacting a legislation for this purpose, so as to enable the Cottage Industries to get the grants.

*Sri Baswa Manaiah:* I beg to move:

To reduce the allotment of Rs. 100 for Industries by Re. 1

(జోగిపేట తాలూకా అందోలు జిల్లా మెదకులోని చర్మ పరిశ్రమ కార్మిక సహకార సంఘము 100 సంవత్సరములనుండి 100 గృహములు 600 మంది పనిచేయుచున్నను సహాయము ఒసంగని విధానమును నిర్మూలించ)

To reduce the allotment of Rs. 100 for Industries by Re. 1

(గృహ పరిశ్రమలకు ప్రతి గ్రామానికి సహాయము చేయలేని ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

*DEMAND No. XXIV—Welfare of Scheduled Tribes Castes Etc - Rs.* 1,07,900

*Sri Basava Manaiah :* I beg to move :

To reduce the allotment of Rs. 1,07,900 for Welfare of Scheduled Tribes Castes etc. by Rs. 100

(ప్రతి తాలూకాకు కనీసం ఒక హరిజన హాస్టలు ప్రారంభించలేని ప్రభుత్వ విధానమును ఖండించుటకు)

To reduce the allotment of Rs. 1,07,900 for Welfare of Scheduled Tribes Castes etc. by Rs. 100

(ప్రతి గ్రామానికి విద్యా, వైద్య, గృహ సౌకర్యమును హరిజనులకు కల్పించలేని విధానమును ఖండించుటకు)

*DEMAND No. XXV—Other Miscellaneous Departments* - 5,86,000

*Sri Basava Manaiah* : I beg to move :

To reduce the allotment of Rs. 5,86,000 for Other Miscella neous Departments by Rs. 100

(ప్రభుత్వ పరీక్షా పత్రముల రహస్యమును కాపాడలేని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 5,86,000 for Other Miscellaneous Departments by Rs. 100

(లేబరు ఆక్టు, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంటు ఆక్టు ప్రదేశమంతట అనుసరించేనటువంటి ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

*DEMAND No. XXVI—Civil Works - Rs.* 14,13,100

*Sri Basava Manaiah* : I beg to move :

To reduce the allotment of Rs. 14,13,100 for Civil Works by Rs. 100

(ఈ శాఖలో పెరిగిపోతున్న అబాధ్యతా ప్రవర్తనను, లంచగొండితనమును ఆపలేని ప్రభుత్వ అసమర్థతను విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 14,13,100 for
Civil Works by  Rs 100

(ప్రతి తాలూకా కేంద్రమునకు తారురోడ్డు వ్యవస్థ చేయలేని ప్రభుత్వ అవ్యవస్థతను విమర్శించగలందులకు)

*DEMAND No. XXVIII—Famine - Rs.* 70,00,000

*Sri M. Satyanarayanaraju* : I beg to move :

To reduce the allotment of Rs. 70,00,000 for
Famine by  Rs. 100

For not declaring famine in several parts of Chipurapalli Taluk though there was utter failure of crops this year.

*Sri Basava Manaiah* : I beg to move :

To reduce the allotment of Rs. 70,00,000 for
Famine by  Rs. 100

(కరువు నివారణకై సీజను సమయాలలో బీదల ధాన్యం నిలువచేయని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

*DEMAND No. XXXII—Stationery and Printing - Rs.* 9,65,400

*Sri Vavilala Gopalakrishnayya* : I beg to move :

To reduce the allotment of Rs. 9,65,400 for Stationery and Printing by  Rs. 100

To criticise the Government in dispatching the Andhra Pradesh Gazette irregular, printing on a paper which can not withstand even for a week, and in not publishing the quarterly civil list regularly.

*Sri Basava Manaiah :* I beg to move :

To reduce the allotment of Rs. 9,65,400 for
Stationery and printing by  Rs. 100

(ప్రభుత్వ ప్రెస్‌లు ఉండగా ప్రయివేటు ప్రెస్‌లనుండి పనులు తీసికొను ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

*DEMAND No. XXXVI—Compensation to Zamindars - Rs.* 7,40,000

*Sri Basava Manaiah:* I beg to move:

To reduce the allotment of Rs. 7,40,000 for
Compensation to Zamindars by Rs. 100

పోషణశక్తులయిన జమీందార్లకు డబ్బునిచ్చు ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

*DEMAND No. XXXVI — Capital Outlay on Irrigatian - Rs.* 74,51,600

*Sri Basava Manaiah:* I beg to move:

To reduce the allotment of Rs. 74,51,600 for
Capital Outlay on Irrigation by Rs. 100

(ప్రతి తాలూకాలోని గండ్లుపడిన చెరువు కుంటలను పూర్తిగా బాగు చేయలేని విధానమును ఖండించుటకు)

To reduce the allotment of Rs. 74,51,600 for
Capital Outlay on Irrigation by Rs. 100

(10 సంవత్సరాలనుండి దేవునూరు ప్రాజెక్టు పనులు ప్రారంభించలేని ప్రభుత్వ విధానమును ఖండించుటకు)

To reduce the allotment of Rs. 74,51,600 for
Capital Outlay on Irrigation by Rs. 100

(నీటిపారుదల పనులలో జరుగుచున్న అబాధ్యతను ఆపలేనందున విమర్శించుటకు)

*DEMAND No. XXXIX—Capital Outlay on Schemes of Agricultural Improvements and Research* - 26,27,000

*Sri Baswa Manaiah:* I beg to move:

To reduce the allotment of Rs. 26,27,000 for Capital Outlay on
Schemes of Agricultural Improvements and Research by Rs. 100

(20, 30 పౌండ్లు తూకం తక్కువయున్న అమోనియం సంచులు అమ్మ, సప్లయిచేయు విధానమును విమర్శించ; సమయానికి ఎరువులు పంపనందున)

*Demand No. XL—Capital Outlay on Industrial Development*
*Rs.* 8,04,700

*Sri Baswa Manaiah:* I beg to move:

To reduce the allotment of Rs. 8,04,700 for Capital Outlay on Industrial Development by Rs. 100

(చేతి పరిశ్రమలకు తగిన సహాయం అమ్ముకొను మార్కెటు సౌకర్యం పూర్తిగా చేయించలేని ప్రభుత్వ విధానమును విమర్శించ)

*DEMAND No. XLI—Capital Outlay on Multi-purpose River schemes - Rs.* 85,83,300

*Sri Vavilala Gopalakrishnayya:* I beg to move:

To reduce the allotment of Rs. 85,83,300 for Capital Outlay on Multi-purpose River Schemes by Rs. 100

To criticise the Government action in reducing the capacity of the Right side Cannal of Nagarjunasagar Project from 21000 cusecs to 11000 cusecs.

*Sri Baswa Manaiah*: I beg to move:

To reduce the allotment of Rs. 85,83,300 for Capital Outlay on Multi-purpose River Schemes by Rs. 100

(ప్రతి తాలూకా కొకటైన మల్టిపర్పస్ రివర్ స్కీము ప్రవేశపెట్టలేని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

*DEMAND No. XLII—Capital Outlay on Civil Works - Rs.* 800

*Sri Baswa Manaiah*: I beg to move:

To reduce the allotment of Rs. 800 for Capital Outlay on Civil Works by Rs. 100

ప్రతి తాలూకాకు డస్టుప్రూఫురోడ్డునల్లా వ్యవస్థచేయలేని ప్రభుత్వ వ్యవస్థ చేయలేనందున విమర్శించుటకు)

*DEMAND No. XLIII—Capital Outlay on Electricity Schemes*
Rs. 8,04,48,600

*Sri Baswa Manaiah*: I beg to move:

To reduce the allotment of Rs. 8,04,48,600 for Capital Outlay on Electricity Schemes by Rs. 100

(ప్రతి 20,80 గ్రామాల కేంద్రమయిన ఆర్. ఐ. హాల్కా కేంద్రములకు విద్యుత్ వ్యవస్థ చేయలేని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 8,04,48,600 for Capital Outlay on Electricity Schemes by Rs. 100

(శెక్కుమాలు, పాపన్నపేట, శంకరంపేట, అల్లదుర్గం, పధాపురము పాడుచునపల్లి, చౌటుకూరు, దేవునూరు, ఖాదిరాబాదు మొదలయిన అందోలు తాలూకా గ్రామాలకు లైటులేనందున)

*DEMAND No. XLVI—Commuted value of Pensions Ks.* 4,23,000

*Sri Baswa Manaiah:* I beg to move:

To reduce the allotment of Rs. 4,23,000 for Commuted Value of Pensions by Rs. 100

(సమయానికి పెన్షనులు అందజేయలేని ప్రభుత్వవిధానము విమర్శించగలందులకు)

*DEMAND No. XLVII—Capital Outlay on State Schemes of Government Trading –Rs.* 39,43,800

*Sri Baswa Manaiah*. I beg to move:

To reduce the allotment of Rs. 39,43,800 for Capital Outlay on State Schemes of Government Trading by Rs. 100

విత్తనాలు సమయానికి పంపకం మరియు పరసనలు డిపాజిటు తీసుకొనుటలో అవకతవకలు విమర్శించుటకు

*DEMAND No. XLVIII—Loans and Advances by the State Government - Rs.* 100

*Sri Vavilala Gopalakrishnayya*: I beg to move:

To reduce the allotment of Rs. 100 for Loans and Advances by the State Government by Rs. 100

To impress upon the Government to press upon the Government of India to reduce the rate of interest to the level as suggested by the Finance Commission.

*Mr. Speaker:* All these cut motions are now before the House.

* శ్రీ మహమ్మద్ తహాశీల్ (భద్రాచలం - జనరల్): అధ్యక్షా, ఇవాళ మంత్రిగారు సప్లిమెంటరీ డిమాండ్స్ తీసుకొనివచ్చి పాస్‌చేయవలసిందిగా కోరుతున్నారు. ప్రభుత్వం అదనపు ఖర్చుచేసి, దానిని పాస్ చేయవలసిందిగా ఈ హౌస్‌లో తీసుకువచ్చారు. వారు రాష్ట్రంలోని ముఖ్యమైన అవసరాలు తీర్చుటకు అదనంగా ఖర్చుచేశారా అంటే, లేదు. రాష్ట్రంలోని అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా, గవర్నర్‌గారి అతిథులు వచ్చారనో, లేక ఇంకా ఏదో జరిగిందనో అధికమైన మొత్తాలు ఖర్చుచేయటం జరిగింది. ప్రభుత్వం ఈ విధంగా దుబారాఖర్చు చేసేదానికంటే, ఏజన్సీప్రాంతాల్లో ఉన్న వెనుకబడిన ప్రజలయొక్క అవసరాలను గుర్తించి, వారి అవసరాలను తీర్చేదానికి అధికంగా డబ్బు ఖర్చు చేసిఉంటే బాగుండేదని మనవిచేస్తున్నాను. గత సంవత్సరం భద్రాచలంవద్ద జరిగిన దుస్సంఘటన తరువాత, అక్కడ గోదావరి నదిపైన వంతెన కట్టాలని అందరూ అనుకొన్న విషయమే. అక్కడ వంతెన కట్టటానికి సెంట్రల్ గవర్నమెంటుకూడ అంగీకరించిందని మంత్రిగారుచెప్పారు. అటువంటి ముఖ్యమైనవాటికి డబ్బు ఖర్చుచేసి, ఆ అదనపు ఖర్చును ఆమోదించమంటే బాగుండేది. అటువంటి ఖర్చును ఆమోదించటానికి మాకు చాలా ఉత్సాహంగా ఉండేది. కాని అటువంటిది జరుగలేదు. ఆనాడు జరిగిన దుస్సంఘటనలో రెండువందలమంది చనిపోయారు. అక్కడ బ్రిడ్జి కట్టవలసిన అవసరం ఉన్నదని అందరూ గుర్తించారు. అక్కడ బ్రిడ్జికడితే, ఏజన్సీ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు ఏర్పడి, అక్కడున్న గిరిజన ప్రజలు, వెనుకబడిన జాతులవారు ఆర్థికంగా, సాంఘికంగా, రాజకీయంగా అభివృద్ధి అవటానికి అవకాశం ఉండేది. ఇకముందైనా మంత్రిగారు ఇటువంటి ముఖ్యమైనవాటిపై ఖర్చుచేసి, సప్లిమెంటరీ డిమాండ్సు తీసుకురాగలరని ఆశిస్తున్నాను. భద్రాచలం ఏజన్సీలో రోడ్లుచాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నవి. 1922 వ సంవత్సరంలో అల్లూరి సీతారామరాజు పితూరి జరిగినపుడు, దానిని అణచడంకొరకు అక్కడిరోడ్లపైన వంతెనలు కట్టారు. ఆ వంతెనలు 1953 వ సంవత్సరంలో గోదావరికివచ్చిన వరదలమూలంగా శిథిలమైపోయాయి. ఆ వంతెనలన్నీ కూలిపోయి, రహదారి సౌకర్యాలు లేక అక్కడ రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నవి, ప్రభుత్వంవారు ఆ రోడ్లను దృష్టిలోపెట్టుకొని బాగుచేయిస్తున్నారా అంటే లేదు. ఒక చిన్న వంతెనకూడ కట్టించటంలేదు. నాలుగువందల రూపాయలు ఖర్చుఅయ్యే చిన్న వంతెననుకూడా కట్టకుండా, డైవర్షన్ ఇచ్చి దానితో సరిపెట్టుకోమని చెప్పటం న్యాయంకాదు.

ఏజన్సీ ప్రాంతాలలో బస్సుసర్వీసు ఆరుమాసాలవరకే నడుస్తూ ఉంటుంది. మిగతా ఆరు మాసాలు వర్షాకాలము—వాగులనిండా నీరువచ్చి రోడ్డు రహదారి సౌకర్యాలకు ఆటంకాలు కలుగుతున్నవి. ఆ వాగులమీద వంతెనలు కట్టించమని ఎన్నిసార్లు యిక్కడ ఎసెంబ్లీలో చెప్పినను ప్రయోజనము కన్పించడములేదు. భద్రాచలమునుంచి చర్ల వరకు 30 మైళ్ళ దూరము ఉన్నది. మధ్య దారిలో అనేక వాగులు ఉన్నవి. వాటికి వంతెనలు లేవు. ఆ వంతెనలు కట్టటానికి దరిదాపు 80 లక్షలో లేక ఒక కోటి రూపాయలో ఖర్చు చేస్తే రహదారి సౌకర్యాలు నిరాటంకముగ ఏర్పడగలవు. అక్కడ జనము ఎక్కువగా వస్తూ పోతూ ఉంటారు. ఏజన్సీ ప్రజలకు అది ఒక్కటే మార్గము. వాగులమీద వంతెనలు కట్టిస్తే, శిథిలమైనవి బాగుచేయిస్తే సంవత్సరము పొడుగునా బస్సులు నడిపించవచ్చు. ప్రజలకు సులభముగ రాకపోకల సౌకర్యాలు ఏర్పడుతాయి. ఇంత డబ్బు ఇక్కడ గవర్నరుకు విందులు వగైరాలకు ఖర్చుచేసే బదులు అక్కడ వాగులకు వంతెనల నిర్మాణానికి, రిపేర్లకు first priority యిస్తే ప్రజలు సంతోషిస్తారు. అలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయక యితర ఖర్చులు ప్రభుత్వము చేస్తూపోతే, ఇది అంతా దుబారా చేస్తున్నట్లే గుర్తించదగు విషయమని చెప్పకతప్పదు. ప్రభుత్వానికి ఆ ప్రాంతములో రహదారి సౌకర్యాల విషయము ఎన్నిసార్లు చెప్పినను పాటించకపోవడము విచారకరము. ఇదే విధముగ కూనవరంనుంచి భద్రాచలము రావటానికి 30 మైళ్ళు ఉంటుంది. కూనవరమునుంచి భద్రాచలం పోయి రావటానికి రహదారి సౌకర్యాలు సరిగా లేనందున వర్షాకాలములో ఆ ప్రయాణమునకు రాను, పోను మూడు దినములు పట్టుతుంది. భద్రాచలములో కోర్టు పనులకు పోవాలన్నా, యితర అర్జంటు పనులున్నా, తొందరలో పోవచ్చునన్న ఆశలేదు. వర్షాకాలములో ఉదయము ఆరు గంటలకు లాంచీలో కూర్చుంటే భద్రాచలముకు చేరటానికి సాయంత్రము ఆరు గంటలు అవుతుంది. ఈ ఆధునిక యుగములో 30 మైళ్ళు ప్రయాణము చేయటానికి 12 గంటలు పట్టితే, ఎంత అసౌకర్యము అనుభవించవలసి ఉంటుందో మంత్రిగారు ఆలోచించవలెనని అంటున్నాను. తూర్పుతీరమునుంచి వచ్చిన మంత్రులు ప్రజలకు యీ కాస్త సౌకర్యము చేయటానికి నిరాకరిస్తున్నారని అనుకోవలసి వస్తున్నది. గంట ఒకటికి వందల కొలది మైళ్ళు వెళ్ళే యీ యుగములో 30 మైళ్ళకు 12 గంటలు పట్టుతుందంటే సిగ్గుచేటు. అక్కడ ఉన్న వాగులమీద వంతెనలు కట్టటానికి సుమారు రెండు, మూడు లక్షలు ఖర్చుచేస్తే చాలు. మంత్రిగారు ఈ చిన్న సౌకర్యమునైనా ప్రజలకు వెంటనే ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. తరువాత అశ్వారావుపేట నుంచి రుద్రమకోటకు ఒక రోడ్డు వేయడము చాలా అవస

రము. రుద్రమ కోటనుంచి అశ్వారావుపేటకు 28 మైళ్ళు ఉంది. భద్రాచలము వద్ద ఒక బ్రిడ్జి నిర్మిస్తే ఏజన్సీ ప్రజలకు రాకపోకలకు రోడ్డు ప్రయాణము చేయ టానికి వీలవుతుంది.

తరువాత గిరిజనుల విద్యాభివృద్ధిని గురించి నేను ఇదివరలో కొన్ని సూచనలు చేశాను. అవి మంత్రిగారు ఏమిచేశారో తెలియదు. సూచనలు చేయండి, మేము పాటించి సత్వర చర్య తీకుంటామని చెప్పడమే గాని, మేముచేసిన సూచనలన్నీ యేమవుతున్నాయో తెలియదు. ఇలాంటి విధా నము ప్రభుత్వము అవలంబిస్తుంటే, మేము చేసే సూచనలు వృధాయేనని అనుకోవలసి వస్తున్నది. మేముచేసిన సూచనలలో ఒక్కటైనా అమలు జరిపారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. గిరిజనులకు హాస్పటల్సు ఎక్కు వగ పెట్టండి అని గత సంవత్సరము బడ్జటు సమావేశములో చెప్పాను. అది జరిగి యిప్పటికి ఒక సంవత్సరము కావచ్చింది. హాస్పటల్సును ఎన్ని ఎక్కువ చేశారని అడుగుతున్నాను. డబ్బు మాత్రము కేటాయిస్తున్నారుకాని, అది సక్రమముగ అవసరమైనచోట్లలో వినియోగించబడుతున్నట్లు కన్పించదు. ఇక నైనా మంత్రిగారు యీ సూచనను అంగీకరించి అమలుపరుస్తారని ఆశిస్తున్నాను. ఏజన్సీ ప్రాంతాలలో కోయలు, వగైరా జాతులవారు ఉంటున్నారు. వారికి తగిన విద్యగరపకపోవడమువల్ల ఎన్నేళ్ళుఅయినను వెనుకబడే యుంటున్నారు. వారిలో విజ్ఞానము కలగటానికి విద్యాసౌకర్యాలు చేయలేదు. అందువల్ల వారిలో మోటుతనము వదలలేదు. వారిలో కొంతమంది నేరాలు చేస్తున్నారని అంటున్నారు. నేరాలు చేసేమాట నిజమే. ఒప్పుకొనవలసిందే. అడవిప్రాంతపు ప్రజలు మోటుజాతివారు. కొండజాతులు ఈ ఏజన్సీప్రాంతములలో ఉండిన కారణముగా వారు త్రాగుటకు అనాదినుంచీ అలవాటుపడి ఉన్నారు. కల్లు సారాయి కాచుకొని, అమ్ముకుని జీవిస్తూంటారు. అది తప్ప వాళ్ళకు వేరే ఆధారములేదు. వాళ్ళు అయాయక ప్రజలు. అలాంటి వాళ్ళమీద అన్యాయపు కేసులు బనాయించి వారికి శిక్షలు వేయించడము, జరిమానాలు విధించడము జరుగుతున్నది. ఇలాంటి కేసులు వందల సంఖ్యలో ఉన్నవి. స్థానిక ఉద్యోగస్థులు గిరిజనులను అమాయకులను చేసి, కేసులుపెట్టి ఆర్థికంగా కృంగదీస్తున్నారు. వారిపైన కేసులు ఎత్తివేయించమని గత సమావేశములో ప్రభుత్వాన్ని కోరి యున్నాను. ఇప్పుడు మరల కోరుతున్నాను. అసలు కొండజాతి ప్రజలకు సారాయి కాచుకుని అమ్ముకోడానికి కొంత పరిమితివరకు హక్కు ఉన్నది. నాలుగుడ్రాముల సారాయి ఉన్నప్పటికినీ, అది తప్పుగా పరిగణించి కేసుపెట్ట డము అన్యాయము. నాలుగు డ్రాములు సారాయి ఉన్నప్పటికినీ, వారిమీద

కేసుపెట్టి నూరు, రెండు వందల వరకు జరిమానాలు వారికి విధిస్తే, వారు ఇంత సొమ్ము ఎక్కడినుంచి తెచ్చి కట్టగలరు? వారికి ఇలాంటి కేసులు లేకుండా చేయమని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజులలో పోలీసు డిపార్టు మెంటువారే సారాయి కాయించి అమ్మించే వ్యాపారము చాటున మాటున చేయిస్తున్నారని అందరికి తెలిసినవిషయమే. అలాంటప్పుడు అదేజీవనముగ చేసుకుని బ్రతికేవారిమీద కేసులు పెట్టడము, జైళ్ళకు పంపడము చాలా అన్యాయముగ ఉన్నది. కాబట్టి మంత్రిగారు కొండజాతి ప్రజలయందు కొంత సానుభూతి చూపించి, వాళ్ళమీద కేసులు ఎత్తివేయించవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ కె. పున్నయ్య (చీపురుపల్లి - రిజర్వుడు): అధ్యక్షా, ఈనాడు ప్రవేశపెట్టబడిన సప్లిమెంటరీ డిమాండ్లను నేను బలపరుస్తూ కొన్ని విషయములు మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. మనము కోట్లకొలది డబ్బును పన్నుల రూపములో ప్రజలవద్దనుంచి వసూలు చేసి ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమ నిర్వహణ ప్రతి సంవత్సరము అభివృద్ధి చెందుతునే ఉన్నది. అది మనము సాధిస్తూనే ఉన్నాము. అయితే సామాన్య ప్రజానీకము మాత్రము సంతృప్తిని ప్రకటించడములేదు అధికార్ల దృక్పథము ప్రజలయందు సమంజసముగ మాత్రము లేదని వారు తెలియజేస్తున్నారు. మన మందరము ప్రజాప్రతినిధులముగా ఇక్కడ సమావేశమవుతున్నాము. ప్రజలయొక్క అభిప్రాయము అధికార్ల విషయములో ఏవిధముగ ఉన్నదో ప్రభుత్వానికి తెలియజేసినప్పటికినీ, అందులో మార్పు వచ్చినట్లు కన్పించదు. ప్రజలయందు చూపవలసిననరీతిగా అధికార్ల దృక్పథము మార్చటానికి ప్రభుత్వముకూడ కృషిచేయడములేదు. ప్రభుత్వము అధికార్లయందు ఉపేక్ష చూపుతున్నట్లు ప్రజలు అర్థముచేసుకుంటున్నారు. ప్రభుత్వము యీ విధముగ ఊరకుండడము మంచిది కాదని నా అభిప్రాయము. దీనికి నిదర్శనముగ రాబోయే ఎన్నికలలో కాంగ్రెసు పార్టీవారు ఓటము సంభవిస్తే, అది అధికార్ల తప్పిదముగ పరిగణించవలసిందే కాని, ప్రజలది మాత్రము కాదని నమ్మాలి. కాబట్టి కాంగ్రెసు పార్టీ సభ్యునిగా నేను ప్రభుత్వాన్ని హెచ్చరిక చేస్తున్నాను. ప్రభుత్వము యీ విషయములో ప్రత్యేక శ్రద్ధ వహించవలసి యుంటుంది. మనము **Bureaucracy** నుంచి **Democracy** లోకి ప్రవేశించాము. **Democracy** పద్ధతిన మనకు **Welfare State** ఏర్పరుచు కున్నామని ప్రజలకు చెబుతున్నాము. **Welfare State** నుంచి ఇప్పుడు **Socialistic Pattern of Society** ను ఏర్పరుచుకునే సిద్ధాంతముల్లోనికి దిగాము. ఇన్ని మార్పులు చేసుకున్నప్పటికినీ, ప్రజల ధోరణి

ఎట్లా ఉన్నదో మనకు స్పష్టముగ బోధపడుతున్నది. Socialistic Pattren of Society ను ఏర్పాటు చేసుకోటానికి అందరము ఒక్కుమ్మడిగ కృషి చేస్తున్నాము. అందుకు అవసరమైనటువంటి ప్రణాళికలను ఏర్పాటు చేసుకుని వాటిని నిర్వహిస్తున్నామని చెప్పినంతమాత్రాన సంతృప్తికరముగానేరదు. దాని కనుగుణముగ ప్రజలయందు ప్రభుత్వోద్యోగస్థుల దృక్పథముకూడ మారాలి. ప్రతి ఒక్క ఉద్యోగికూడ మార్చుకోవాలి, ప్రభుత్వోద్యోగుల దృక్పథము మారనందువల్లనే M. L. A ల Intereference కూడ ఒక్కొక్కప్పుడు అవసరమగుచున్నది. ఏ ఒక్క విషయలోనైనా ప్రభుత్వోద్యోగస్థుల వద్దకు ప్రజా ప్రతినిధులముగ వెళ్ళితే, M. L. A ల interference Administration లో ఎక్కువగా ఉంటున్నదని complaint చేస్తున్నారు. ప్రజలయొక్క దరఖాస్తులు చేతబట్టుకుని ఉద్యోగస్థుల వద్దకుపోతే, ఆ విషయమును గురించి వారు ఏమాత్రము శ్రద్ధవహించరు. కలెక్టరువద్దకు ప్రజలు వెళ్ళి చెప్పుకోవాలని పిటిషను తీసుకుని వెళ్ళితే, ఆఫీసులో తపాలపెట్టె ఉన్నది, ఆ పిటిషను అందులోవేసి పొమ్మని క్రింది అధికార్లు చెప్పి పంపి వేస్తారు కాని కలెక్టరు దర్శనముచేసి చెప్పుకోటానికి అవకాశమివ్వరు. అందువల్ల ఎవరైనా తనయొక్క పరిస్థితిని కలెక్టరుకు స్వయముగ చెప్పుకోటానికి అవకాశ మివ్వక పోతే, పరిస్థితులన్నీ కలెక్టరుకు స్వయముగ బోధపడే అవకాశముండదు. అలాంటి అవకాశములు ప్రజలకు ఇవ్వనందుననే, వాళ్ళు M. L. A ల వద్దకు వచ్చి చెప్పుకోవడము జరుగుతున్నది. దానిపైన M. L. A అధికార్లవద్దకు పోవడము అవసరముగ కన్పిస్తున్నది. అందువల్ల ప్రజల అవసరములనుబట్టి అధికార్లు ప్రజలకు audience యిచ్చి, వారు చెప్పుకునేది వినటానికి అవకాశ మివ్వకపోతే, ఇప్పుడు మనము అనుసరిస్తున్న Democracyవల్ల ప్రయోజనము లేదు. అలాగైతే మనము ఇంకా Bureaucracy లోనేఉన్నామని అనుకోవాలి.

Socialistic Pattern of Society ని ఏర్పాటు చేసుకుంటున్నామని అంటున్నాము. ఎవరికొరకు యీ ఏర్పాటు ? ఇది వ్యవసాయ కూలీలకొరకు అనండి, సామాన్య రైతులకొరకు, ప్రజానీకముకొరకు అనండి, లేకపోతే ఫ్యాక్టరీలలో పనిచేసేటటువంటి కార్మికులకొరకు అనండి, చిన్నచిన్న తరగతులలోఉన్న ప్రభుత్వోద్యోగులకొరకు అనండి, వీరందరి ఆర్థిక సాంఘిక పరిస్థితులను అభివృద్ధి పరచుకొనటానికే గదా ఈ society యొక్క ఉద్దేశ్యము ? దానినే మనము ఏర్పాటు చేసుకుంటున్నామని అనుకోవాలి. ఈసొసైటీ విషయంలో ప్రజలలో అనేకమంది అనేక రకములుగ చెప్పుకుంటున్నారు. కాని ప్రజానీకముపట్ల చూపుతున్న ధోరణి ఏవిధముగ ఉన్నదంటే వారియొక్క జీవితప్రమాణములు అభివృద్ధి పరుస్తున్నామనా,

జీతాలు వృద్ధిచేస్తున్నామనా, విద్యాసౌకర్యాలు ఎక్కువగ కలుగజేస్తున్నామనా, విద్యాసంస్థలు ఎక్కువగ నెలకొల్పుతున్నామనా, కాలేజీలు, హాస్పటల్సు ఎక్కువగ నెలకొల్పుతున్నామనా ? ఇందులో ఏదీ జరగడములేదు. ప్రజలకు సౌకర్యాలు కలుగజేసింది ఒక్కటిగూడ కన్పించదు. కనీసము ఉచితవిద్యను అయినా ఏర్పాటు చేశారాంటే, అదికూడ కన్పించదు. పోనీ రైతులకైనా వ్యవసాయ సౌకర్యాలు కలుగజేశారాంటే, అదీలేదు. ప్రభుత్వము ప్రజల ఎద్దరుపోయి అది చేస్తున్నాము, ఇది చేస్తున్నామని ఆశలుకలిగించే మాటలు చెప్పిరావడమేకాని, అనుభవములో ఒక్క కార్యక్రమమైన కల్పించకపోవడం శోచనీయముగా ఉన్నది. ఇది చాలా దురదృష్టకరమైన విషయము. ఇవి అన్ని ప్రజలు గుర్తించడములేదని మంత్రివర్గము భావిస్తున్నదా ? ఏ హాస్పిటలుకైనా సామాన్యప్రజలు వెళ్ళితే వారికి సర్వసాధారణ పరిస్థితిలో admission చిక్కనివ్వరు. డబ్బుగలవారు, పలుకుబడిగలవారు ఏదో విధముగ admission సంపాదించుకుంటున్నారు. అలాంటప్పుడు పేదవాళ్ళకు admission ఏవిధంగా చిక్కుతుంది ? రోగికి ప్రాణముమీదకువస్తే గూడ admission దొరుకుతుందన్న ఆశ లేదు. ఇలాంటి పద్ధతులలో సామాన్య ప్రజానీకము, పేదప్రజానీకము సంతృప్తిపడుతున్నారని మనము ఏవిధముగ అభిప్రాయ పడగలము? సామాన్య ప్రజానీకము హాస్పిటల్సులో ఏలాంటి ఇబ్బందులు పడుచున్నారో మంత్రిగారిని గూఢచారిగా వెళ్ళి గుర్తించి రావలసిందిగా కోరుతున్నాను.

Land Reforms విషయంలో మనం అనేక ఉపన్యాసాలు చేశాము. Land reforms తప్పకుండా, తొందరలోనే తెస్తామని మంత్రులు చెబుతున్నారు. ఇటీవల 5,400 రూపాయల ఆదాయంవరకు పరిమితి పెట్టేందుకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అయితే యివి Socialistic Pattren of Society ని కాంక్షించిన దృక్పథం కలిగిన భూసంస్కరణలేనా ? ఈ విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించవలసి యున్నది. Planning Commission వారు అన్ని విషయాలను జాగ్రతగా ఆలోచించి, ఆర్థిక, సాంఘిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 3,600 రూపాయలకు ceilings నిర్ణయించాలని చెబుతుండగా, మనం రు. 5,400 లు లేక అంతకంటె ఎక్కువగానే చేయించాలనే ప్రయత్నం చేయడమనేది చాలా శోచనీయమైన పరిస్థితి. ఈవిధమైన అభిప్రాలయాతో, దౌర్భాగ్య ధోరణిలో land reforms తేవడంకంటే అసలు తేకపోవడమే చాలా మంచిదని నా అభిప్రాయం. దీనినిబట్టి, చక్కని చిత్తశుద్ధితో land reforms తెస్తున్నాము అని చెప్పుకోడానికి ఏమాత్రమూ అవకాశంలేదు. ఏ ప్రజలకోసమైతే మనం land reforms తెస్తున్నామని చెబుతున్నామో,

ఆ ప్రజలు మనం అవలంబించే విధానాలపట్ల తీవ్రమైన అసంతృప్తిని వెలిబుచ్చుతున్నారు. కాబట్టి యిటువంటి పద్ధతుల ప్రకారం భూసంస్కరణలు తెచ్చేకంటే అసలు తేకుండా ఊరుకోవడమే మంచిదని నా అభిప్రాయం.

ఇక, హరిజనుల విషయంలో—waste land assignments విషయంలో కూడా ప్రభుత్వం ఏమీ శ్రద్ధ వహించడంలేదు. ఇప్పుడున్న బంజరుభూములను మొట్టమొదట హరిజనులకు ఇవ్వండి అని అడుగుతూంటే, యీవిషయంలో కూడా ప్రభుత్వంవారు తమకున్న చిత్తశుద్ధిని ప్రకటించుకోలేక పోతున్నారు. కనీసం minimum wages అయినా ఏర్పాటుచేయండి అంటే అందులోకూడా తమకున్న చిత్తశుద్ధిని ప్రకటించుకోలేక పోతున్నారు. ఎక్కడపడితే అక్కడ—ప్రతి విషయంలోనూ అసంతృప్తికరమైన పద్ధతుల నవలంబించడంవల్ల ఏ ప్రజల కోసం యీ పనులన్నీ చేస్తున్నామని చెబుతున్నామో ఆ ప్రజలపట్లనే మనం చిత్తశుద్ధితో వ్యవహరించలేక పోతున్నాము. ఆ ప్రజలంతా అసంతృప్తిని వెలిబుచ్చుతున్నారు. ఈ విషయం చాలా తీవ్రంగా ఆలోచించవలసి యున్నది. అంతేకాక, హరిజనులకు house sites యిచ్చే విషయంలో ప్రభుత్వం తనకు ఉన్న ఆర్థిక పరిస్థితులను బట్టి ఈ సంవత్సరం 9 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించ గలిగినది. అయితే సప్లిమెంటరీ డిమాండులో యింకా కొంత మొత్తము ఉన్నది. ఏదో ఏర్పాటు ఉన్నదికదా; పని జరుగుతుందని ఆశించాము. కాని ఏమీ జరుగుటలేదు. నిన్నటి రోజున, శ్రీ డి. సంజీవయ్యగారు, శ్రీ జి. సూర్యనారాయణగారు వేసిన ప్రశ్నకు సమాధానంగా "భీమునిపట్నం, విజయనగరం తాలూకాలలో ఒక్కొక్కచోట 150, 120 కేసులు ఉన్నాయి. అవన్నీ 1958-59 సంవత్సరంలో పరిష్కారము చేసి house sites ఏర్పాటు చేస్తాము" అని చెప్పారు. కాని, మన అనుభవాన్ని బట్టి అన్ని కేసులనూ ఒకేసారి పరిష్కరించలేము. ఒక్కొక్క తాలూకాలో 5 గ్రామాలకంటే ఎక్కువ చేయలేము; చేయలేకపోతున్నాము. 1958-59 లో 120 కేసులను dispose చేయగలమా ? కాబట్టి, యిటువంటి ప్రశ్నలు వచ్చినప్పుడు "ఇదిగో ఒక్కొక తాలూకాలో 5, 6 గ్రామాలు మాత్రం తీసుకొంటున్నాము; అవి చేయగలుగుతాము" అని చెప్పాలే కాని యీ 1958-59 సంవత్సరంలో అన్ని కేసులనూ dispose చేయడానికి ప్రయత్నం చేస్తాము అని చెప్పడం సరైన జవాబు అనిపించుకోదు. ప్రశ్న అడిగినాముకదా యని సభ్యులకు తృప్తిగా ఉండవచ్చు. సమాధానం చెప్పినాముకదా యని మంత్రిగారు ఆనందింపవచ్చు. కాని, అక్కడ జరుగుతున్న పనులనుబట్టి వారు చెప్పినది సరైన సమాధానం కాదు. మనకున్న 20 జిల్లాలలో సంవత్సరానికి 20 లక్షల రూపాయల ప్రకారము వరసగా 5 సంవత్సరములలో కోటి రూపాయలైనా ఖర్చు చేస్తేనే

ఆంధ్రప్రదేశ్‌లోని house sites problem పరిష్కారం చేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ విషయంలో మనకు కేంద్ర ప్రభుత్వంవారు కూడా సహాయం చేస్తేనే గాని, లేకపోతే మనం ఒక్క అడుగుకూడా ముందుకు పోలేమని నా అభిప్రాయం. మనకున్న ఆర్థిక పరిస్థితినిబట్టి యీ house sites విషయంలో 9 లక్షలు లేక 10 లక్షల రూపాయలకంటె యెక్కువ ఖర్చు చేయలేము. House sites విషయంలోనూ, Drinking Water Wells విషయంలోనూ కేంద్రప్రభుత్వం కూడా శ్రద్ధ తీసుకొని సంవత్సరానికి 20 లక్షల రూపాయల చొప్పున గ్రాంటు ఏర్పాటు చేస్తే యీ సమస్యను కొంతవరకూ పరిష్కరించ గలుగుతామని నేను ఆశిస్తున్నాను. ఇప్పుడు మన ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు కేంద్రం లోనికి వెడుతున్నారు. కాబట్టి, వారు అక్కడకు వెళ్ళిన తరువాత యీ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని ఆ విధంగా మంజూరు చేయించడానికి తగిన కృషి చేస్తారని ఆశిస్తూ సెలవు తీసికొంటున్నాను.

*శ్రీ గోపిడి గంగారెడ్డి (ముధోలు) : అధ్యక్షా, Suppplementary Demands కోరిన సందర్భంలో ప్రభుత్వం అవలంబించే పద్ధతి, నడిచే నడకను చూచి ఆ విషయమే మేము చెప్పవలసి వుంటుంది. ఎప్పుడూకూడ చర్చించడం, విమర్శించడం తప్ప యింకొకటి లేదు అని మంత్రులు అంటూ ఉంటారు. ప్రభుత్వం నడక ఎప్పుడూ యిట్లానే నడిస్తే మేము చెప్పేదికూడా యింతే ఉంటుంది: ఆ నడక ఏమైనామారితే మేము చెప్పేదాంట్లోకూడా మార్పువస్తుంది. అధికాహారోత్పత్తిని సాధించాలి, శ్రమపడాలి, పనులు చేయాలి అంటున్నాము. కాని, ఆ అధికాహారోత్పత్తి ఎట్లా సాధ్యం అవుతుంది ? దానికి tractors ను ఉపయోగించడమా; మంచి ఎరువులు వేయడమా, అనేవిధంగా ఆలోచిస్తే ఆలోచించవచ్చును. కాని, భూమిని దున్నేవాడు ఆ భూమి తనదేననుకొని దున్ననంతవరకూ ఎక్కువ పంటలు రావు. ఎన్ని ఎరువులు వేసినా, యింకేమి చేసినా హెచ్చుపంటలను మనం ఆశించలేము. ఇది అనుభవంలోఉన్న విషయము. పట్టేదారులు, భూస్వాములు భూములను ఆక్రమించుకొని, తమ చేతిలో ఉంచుకొని భూములు ఎక్కడ ఉన్నవో తెలియకుండా, దంటు అంటే ఏమిటో తెలియకుండా సేద్యం చేసినంతమాత్రాన ఆహారపంటలు అధికం కాజాలవు. పల్లెటూళ్ళలో ఒక భూస్వామి జీతగాడినిపెట్టి వ్యవసాయం చేయిస్తాడనుకోండి. ఇంకొకరు, పండేపంటలో భాగం యిచ్చి పనిచేయించుకుంటాడనుకోండి. ధాన్యంలో భాగం పుచ్చుకొనేవాడే ఎక్కువ శ్రద్ధవహించి కృషిచేస్తాడు. జీతగాడు ఎక్కువ కృషి చేయడు. ఇది మన అందరికే తెల్సిన విషయమే. కౌలుకు తీసుకున్నవాడు ఎక్కువ శ్రమపడతాడు. ధాన్య రూపంలోనో, ధనం

రూపంలోనో పాలుకు తీసుకొనేవాడు యింకా ఎక్కువ కష్టపడుతున్నాడు. ఎంతవరకూ భూమి, దున్నేవాని చేతిలోకి రాదో, లేక ఆ భూమి తనదే అను కొని ఎంతవరకు దున్నడో - అంతవరకూ భూమినుంచి ఎక్కువ పంటలు రావు అని నేను స్పష్టంగా మనవిచేస్తున్నాను.

ఇదివరకు నైజాం పరిపాలనలో ఎట్లాఉన్నదో అట్లాగే యిప్పుడూ, సర్కారు ఉద్యోగుల పాలనలోకూడా ఉంటున్నది. లేబిల్ మారిందికాని సరుకు అదేఉన్నది. సీసామీద లేబిల్ మారినా లోని ఔషధం ఉపయోగం కానిది అగుటవలన రోగికి రోగం దూరం కానివిధంగా నేటి మన పరిపాలనలో కూడా సర్కారు ఉద్యోగులపాలన అనే పేరు వచ్చిందితప్ప అక్రమ పద్ధతులు, లంచగొండితనం అనేవి యిదివరకు మాదిరిగానే ఉన్నాయి ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంత మాత్రాన ఏమీ లాభంలేదు. పరిపాలన నడకలో ఎలాంటి మార్పులేదు. లేబిల్ వారు కావాలా, సరుకువారు కావాలా ఇదంతా ఉల్టా అయిపోయింది. లేబిల్ మారిందంటున్నారు. కాని సరుకు పాతదే ఉన్నది. మంత్రులు పర్యటన సందర్భంలో వారికి సంబంధించిన శాఖల అధికారులతో సంప్రదింపులు జరిపి, వారు చేసినపని కాగితాలు (దస్తరం) తనిఖీ చేయడంలేదు. ఏ పెద్ద బంగళాలోనోదిగి, వారి పార్టీలవారు విందులు చేస్తుంటే ఆరగించడం, పూలమాలలు వేసుకోవడం, కలెక్టరుగారిని అడిగి 'Oh yes' అని వెళ్ళిపోవడం జరుగుతున్నది. ఇందువల్ల ప్రజలకు ఏమీలాభం కలుగదు. ఈనాడు మనం ప్రజలకు ప్రతినిధులుగా వచ్చాము. ఎన్నికల సందర్భంలో వారి ఇండ్లకు, గుడిసెలకుపోయి మాట్లాడి అడుగుతున్నాము. ఇప్పుడు అధికారం చేతిలోకి వచ్చిన తరువాత వారిదగ్గరకు వెళ్ళడానికి సిగ్గు అనిపిస్తుంది కాబోలును, ప్రజల దగ్గరకు వెళ్ళడంలేదు.

ఇక అడవిశాఖను గురించి కొద్దిగా చెబుతాను. అక్కడక్కడ చెట్లను పెంచేటప్పుడు, అవికూడా వ్యాపారంకొరకు పెంచేటప్పుడు మనం కొంతడబ్బు ఖర్చు చేస్తున్నాము. సుమారు ౮ వేల ఎకరాల అడవిభూమి లున్నాయి. వాటి అభివృద్ధికై మనం కొంతడబ్బు ఖర్చు చేస్తున్నాము.

కుంటాల జాగీరు దాదాపు నాలుగు వేల ఎకరములున్నది. దాదాపు ఐదు లక్షల ఆదాయం వచ్చే భూమి అది. చేతులారా జారవిడుచుకున్నారు.

వనమహోత్సవం క్రింద కొంత డబ్బును ఖర్చుపెట్టుతున్నారు. ఈ వన మహోత్సవం గణేశ ఉత్సవం మాదిరే ఉన్నది. ఎక్కడ ఆ చెట్లను వేయాలో అక్కడ వేయుటలేదు. వేసిన చెట్లకు ఏమైనా సంరక్షణ ఉన్నదా ? ఎన్ని చెట్లు

బ్రతికినవో తెలిపే లెక్కలేమీ లేవు గణేశుని తీసుకుపోయి గంగలో వేసినట్లు వనమహోత్సవంనాడు మొక్కలను తీ ' ' వెళ్ళి గత సంవత్సరపు గుంటలలో వేయుట జరుగుతున్నది. శుభ జాతక ప్రకారం ఫలానా శుభ నక్షత్రాన ఫలానా కలెక్టరుగారో, ఫలానా మంత్రిగారో తమ శుభ హస్తాలతో వన మహోత్సవం చేసినారని ప్రకటించుకోవడమే జరుగుతున్నది. వారి చేతులతో నాటితేనే ఆ మొక్కలు బ్రతుకుతవట. మరి అలాంటి శుభ హస్తాలతో పెట్టిన మొక్కలు ఎన్ని బ్రతికినవో ఏమో ? అదిలాబాదులో కూడ ఈ వనమహో త్సవం చేస్తున్నారు. ఈ చెట్టు క్రింద చెట్టును నాటే పద్ధతివల్ల ప్రయోజనం ఏమీ ఉండదు.

తరువాత ఆరోగ్య దినోత్సవమని మరొక ఉత్సవమును చేస్తున్నారు. దీనివల్ల రోగులకు నీరో, మందో ఇచ్చి సంరక్షణచేయు డాక్టర్లు ఆరోజు రోగు లను వదలివేసి సమావేశాలలో ఉపన్యాసాలు దంచుటకు వెళ్ళుతున్నారు.

భద్రాచలంలాటి యాత్రా స్థలాలలో ఎక్కువ ప్రజలు గుమిగూడు నపుడు కలరా వస్తుందని చెపుతున్నారు. నిజమే. రేపు భద్రాచలం వెళ్ళువారికి ఈవేళ ఇనాక్యులేషన్ ఇస్తున్నారు. ఒకప్రక్క ఇనాక్యులేషన్ యిచ్చినతరువాత రోగ నిరోధకశక్తి ఏడు రోజులకుగాని కలుగదని చెపుతున్నారు. మరి అలాం టప్పుడు ఇచ్చి ప్రయోజనమేమిటి ? కాబట్టి కనీసం వారం రోజుల ముందుగా ఇనాక్యులేషన్స్ ఇవ్వాలి. ఆలోపల వేయించుకున్నవారిని అలాంటి స్థలాలకు వెళ్ళుటకు అనుమతించరాదు.

పెద్ద పెద్ద ఆనకట్టలవల్ల ప్రయోజనం లేదు సామాన్య ప్రజలకు త్వరలో అందుబాటులోకి వచ్చుటకు బావులు, చిన్న చిన్న చెరువులు నిర్మించాలి. పెద్ద ఆనకట్టలు కట్టుతున్నామనడం "ఆకలి ఎక్కువ ఔతున్నదంటే మా నాయన చచ్చిననాడు - తిథినాడు - నీకు తిండి పెడతాను" అన్నట్లు ఉన్నది.

*శ్రీ యస్. కె. వి. కృష్ణావతారం (తాడేపల్లిగూడెం - జనరల్) : అధ్యక్షా ఈ సప్లిమెంటరి డిమాండును బలపరుస్తూ ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయ దలచుకున్నాను. కోర్టుఫీజు స్టాంపుల సప్లయి చేయడంలో ప్రతినెలకూడా ఆలస్యం జరుగుచున్నది. ట్రెజరీ డెప్యూటి కలెక్టర్లు ఒక్కొక్కప్పుడు తాలూకా సబ్ ట్రెజరీస్‌కు పంపుట లేదు ఆకారణాలవల్ల స్టాంపులుకూడా బ్లాక్ మార్కె టులో అమ్మే పరిస్థితి ఏర్పడుతున్నది.

పబ్లిక్ హెల్తు విషయంలో కలరా, స్మాల్‌పాక్సు రాష్ట్రమంతటా వ్యాపించి యున్నవి. అందువల్ల ప్రభుత్వం ఎక్కువ సిబ్బందిని నియమించి.

వాటిని నిర్మూలించుటకు కృషి చేయాలి. తాడేపల్లి ఫిర్కాలోనూ, పలూరు తాలూకాలోని భీమడోలు ఫిర్కాలోనూ నారికురుపు వ్యాధి ప్రబలంగా ఉన్నది. దానిని నివారించుటకు నూతులు త్రవ్వవలసి ఉన్నది. Rural Watr Supply and National Sanitary Programme క్రింద ఈ ఫిర్కాలను తీసుకరావలసిందిగా కోరుతున్నాను. నా నియోజక వర్గంలోని చింతలపూడి, తాడేపల్లి ఆస్పత్రులను ప్రోవిన్షియలైజ్ చేశారు కాని వాటికి కావలసిన బిల్డింగ్సు లేవు ఆ విషయంలో తగు ఏర్పాట్లు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ఆస్పత్రులలో పనిచేస్తున్న డాక్టర్సుకు ప్రైవేటు ప్రాక్టీసును నిషేధిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పినారు. ఆవిధంగా వెంటనే చర్యలు తీసుకోవలయునని కోరుతున్నాను.

జిల్లాలలో కలెక్టర్సుతోపాటు, బ్లాక్ డెవలప్‌మెంటు అధికారులకు పొదుపు ఉద్యమం విషయంలో బాధ్యత పెట్టడంవల్ల అగ్రికల్చరల్ లోన్సు, ఇర్రిగేషన్ లోన్సు ఒక చేతితో అవసరమైనవారికిచ్చి, మరొక చేతితో వారి దగ్గరినుండే నేషనల్ సేవింగ్సు రూపంలో తీసుకుంటున్నారు. ఏ ప్లానింగు నిమిత్తం పొదుపు వుద్యమాన్ని ప్రారంభించి కొంత డబ్బును సేకరించాలని చూస్తున్నామో ఆ ప్లానింగుకే ఆటంకం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నవి. వాటి విషయంలో తీవ్రమైన చర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

Basic Education విషయంలో ప్రభుత్వానికిగాని, మంత్రిగారికిగాని నమ్మకం, ఆసక్తి ఉన్నట్లు కనుపించడంలేదు. మొన్న ఎడ్యుకేషన్ డిమాండును ప్రతిపాదిస్తూ బేసిక్ ఎడ్యుకేషన్ క్రింద కొన్ని స్కూల్సును మార్చడమైనదని మాత్రమే మంత్రిగారు చెప్పినారు. కాని దాని ప్రాధాన్యత గురించిగాని, దానిపై జరిపిన చర్చలగురించిగాని తెలుపకపోవడం చాలా విచారకరం. Basic Education as a pattern of both primary and Secondary Education has been accepted on all hands. తూర్పు యూరప్‌లోకూడ బేసిక్ ఎడ్యుకేషన్‌ను ప్రవేశపెట్టి బ్రహ్మాండమైన ఫలితాలను సాధించుచున్నారు కాని మన ప్రభుత్వం తగినంతశ్రద్ధ తీసుకొనుటలేదు. బేసిక్ ఎడ్యుకేషన్ స్కూల్సులో వృత్తి విద్యలకు, అందులోనూ ముఖ్యంగా వ్యవసాయ విద్యను నేర్పుట చాలా ముఖ్యం. కాని గోపన్నపాలెం బేసిక్ ఎడ్యుకేషన్ సెంటరులో electricity extend చేయవందున వ్యవసాయవిద్యకు అవకాశం లేకుండా పోతున్నది. బేసిక్ ఎడ్యుకేషన్ స్టూడెంట్సుకు నెలకు 18, 20 రూ. లు మాత్రమే స్టయిపండుగా ఇస్తున్నారు. దాని ప్రక్కనే లెవెల్ వర్కర్సు ఇన్‌స్టిట్యూషన్ ఉన్నది. వారికి నెలకు 50 రూ. ల వరకు ఇస్తున్నారు. ఈ స్టయిపండు చాలా

తక్కువగా ఉన్నది. కాబట్టి దానివిషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

పోలీసు డిమాండు గిలిటిన్ అయిపోయింది. దానిని గురించి చెప్పుటకు సభ్యులకు అవకాశంలేకుండాపోయింది. "Deterioration of law and order" చాలా తీవ్రంగా ఉన్నది. పోలీసు డిపార్టుమెంటులో corruption మితిమీరిపోయింది. ముఖ్యంగా ప్రొహిబిషన్‌ను పోలీసుశాఖకు అప్పగించినతరువాత law and order విషయంలో వారికి ఎట్టిశ్రద్ధా లేకుండా పోయింది. Illicit distillation చేయువారినుండి ప్రతినెలాడ బ్బువసూలుచేసుకొనుటలోనే time ను అంతా వినియోగించుతున్నారు. కాని వారిమీద ఎలాంటి చర్యతీసుకొనుటలేదు. పోలీసు డిపార్టుమెంటును, హోమ్ డిపార్టుమెంటును కంట్రోలు చేయటానికి ఒక లాయర్‌ను ఏర్పాటు చేయాలి.

సివిల్ వర్క్సు విషయంలో నల్లజెర్ల నుంచి కోయలగూడెం వరకూ ఉన్న రోడ్డు చాలా ముఖ్యమైనది. అది హైవేస్ వారికిందనున్నట్లు తెలుస్తున్నది. ఆ రోడ్డును వేయాలని మనవి చేస్తున్నాను. ఎర్రకాలువ తమ్మిలేరు ప్రాజెక్టుల గురించి తగిన చర్యలు తీసికోవలసిఉంది. వాటినిగురించి మంత్రిగారు వివరంగా చెప్పలేదు. Upland areas లో విద్యుచ్ఛక్తిని సరఫరా చేయించాలి. ఈ విషయాన్ని మంత్రిగారు శ్రద్ధగా ఆలోచించి తగిన విధంగా పరిష్కరించాలని వారికి మనవి చేస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

*ఎస్. వి. కె. ప్రసాద్ : అధ్యక్షా, బడ్జెటుపై మాట్లాడే ప్రతి సమయములోనూ మనకు చాలినంత డబ్బు లేదని, యింకా ఎక్కువ డబ్బును రాబట్టవలసి ఉందని మంత్రిగారు చెబుతూ వుంటారు. డబ్బును రాబట్టటానికి, దానిని ఖర్చు చేయటానికి మేము కొన్ని సూచనలను చేశాము. నైజాముదగ్గర వున్న డబ్బును ప్రభుత్వము అప్పుగానైనా తీసికొని ప్రజలకొరకు వినియోగించాలి. వారికి ఇస్తున్న భరణమును తగ్గించాలని మేము అనేకసార్లు చెప్పాము. కాని దానిని గురించి ప్రభుత్వము చర్యలు తీసికొనటంలేదు. వారివద్ద ఉన్న కోట్లకొలది ధనం దుర్వినియోగం అవుతున్నది. కొన్ని కేసులు కోర్టుకుకూడ వెళ్ళినవి. దీనియర్ జంగ్ బహాదూర్, తారపూర్‌వాలా వంటి ప్రఖ్యాత రజాకార్లు......

డాక్టర్ బి. గోపాలరెడ్డి : వ్యక్తిగతమైన పేర్లు యిక్కడ చెప్పటం మంచిదికాదు.

మిస్టర్ స్పీకర్ : పేర్లను, కోర్టులలో వున్న విషయాలను గురించి చెప్పకూడదు.

శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ : మామూలు బీద రైతులనుండి రావలసిన దానికి పోలీసులను ఉపయోగిస్తారు. కాని నైజాముదగ్గర కోట్లకొలది ఉన్న ధనాన్ని రాబట్టటానికి ఏ విధమైన చర్యా తీసికొనటం లేదు. కొన్ని పబ్లికు ట్రస్టులు ఉన్నా వాటి గురించికూడా ఏమీ చర్య తీసికొనటంలేదు. కేంద్రము లోనికి గోపాలరెడ్డిగారు వెళ్ళబోతున్నారు. కనుక ఈ విషయములో తగిన చర్య తీసికొంటారని ఆశిస్తున్నాను. వారు వెళ్ళిన వెంటనే నైజాంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకోలేని చర్యను కేంద్ర ప్రభుత్వం తరపున తీసుకొని, ఆ డబ్బు ప్రజల అభివృద్ధికి వినియోగించేటట్లు చేయాలని వారిని కోరుతున్నాను.

హరిజనుల ఇండ్లకొరకు చాలా డబ్బును ఖర్చు పెడుతున్నామని మంత్రి గారు చెప్పారు. వరంగల్లు తాలూకా పట్టికోడూరు గ్రామములో 24 హరిజన కుటుంబాలను, ఈ నెల 10 వ తేదీన పోలీసులు, రెవిన్యూ అధికారులు కలసి ఆ స్థలం నుండి వెళ్ళగొట్టారు. ఆ ఇండ్లను పీకివేశారు. వారు ఆ స్థలంగురించి 1956 సంవత్సరంలో దరఖాస్తు పెట్టుకొన్నారు. అప్పుడు అక్కడఉన్న తహసిల్దారు ఒక draft notification పెట్టటం, దానిని ఎమర్జెన్సీ క్లాజ్ క్రింద తీసుకొని రావడం జరిగింది. Draft notification publish అయిన తరువాత ఎవరైనా object చేయవచ్చునుకాని ఎమర్జన్సీ క్లాజ్ అయితే దానిని అబ్జెక్టు చేయటానికి వీలులేదు. కాని ఇల్లీగల్‌గా ఈనాడు వారిని ఆ స్థలంనుండి వెళ్ళగొట్టటం జరిగింది. ఆవిధంగా వెళ్ళగొట్టటానికి కోర్టువారికి అధికారంలేదు. అయినా పోలీసువారు, రెవిన్యూ అధికారులుకలసి ఆ విధంగాచేశారు. అక్కడ వున్న మాజిస్ట్రేటుగారిపై ఎడ్వకేట్సు, కంప్లెయింట్ చేశారు. ఇప్పటికీ యింకా ఏమీ పరిష్కారం కాలేదు. M. L. A లు కూడా సాక్ష్యం ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ : హైకోర్టువారికి ఇచ్చారా ? గవర్నమెంటుకు ఇచ్చారా?

శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ ; Home Department కు పంపాము.

డాక్టర్ బి. గోపాలరెడ్డి ; వారు హైకోర్టుకు పంపించారు.

శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ : దీనిని పరిశీలించాలని కోరుతున్నాను.

ఎలక్ట్రిసిటి విషయం వుంది. తెలంగాణాలో 'Rural Electrification' Scheme వుంది. కాని అది ఆచరణలో పనిజరుగటంలేదు. గ్రామాలలో లైట్లను వెలిగించటములేదు. బీబీనగర్ గ్రామములో ఎలక్ట్రిసిటీని బావులనుండి నీరును తోడటానికి వినియోగించక లైట్లను వెలిగించటానికి మాత్రమే ఉపయోగిస్తున్నారు.

4, 5 నెలలలో లైన్సు వేసే ప్రయత్నములు జరుగుతున్నప్పటికి 50 వేలు ఖర్చుపెట్టి డీసిల్ ఇంజనుతో విద్యుత్తును సరఫరా చేస్తున్నారు. ఈ విధంగా ఆ డిపార్టుమెంటులో డబ్బు దుర్వినియోగం అవుతున్నదని తెలియచేస్తూ నాకిచ్చిన అవకాశం ముగిసింది కనుక ఇంతటితో నా ఉపన్యాసాన్నికూడా ముగిస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (నందికొట్‌కూరు - జనరల్): అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన సప్లిమెంటరీ డిమాండును మంజూరు చేయడానికి నా సర్వసంపూర్ణమైన ఆమోదాన్ని తెలియజేస్తూ, కొన్ని విషయాలను మాత్రం ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తాను ఆంధ్ర N. G. O. ల జీతభత్యాల సమస్య చాలా ఆందోళనగా ఉన్నది ఆ సమస్య తీవ్రరూపం దాల్చడానికి సిద్ధంగా యున్నదని ప్రభుత్వం గుర్తించవలసియున్నది. ఇటీవల మా జిల్లా N. G. Oల సమావేశం జరిగినది. వారు సమ్మె చేయడానికి తీర్మానం ప్యాసుచేసుకొనే సందర్భంలో నేను, కొంతమంది మిత్రులు పోయి, వారియొక్క విషయాలను చర్చించాము. వారు చెప్పినటువంటి కోర్కెలు, యిరుగుపొరుగు రాష్ట్రాల N. G. O. లతో పోల్చిచూచినట్లయితే ఏమాత్రం ఆశ్చర్యంగా లేవు. చాలా న్యాయంగాఉన్నాయి. మదరాసు, మైసూరు రాష్ట్రాలలో ఉన్న N. G. O. ల స్థాయికి తమనుకూడ తీసుకొనివెళ్ళమని కోరుతున్నారు. అంతేకాని కేంద్ర ప్రభుత్వ N. G. O. లతో సమాన సౌకర్యాలు యివ్వమని కోరడంలేదు, రాజ్యాంగం ప్రకారం ఒకేరకమైన పనికి ఒకేరకమైన జీతభత్యాలు యివ్వాలని ఉన్నది. కాని కేంద్రప్రభుత్వం యిచ్చేటటువంటి వేతనాలతో రాష్ట్రాలు తులతూగలేవు. మన ఆర్థికమంత్రిగారు కేంద్రప్రభుత్వంలో గురుతరమైన బాధ్యతను వహించబోతున్నారు. ఇటువంటి వ్యత్యాసాలు యికమైన లేకుండా చేయుటలో కృషిని సలిపెదరని ఆశిస్తున్నాను. మదరాసు ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యంగారి బడ్జెట్టు ప్రసంగాన్ని ప్రతి ఆంధ్ర N.G.O. కంఠోపాటం పట్టాడు. ఏ M.L.A. దగ్గరకు వచ్చినా ఆ ప్రసంగాన్నే వల్లిస్తున్నారు. అందువల్ల N.G.O. లకు ఏమిచేయదలచినది ఆర్థికమంత్రిగారు తమబదులు ప్రసంగంలో తెలియజేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి: 12/- రూ. లు ఇచ్చాము.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి: ఇక మా జిల్లాకు సంబంధించి, K. C. Canal గురించి తెలియజేస్తాను. ఎస్టిమేట్సు కమిటీవారు తమ రిపోర్టును సభవారికి అందించారు. దానిలో కెనాలు సబ్ ఛానల్ సిస్టమ్ మొట్టమొదట అనుకున్న ప్రకారం చేయకపోవడంవల్ల, సరియైన ప్రతిఫలం రాకుండా పోయిందని వారు నిరూపించారు. ఆ రిపోర్టువచ్చి 6 మాసాలు అయినది. ఆ రిపోర్టును

పరిశీలించిన వెంటనే అయినా 5, 6 లక్షల రూపాయలు శాంక్షన్ చేసి సబ్‌ఛానలు సిష్టమ్ పునరుద్ధరించడానికి పూనుకొంటారేమో అనుకున్నాను. అలాంటి ప్రయత్నము జరుగకపోవడం శోచనీయము. ఇప్పటికైన దానిని repair చేస్తే కొన్ని వేల ఎకరాలభూమి అదనంగాసాగులోకి వస్తుంది. 10 లక్షలు అయినా, 20 లక్షలు అయినా ప్రభుత్వం దానిని కట్టిస్తుందని ఆశిస్తున్నాను.

ఇక Administration of justice గురించి కొన్ని విషయాలు చెబుతాను. ప్రపంచంలో ఎక్కడకూడ లేనటువంటి, ఖరీదైన administration of justice కోసం ఒక్కొక్కవ్యక్తి యిక్కడ డబ్బు చెల్లిస్తున్నాడు. నిన్నటి రోజున ఒక ప్రశ్నకు జవాబు చెపుతూ పశ్చిమ గోదావరిజిల్లాలో ఒక మేజిస్ట్రేటు కోర్టులో 1955-56 సంవత్సరానికి నికరాదాయము మూడుకోట్ల రూపాయలని అన్నారు. దానినిబట్టి మొత్తంమీద administration of justice వల్ల మూడు కోట్ల రూపాయలపైగా ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. ఏ ప్రాజెక్టు, ఏ స్కీము, ఏ ఇండస్ట్రీమీదకూడ రానటువంటి ప్రతిఫలం దీనిమీద వస్తోంది. ఒక విధంగా చూస్తే ఈ కోర్టులు ఇండస్ట్రీస్ అయ్యాయా అనిపిస్తోంది. కోర్టులమీద లాభం సంపాదించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉండకూడదు. కోర్టు ఫీజును ఆంధ్రలో ఉన్నప్పుడు చాల హెచ్చుగా చేశారు. దానినే తెలంగాణాకు కూడ వర్తింపచేశారు. ఇంత ఖరీదైన కోర్టుఫీజు ఏ ప్రాంతములోకూడ లేదు. ఇక ఈ కోర్టులలో కూర్చొనడానికి కుర్చీలు ఉండవు. లాయర్సుకు ప్రత్యేక గదులు ఉండవు. ఇంక లిటిగెంట్సు ఈ చెట్టుక్రింద ఆ చెట్టుక్రింద, ప్రాకులాడుతోంటారు. లైబ్రరీ సంగతి దేవుడికే ఎరుక. సబ్‌జడ్జి కోర్టులలో కూడ టైపు రైటర్సు ఉండవు. నాలుగు మూడు కోర్టులకు ఒక టైపురైటరు ఉంటుంది. ఈ విధమైన అసౌకర్యాలు తొలగించడానికి ఆ మూడుకోట్లలో 50 లక్షలు అయినా ఖర్చుచేస్తే బాగుంటుంది.

ఇక ఆర్థికమంత్రిగారితో గడచిన మూడు సంవత్సరాలుగా సహసభ్యత్వం కలిగి ఉండడం మాబోటివాండ్లకు నిజంగా అదృష్టం. వారు ప్రశ్నలకు సమాధానాలు యిచ్చుటలో యేమి, వారి ఉపన్యాసాలలో యేమి సభ్యులను అవహేళన చేసే ధోరణిగాని, ఈర్ష్యగాని యేమీ ప్రదర్శింపక సుహృద్భావక, సానుభూతితో ప్రవర్తిస్తూ వచ్చారు. వారి సహసభ్యత్వం నేటితో విడిపోతున్నందుకు ఒక విధమైన పరితాపాన్ని, కేంద్రమంత్రిగా వెడుతున్నందుకు నా శుభాకాంక్షలను, భక్తి అంజలులను తెలియజేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ బి. అప్పారావు (అనకాపల్లి) : అధ్యక్షా, జనరలు డిమాండు మీద కాకపోయినా, అంతిమంగానైనా మాట్లాడడానికి అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

మిష్టర్ స్పీకర్ : ఇదివరకు ఒక డిమాండుమీద మాట్లాడారు కదా!

శ్రీ బి. అప్పారావు : ఆరోజున తమరు ఛాన్సు యిచ్చి వెళ్ళిపోయారు. డిప్యూటి స్పీకరుగారు రెండే నిముషములు యిచ్చి కూర్చో పెట్టేరు.

మిష్టర్ స్పీకర్ : కానీయండి. మొత్తం అది, యిది కలిసి పది నిముషములు అవుతుంది.

శ్రీ బి. అప్పారావు : అధ్యక్షా, ఈ డిమాండును బలపరస్తూ కొన్ని విషయాలు చెబుతాను. ఆనందభైరవిలో ప్రారంభించిన, ఆర్థిక మంత్రిగారి బడ్జెట్టు ఆదితాళంతో పూర్తిచేస్తూ సెలవు తీసుకొంటున్న సమయంలో వారిదృష్టిలోకి కొన్ని విషయాలు తీసుకొని రాదలచాను. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనకాపల్లిలో ఉండిన ఎలక్ట్రిక్ కార్పొరేషన్ మరుసంవత్సం తీసుకొంటూన్నట్లు కర్నూలులో ఉండగా చెప్పారు. ఆ విషయమై నేటివరకు యేమీ జరుగలేదు. ప్రభుత్వం నిర్ణయంచేసి, అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్ని నేటివరకు అమలు జరుపక పోవడం మా దురదృష్టకరమో? లేక వారి పక్షపాతమో వేరే చెప్పనక్కరలేదు. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో ఇరిగేషన్ సదుపాయాలకు చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. సర్వే అండ్ సెటిల్మెంటు పేరులో నేటివరకు ఆపుచేసి నీరు యివ్వని ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. కాని పన్నులు మాత్రం వసూలు చేస్తున్నారు. దానివల్ల అక్కడి ప్రజలు ఉత్కళలో కలిసినట్లయితే బాగుండుననే ఉద్దేశ్యంతో ఉన్నారు. వంశధార వస్తుందేమో, ఇరిగేషన్ వసతులు బాగుపడతవేమో అని అక్కడి ప్రజలు చూస్తున్నారు. ప్రభుత్వంవారు వాగ్దానాలు చేయడమే గాని, ఆ వాగ్దానాలను పాటించడం అనేదిలేదు. ప్రజలకు బాధ్యత వహిస్తున్న శాసనసభ్యులు, సమాధానం చెప్పకోవడం చాల కష్టంగా ఉన్నది.

చెరుకు ఉత్పత్తిదార్లు పన్నులు చెల్లిస్తునారు. ఈ ఉత్పత్తిదార్లే బెల్లాన్ని మార్కెట్టుకు తీసుకుపోతే అక్కడ వ్యాపారస్తులవలె లైసెన్సు తీసుకోవలసివస్తోంది. ఈ విధంగా చెరుకు ఉత్పత్తిదార్లు రెండుసార్లు పన్నులు చెల్లించవలసిన పరిస్థితిఏర్పడింది. ఈవిషయాన్నిగురించి ఆర్థికమంత్రిగారికి అనేకపర్యాయములు పిటీషన్సు పెట్టుకోవడం, రాయబారాలు రావడం జరిగాయి. దీనివిషయమై పరిష్కారంచేస్తామని హామీ ఇచ్చారు. ఇంతవరకు ఎట్టిచర్యా తీసుకోకుండానే

ఆర్థికమంత్రిగారు ఇక్కడనుంచి వెళ్ళిపోతున్నారు. వారెక్కడఉన్నా ఈ విషయంలో న్యాయంచేయవలసిన బాధ్యత వారిపైనే ఉంది. దేశంమొత్తంపైన ఏ రాష్ట్రంలోనూ ఈవిధంగా చెరుకు ఉత్పత్తిదార్లపై రెండుసార్లు పన్ను వేసే పద్ధతిలేదు. కనుక ఈ విషయంలో న్యాయం చేకూర్చమని కోరుతున్నాను.

ద్వితీయ ప్రణాళికలో "శారదా" నదిపైన "రైవాడా" ప్రాజెక్టును మంజూరు చేశారు. కానీ ఇంతవరకు పరిశీలనైనా చేయించలేదు. ఈ బడ్జెట్‌లో ఆ పరిశీలన నిమిత్తం కేటాయింపైనా జరుగలేదు. ఆ ప్రాంత ప్రజలకు ఈ ప్రాజెక్టు విషయమై వాగ్దానంచేసి, వ్రాతమూలకంగా ఇచ్చికూడా శ్రద్ధతీసుకోక పోవడం ఏమాత్రమూ సబబుకాదు. తగుచర్యలు వెంటనే తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

చెరుకు "సెస్సు"ను గురించి కొద్దిగా చెప్పవలసి ఉంది. ఈడబ్బుతో "ఫీడర్ రోడ్లు" వేస్తామని చెప్పారు. దీనిని గురించి పరిశీలన చేయడానికి వెంకట సుబ్బారెడ్డి కమిటీని ఏర్పాటుచేశారు. ఈ కమిటీకి ప్రజలెన్నో ఆక్షేపణలు తెలియచేసుకొన్నారు. ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా ఈ "సెస్సు", రోడ్ల విషయం, ఒక శాసనం తీసుకొని వస్తానని ప్రజలకు వాగ్దానాలు చేస్తోంది. ఇంతవరకు అట్టిదేమీ జరుగలేదు. రైతులు చెల్లించిన సెస్సు డబ్బు, వారి రహదారీ సౌకర్యాలకు వినియోగపడకుండా ప్రభుత్వ బొక్కసంలోనే ఉంటోంది. ఈ విధంగా వారికి చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా ఉన్నందు వల్ల మాకు ప్రజలవద్దకు వెళ్ళడానికి చాలా కష్టంగా ఉన్నది. గనుక ప్రభుత్వాన్ని యీ విషయంలో త్వరలో చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఆర్థిక మంత్రిగారిని గురించి మిత్రులు అయ్యపురెడ్డిగారు చెప్పారు. నాకుకూడా వారి విషయమై ఒక (భావం) అభిప్రాయం ఉంది. "మర్యాదాకరమైన పెద్దమనిషిగా వ్యాపారం చేసి, అధిక లాభాలు సంపాదించే వ్యాపారస్థుడే" అని అనుకోవలసి వస్తోంది. సంపాదించే విషయంలో ఉన్న చిత్రం, చాకచక్యం, ఖర్చు విషయంలో చూపలేక పోయారేమో అని నేను అనుకొంటున్నాను. వారు కేంద్రానికి వెళ్ళుతున్నారు. "ఎట్లా అయితే సంసారానికి పెద్దగా ఉన్నవారు సంపాదన చేస్తారో, అట్లాగే ఖర్చు విషయం వచ్చినపుడు కూడా ఆలోచించాలి. పిసినికొట్టు తండ్రిగా ఉండకూడదు. పుత్రులందరినీ సమానంగా చూడాలి." ఢిల్లీలో ఉండి అయినా వారు యీ దృష్టిని అలవర్చుకొంటారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ కృష్ణమాచారి (సంగారెడ్డి-జనరల్) : అధ్యక్షా, ఈ బడ్జెట్ స్వరూపాన్ని గమనిస్తే "గానుగకు కట్టిన ఎద్దవలె, కండ్లకు గంతలు కట్టుకొని, ఒకే మార్గంపైన, ప్రపంచంలో ఎక్కడకు వెళ్ళినా తనదారి తప్పకుండా, తన చుట్టూ తాను తిరుగుతున్నట్లు" ఉంది.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : భూమికూడా, తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూకూడా తిరుగుతోంది.

శ్రీ కృష్ణమాచారి : ఇంత లావు పుస్తకం లోపల, ఎక్కడ వెతికినా ఏ రకమైన విశేషమూ కనిపించదు. పది సంవత్సరాలనుంచి ఏ బడ్జెట్ చూసినా ఒకేమాదిరిగా కనిపిస్తోంది. అసంపన్నమైన బడ్జెట్‌ను మన ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టినను, వారు హైద్రాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్ళుతున్నారు గనుక, ఈ సమయంలో వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు మాత్రం అర్పిస్తున్నాను.

ఈ బడ్జెట్ సమావేశంలో కొంతమంది గౌరవ సభ్యులు ఆంధ్ర, తెలంగాణా భావాలతో, ఆంధ్రప్రదేశ్ అవతరణవల్ల ఎక్కువగా ఆంధ్రులకు అన్యాయము జరిగిందనో, లేకపోతే తెలంగాణావారికి ఎక్కువగా అన్యాయం జరిగిందనో ఉపన్యాసాలు చేశారు. ఒకసారి ఐకమత్యంగా వుందామని నిర్ణయించుకొని విశాలాంధ్రను ఏర్పర్చుకొన్న తరువాత, ఆంధ్ర, తెలంగాణా విభేదాలను మనస్సులో పెట్టుకొని, రోడ్లపైన, హోటళ్ళలోను, ఇప్పుడు శాసనసభలోను గౌరవ సభ్యులు మాట్లాడటం, నిజంగా దేశానికి అరిష్టదాయకమని, మీ ద్వారా గౌరవ సభ్యులను హెచ్చరిస్తున్నాను.

పోలీసు డిమాండ్‌పై చర్చ లేకుండా చేశారు. కనీసం ఒక్కరోజు పైమైనా ఇచ్చిఉంటే బాగుండేది. పోలీసు డిపార్టుమెంటులో విపరీతమైన లంచగొండితన మున్నదని మాత్రం మనవిచేస్తున్నాను.

దేశం ఆర్థికంగా, రాజకీయంగా, నైతికంగా అభివృద్ధి చెందాలంటే, ప్రభుత్వం విద్యావిషయములో చాలా శ్రద్ధ చూపవలసి ఉన్నది. అటువంటి విద్యలోనే తెలంగాణా చాలా వెనుకబడి ఉంది. ఉదాహరణగా మా మెదక్ జిల్లా విషయం చెబుతాను. ఇక్కడ **Middle Schools, High Schools** చాలా తక్కువ. నర్సాపూర్, గజవేల్ వంటి తాలూకా కేంద్రాలలో **High schools** లేవు. బాలికల హైస్కూళ్ళు అసలు లేనేలేవు. మూడు మిడిల్ స్కూళ్ళు మాత్రం ఉన్నాయి. నిర్బంధ విద్యాబోధన కొన్నిచోట్ల ప్రవేశపెట్టారు. దీనిని గురించి కాగితాలపైన మాత్రం గొప్పగా వ్రాసుకోవడం జరుగుతోంది. కానీ

వాస్తవంగా ప్రయోజనం మాత్రం కనిపించడంలేదు. మా జిల్లాలో నిర్బంధ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టిన 86 గ్రామాలు. నేను స్వయంగా కావాలని పరీక్ష చేశాను. వీటిలో ఏ 5, 6 స్కూళ్ళే సరిగా పనిచేస్తున్నాయి. తక్కిన వాటిలో ఉపాధ్యాయుడుంటే పిల్లలులేరు, పిల్లలుంటే టీచర్ కు తెలుగురాదు. నిర్బంధ విద్యావిధానం అమలుపర్చిన స్కూళ్ళస్థితి ఈవిధంగా ఉంది. కనుక ప్రభుత్వం ఈ విద్యావిషయంలో శ్రద్ధచూపి, విద్యాభివృద్ధికి తగు చర్యలు తీసు కోవలసిందిగా కోరుతున్నాను.

తెలంగాణాలోని డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు విషయంలో ఒక చిత్రం ఉంది. వీరు నెలకు 25 రోజులు tour చేస్తూఉండాలని, అందుకొరకు బండి, ఎడ్ల పోషణకోసం నెలకు రు. 25 లు భత్యం నిర్ణయించబడింది. కానీ ఏ Deputy Inspector of Schools వద్ద బండీ, ఎడ్లు ఉండవుకానీ, రు. 25 ల భత్యం ప్రతీనెలా తీసుకొంటారు. ఈ విషయం అధికార్లందరికీ తెలుసు. కాని వారిపై చర్య తీసుకోవడంలేదు. ఈ విధంగా అనేక విషయాలు ఉన్నాయి. వీటి విషయమై తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని గురించి గొడవలు జరిగినప్పుడు మన గౌరవమంత్రిగారు ఒక బిల్లును త్వరలోనే తీసుకొనిరాబోతున్నామని హామీ ఇచ్చినట్లు పత్రికలలో చూశాము. బడ్జెట్ సమావేశం పూర్తికావస్తోంది. కానీ అటువంటి Bill ఏదీ శాసనసభలో ప్రవేశపెట్టబడలేదు. కనుక ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవలసిందని కోరుతున్నాను.

నేను మాట్లాడుటకు అవకాశం ఇచ్చినందులకు అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

శ్రీ జి. రామస్వామిరెడ్డి (పెదనూరపాడు): అధ్యక్షా, ఈ Supplementary demand ను బలపరచే సందర్భంలో ప్రభుత్వ దృష్టికి రెండు మూడు విషయాలు తీసుకురాదలచుకున్నాను. వాటిలో ముఖ్యంగా నందికొండ ప్రాజెక్టు కుడి కాలవ గురించి, ఆయకట్టుగురించి, చెప్పవలసి ఉన్నది. ఆంధ్రలో ముఖ్యంగా, కృష్ణా, గుంటూరు జిల్లాలవారు, ఇటు నల్లగొండ జిల్లావారు, ఈ Project కు ఎంతో గర్వపడవలసి ఉన్నది. ఇది ఆంధ్ర దేశాన్నేగాక యావత్ భారతదేశాన్ని పోషించే ప్రాజెక్టు, దీని కుడికాలవ యొక్క capacity 24 వేల క్యూసెక్ లు ఉండాలని మొదటిలోనే ఖోస్లా కమిటీవారు, కున్వర్ సేన్ సిఫారసు చేశారు. కాని, తరువాత నాగార్జునసాగర్ బోర్డువారు, కేంద్రప్రభుత్వము వారు కలిసి 21 వెయ్యి క్యూసెక్ లు నీరు మాత్రమే సరిపోతుందని ఒక నిర్ణ

యానికి వచ్చారు. దాని ప్రకారంగానే ప్రజలు సంతోషించి, ఆ నీటి కొరకు ఎదురుచూస్తూ ఉన్నారు. కాని ఇటీవల ఆర్థిక మాంద్యమువల్ల నైతేనేమి, లేక Foreign Exchange ఇబ్బందులవల్ల నైతేనేమి కేంద్ర ప్రభుత్వము వారు దీని ఖర్చులో కొంత కోత పెట్టారు. కనీసం ఆ 21 వెయ్యి క్యూసెక్‌ల నీరుకు అవకాశం లేకుండా, కేవలం 11 వేల క్యూసెక్‌ల నీరుకు మాత్రమే పని ప్రారంభించినట్లు తెలుస్తున్నది. ఈ విషయాన్ని గౌహతి కాంగ్రెస్ bulletin లో ప్రచురించినట్లు తెలుస్తున్నది. ఇదే నిజమైతే, ఆ ఆయకట్టు క్రింద ఎంతో లాభం చేకూరుతుందని ఆశించిన రైతాంగమంతా ఈ నాడు నిరాశ, నిస్పృహకు లోనవుతారు. ప్రభుత్వము రైతులయొక్క ప్రయోజనాలకు చేసినట్లు లేదనేభావన ప్రజలలో ఉత్పన్నమవుతుంది. ఇటీవలనే నేను, వెంకటకృష్ణయ్యగారిని కలుసుకున్నాను. దీనియొక్క వివరాలను వారిని అడిగాను. వారు చెప్పినవి నాకు అంతగా సరిపడలేదు. కారణం ఏమంటే. ఈ రెండవ plan కొరకు కేంద్ర ప్రభుత్వాన్ని 30 కోట్ల రూపాయలు కోరితే, Foreign Exchange మూలకంగానేమి, ఆర్థిక మాంద్యము వల్లనేమి, వారు మనకు, సుమారు 25 కోట్ల రూపాయలను మాత్రమే ఇవ్వడానికి నిశ్చయించుకొన్నట్లు తెలిసింది. కాబట్టి 21 వెయ్యి క్యూసెక్‌ల నీరుకు బదులు. కనీసం 15 వేల క్యూసెక్‌ల నీరు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అయితే ప్రస్తుతానికి మాత్రం 11 వేల క్యూసెక్‌ల నీరు మాత్రమే వస్తుందని, దీనికి cement తో lining చేసినపిదప, అనుకున్న ప్రకారం 15 వేల క్యూసెక్‌ల నీరు ప్రవహించే శక్తి ఉంటుందని చెప్పారు. ఈ పెద్ద Project పైన రైతాంగం ఎంతో ఆశపెట్టుకున్నారు కాబట్టి, ఈ ఆరంభదశలోనే, యావత్తు రైతులకు, సంపూర్ణంగా ఉపయోగపడేటట్లు 21 వేల క్యూసెక్‌ల నీరు, ప్రవహించే శక్తిని, చేకూర్చాలని, ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. ఈ నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిఅయిన తరువాత, దీనిమీద ఖర్చుపెట్టిన మొత్తానికి సుమారు 2½% కంటే, ఎక్కువ వడ్డీ గిట్టుబాటుకాదనే విషయం మనకందరికి తెలిసిందే. కాని ఇంతకంటే, బ్రహ్మాండం అయినటువంటిది, అధిక లాభాన్ని, అధిక ఉత్పత్తిని ఇచ్చేది, పులిచింతల ప్రాజెక్టు మనముందు ఒకటి ఉన్నది. ఇది కేవలం మాగాణికొరకే కాక, సర్వార్థసాధకమైన ప్రాజక్టుగా తయారవుతుంది. ఎంతో విద్యుచ్ఛక్తిని తెచ్చుకోవచ్చు. ఎంతో లాభాన్ని పొందవచ్చు. నూటికి, దాదాపు 6% వడ్డీని గిట్టుబాటు చేసే అవకాశం ఉన్నది. పూర్తిగా సాగుబడి అయినతరువాత, విద్యుచ్ఛక్తి వచ్చినతరువాత దాదాపు 11% కూడ మనకు గిట్టుబాటు అవుతుందని, కొంతమంది పెద్దలు చెబుతూ ఉన్నారు. కాబట్టి దానివిషయంలో, సత్వరం శ్రద్ధవహించి ఈ రెండవ Plan లో కాకపోయినా,

మూడవ Plan లో అయినా సరే, ఈ Project నిర్మాణానికి కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడితెచ్చి సాధిస్తే, రైతాంగం ఎంతో సంతోషిస్తారని మనవి చేస్తున్నాను. మన ఆర్థికమంత్రిగారు కేంద్రానికి వెళ్ళుతున్నారు. కాబట్టి ఈ విషయం గుర్తుంచుకొని మనం ఈ Project ను సంపాదించుకొనేలాగ చేస్తారని ఆశిస్తున్నాను. విశాలాంధ్ర రాకపూర్వం మా ప్రాంతాలలో అనేక గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వడానికి ప్రభుత్వము ఒక పథకాన్ని వేసింది. ఆంధ్ర తెలంగాణాలు ఏకమైన తరువాత, తెలంగాణాజిల్లాలు వెనుకబడి ఉన్నవి కాబట్టి. ఆంధ్రప్రాంతం నుంచి, కొన్నికొన్ని విద్యుచ్ఛక్తి సామానులు తెచ్చి, ఇక్కడ తెలంగాణాలో ఉపయోగించారు. ఇది చాల సంతోషము అందరము కలిసి పోయినతరువాత ఒకరి కొకరు, సుహృద్భావంతో సాయపడుతూ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిచేసుకోవాలి. కాని కొందరు తెలంగాణా సభ్యులు, ఇక్కడ చాలా అన్యాయం జరుగుతున్నదని చెప్పడం భావ్యం కాదు.

Ongole Sub-station లో దాదాపు 145 మైళ్ళు, conductor wire ఉన్నది. ఆ wire ను, nuts, bolts poles ఇవన్నీ గుణదల sub-station నుంచి తెలంగాణా ప్రాంతానికి తరలించారు. అయినప్పటికినీ మేము దీనినిగురించి, విచారించడం లేదు. ఎందుకంటే, ప్రభుత్వము అన్ని ప్రాంతాలను, సమాన భావంతో అభివృద్ధి చెయ్యవలసి ఉంటుందని నా యొక్క ఆశయము.

ఇప్పుడు ఈ పంచవర్ష ప్రణాళికలో Co-operative Farming of Agriculture అని, కేంద్రంనుంచి మన నాయకులందరూ చెబుతున్నారు. వీటి ద్వారా అధికోత్పత్తిని సాధించుకొంటే సంతోషమే. కాని ఇది ఎంతవరకు practical గా సాధ్యపడుతుంది అనేది, మనం ఆలోచించవలసిన విషయము. ఉదాహరణకు, ఈ నాడు ఎన్నో Field Labour Co-operative Societies ఉన్నాయి. నా ప్రాంతానికి సంబంధించినంతవరకు, కృష్ణానది ప్రాంతంలో దాదాపు 20, 30 Labour Societies ఉన్నాయి. అక్కడ వారు సహకార వ్యవసాయం చేసుకుంటున్నారు. అయితే అనుభవపూర్వకంగా తేలింది ఏమంటే, అంతకు పూర్వం అచ్చం రైతాంగం వ్యవసాయం చేసిన రోజులలో ఆ లంకలో ఎంతో ఆహారోత్పత్తి చేశారు. ఇప్పుడు ఈ సహకార వ్యవసాయ క్షేత్రాలు పెట్టిన తరువాత, సరిగా వ్యవసాయం చెయ్యడంలేదు. ఉత్పత్తి తగ్గిపోయి నట్లుగా ఉదాహరణలు ఉన్నాయి. కాబట్టి ముందు వీటిని ప్రయోగాత్మకంగా బంజరు భూములు, అడవులు, ఇటువంటి వాటితో ప్రారంభించి అక్కడ success అయినతరువాతనే దేశవ్యాప్తంగా పెట్టడానికి చూడాలి. నిర్బంధంగా కాకుండా ప్రజల అనుమతితో ముందు ప్రయోగాత్మకంగా ఏర్పాటుచేసి, అవి

ఫలించిననాడు మనం ఒక శాసనంద్వారా వాటిని చేసుకోవచ్చు. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వము, అనాలోచితంగా త్వరపడి, ఇటువంటి సహకార క్షేత్రాలకు పూనుకోవడం మంచిదికాదేమో అని నా ఉద్దేశ్యము.

మంగళగిరి, అమరావతి ఈ రెండు మహా పుణ్యక్షేత్రాలు, వీటికి సంబంధించి, కృష్ణానది ఏటి ఒడ్డున ఇప్పుడు flood banks ప్రారంభించారు. దాదాపు రెండు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి చేశారు. ఈ విషయంలో నేను చెప్పేది ఏమంటే, దానిమీద ఒక రోడ్డువేస్తే ఈ రెండు పుణ్యక్షేత్రాలకు అటు సరాసరి బెజవాడనుంచి అమరావతికి, ఇటు సత్తెనపల్లి - నాగార్జున సాగరం ప్రాజెక్టుకు వచ్చే పోయే ప్రజలకు తక్కువ దూరంలో, తక్కువ వ్యయంతో, రోడ్డువేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అదికూడ ఆలోచించాలని ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను.

గ్రామాలలో ఎంత ఉత్పత్తిని సాధించినా, ఈ మధ్యదళారులద్వారా ఈనాడు ధరలు అనేకంగా పెరిగిపోవడమేగాని, బస్తీవాసులకు సరియైన ధరలు గిట్టుబాటు కావడంలేదు. కాబట్టి పల్లెలోకూడ Consumers Co-operative societies పెట్టి ఈ వినిమయ దారులకు తగిన ధరలు లభించేటట్లు చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం-రిజర్వుడు) : అధ్యక్షా, ఈ డిమాండును హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు తమద్వారా పూజ్యులైన గోపాలరెడ్డిగారికి మనవిచేస్తున్నాను. గోపాలరెడ్డిగారు మన అందరితో కలసి మెలసి నాలుగేండ్లుగా వున్నారు. కాని ఆంధ్రదేశంలో ప్రతి పేదరైతు దగ్గర నుంచి డబ్బు తీసుకొచ్చి ప్రోగుచేయడమే కాని యీ బీద ప్రజానీకానికి చాల తక్కువగా ఖర్చుపెట్టుచున్నారని మన ఆంధ్రదేశంలో వారు నిందపడ్డారని చెప్పకతప్పదు. డబ్బు కూడబెట్టడమే కాని బీదలనిమిత్తం ఖర్చుపెట్టడములేదని వారికి ఒక నిందవున్నది అని తమద్వారా చెప్పకతప్పదు. ప్రతి జిల్లాలోను ఈ N. G. Os. గోల చాల ఎక్కువగా వున్నది కాబట్టి వారికి 12 రూపాయల వరకైనా హెచ్చించడానికి, వారుండేటపుడే తగిన సూచనలు మన ముఖ్య మంత్రిగారికి యిచ్చివెళ్ళుతారని ఆశిస్తున్నాను. మా శ్రీకాకుళం జిల్లాలో జిల్లాకోర్టు వారే ప్రారంభించారు. అది ఇంతవరకు పనిచేయడములేదు. ఈ కోర్టు లేకుండడమువల్ల చాల ఇబ్బందులకు గురిఔచున్నాము. కనుక ఆ కోర్టును వెంటనే అక్కడపెట్టి మాకు తగినటువంటి సౌకర్యాలు కలుగజేస్తారని ప్రార్థిస్తున్నాను. అది కాకుండా శ్రీకాకుళం ట్రావలర్సు బంగళా మునిసిపాలిటీ క్రింద ఉన్నది. ఎవరో కొంతమందికి మాత్రమే ఆ బంగళా ఇస్తున్నారు. కాబట్టి

ప్రభుత్వంవారు రహదారి బంగళాను ఇంకొకదానిని ఏర్పాటుచేసి తగిన సదుపాయాలు కలుగజేస్తారని ప్రార్థిస్తున్నాను. ఇపుడు వ్యవసాయదారులకు ఎక్కువ loans ను యిప్పించే ఏర్పాటులు చేయాలి. ఇపుడు వడ్డీ 4½% ఉన్నది. దానిని 3% కు తగ్గించి రైతులకు హెచ్చుగా loans అందజేస్తారని ప్రార్థిస్తున్నాను. ఇక High Ways Department లో రోడ్డు గాంగుకూలీలు రోడ్లను మరమ్మతు చేయడానికి చాల కష్టపడుతున్నారు వారు ఉదయము 7 గంటలనుంచి సాయంకాలము 4 గంటలవరకూ రహదారి సౌకర్యాలు కలుగజేస్తున్నారు. వారికి 30 రూపాయలు జీతమున్నది. వారికి రోజుకు 2 రూపాయలైనా కూలి ఉండేటట్లుగా నెలకు 60 రూపాయలు యివ్వడానికి ప్రయత్నం చెయ్యాలి. ఇకపోతే హరిజన welfare department మా జిల్లాకు సంబంధించినంతవరకూ యీ రెండు సంవత్సరాలలో ఏమి చేయిలేదు అని తమ ద్వారా ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను. ఇపుడు హరిజన welfare department జిల్లా level లో ఉండకూడదని నా అభిప్రాయము. ఎందుకంటే హరిజన welfare officer వల్ల ఏ పని జరుగడము లేదు. హరిజనులు ప్రతి గ్రామములో ఉన్నారు. కాబట్టి యీ పని రెవెన్యూ ఆఫీసర్లకే అప్పజెప్పితే బాగుంటుంది. ఈ రివెన్యూ ఇన్స్పెక్టర్లు గ్రామ గ్రామాలకు తిరుగుతూ ఉంటారు. కాబట్టి హరిజన నివేశన స్థలాల విషయంలో కాని, బంజరుభూముల విషయంలో కానివారు శ్రద్ధవహించి పనిచేయడానికి వీలుంటుంది. కనుక ఆ పని రెవెన్యూ అధికారులకే అప్పజెప్పడము చాల ముఖ్యమైన విషయమని తమద్వారా ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. ఇక పోలీసు డిపార్టుమెంటులో లంచగొండితనము దినదినానికి పెరిగిపోతున్నది. ఎందుకంటే ప్రొహిబిషన్‌ను అమలుచేయడానికి బదులు ఈ పోలీసులు ప్రతి గ్రామములోను illicit distillation ఎక్కువ చేయిస్తున్నారు. వారే ఉత్పత్తిదారులు ఔతున్నారు. పోలీసు సూపరింటెండెంటుకు నెలకు కనీసము 2000 రూపాయలు మామూలు ఉన్నది. డిప్యూటీ సూపరింటెండెంటుకు 4,000 రూపాయలు మామూలున్నది. సబ్ఇన్స్పెక్టరుకు వేయిరూపాయలు ఉంటుంది. బస్సులో వెళ్ళుతూవుంటే దానిలో సారాయి ఉన్నది. అందులో Head Constable, S. I. కూడా ఉన్నారు. "ఏమిటయ్యా మీ సమక్షములోనే యీ విధంగా జరుగుతోందంటే 'ఏమిచేసేదయ్యా! ఇది కాంగ్రెస్ ప్రభుత్వము కదండి!' అని చెప్పారు. పార్వతీపురంలో ఉన్నటువంటి Dy. S. P. మద్రాస్ వారు. అరవవాండ్లు ఉండవద్దని నేను చెప్పడంలేదు. ప్రతి గ్రామంలోను కూడా కాఫీ హోటళ్లు పెట్టి డబ్బంతా దోచుకొంటున్నారు. అలాంటి డివై. యస్. పి. లు మన ఆంధ్రలో లేరా లేక తెలంగాణాలో లేరా. ఈ పార్వతీపురం డివై. యస్. పి. పోలీసు కాన్‌స్టేబిల్స్‌ను బెదిరించి నా వాటా నాకి

మ్మని వాండ్ల దగ్గర 5 రూపాయల చొప్పున తీసుకొంటున్నాడు. కాబట్టి అటువంటి ఆఫీసర్లను వెంటనే వారి దేశానికి వారిని పంపడమో లేక వారిని ఈ సెక్రెటేరియట్ లో పడవేయడమో జరిగితే బాగుంటుంది దీనిని త్వరగాచేస్తారని నా ప్రార్థన. ఇపుడు ఈ భూసంస్కరణల విషయంలో కొంతమంది మాట్లాడారు. సంజీవరెడ్డిగారి ప్రభుత్వము వచ్చినప్పటినుంచి వారి విషయంలో ఎక్కువగా కృషిచేస్తున్నారు. ప్రభుత్వము ఇపుడు అమలుపరుస్తున్న భూసంస్కరణలు కాంగ్రెస్ సభ్యులు, ఇతర సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదిస్తారనే నా నమ్మకము. ఎందుకంటే ఒకరిని బైరాగిగా చేయకుండా ఇంకొకరిని నష్టపరచకుండా ఉండేటటువంటి బిల్లును పూజ్యులైన రివెన్యూ మంత్రిగారు తీసుకొస్తున్నారు. దీనిని అందరుసభ్యులు ఆమోదించి బీదప్రజానీకానికి యీ భూసంస్కరణల ఫలితాలు అందేటట్లు చేస్తారని ప్రార్థిస్తున్నాను. ఇపుడు ఈ stamp duty ని ఎక్కువచేయడము విషయం అయ్యపురెడ్డిగారు చెప్పారు నిజమే. ప్రతి రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులోను పోలీసు డిపార్టుమెంటులోకంటే ఎక్కువ corruption జరుగుచున్నది అని చెప్పకతప్పదు. ఇక ఈ C. I. D. పోలీసులు ఉన్నారంటే అసెంబ్లీ భవనము చుట్టు తిరుగుతూ M. L. A లు ఎటు వెళ్ళిపోతారోనని చూడడము తప్పితే వారేమీ చేయడములేదు. ఈ C.I.D. లు Registration Offices లో జరిగే curruption ను గురించి విచారిస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుచున్నాను. తర్వాత ఈ stamp duty విషయంలో 10 వేల రూపాయలభూమి కొంటే వేయి రూపాయలకే వ్రాస్తున్నారు. ఇది ప్రభుత్వానికి చాల నష్టము. అలాకాకుండా 10 వేలకు కొంటే 10 వేల stamp నే కొనేటట్లు ప్రభుత్వము చూడాలి. దీనిని C. I. D. వారి పరిశీలనకు ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. ఇక పూజ్యులు గోపాలరెడ్డిగారు మనందరినీ విడిచి కేంద్రప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల మంత్రిగా వెళ్ళుచున్నారు. అందుకు తమద్వారా మా ధన్యవాదాలు వారికి తెలియజేస్తున్నాను. మమ్ములను అందరినీ మరచిపోకుండా ఒక ఆరుమాసాలకు కాని సంవత్సరానికి కాని ఆంధ్రదేశానికి వచ్చి ఇక్కడ ప్రజలు ఏలాగున్నది, పరిపాలన ఏలాగున్నది చూచి, మా అందరినీ ఒక మంచిభావముతో చూస్తారని వారికి తమద్వారా నా అభివందనలు తెలుపుతూ విరమించుకుంటున్నాను.

*శ్రీ వై. చన్నయ్య (రేపల్లె): అధ్యక్షా, నేను నెల రోజులనుంచి మాట్లాడవలెనని అనేకసార్లు ప్రయత్నం చేస్తూవచ్చాను. సప్లిమెంటరీ గ్రాంట్సు విషయంలో నాకీ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులు వారికి ధన్యవాదాలర్పిస్తున్నాను. గుంటూరు జిల్లాలో మెట్టప్రాంతాలలోని ప్రజల బాధలు

కొన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. పర్చూరు ఫిర్కాలో పర్చూరు - పెదనంది పాడు ఛానల్ స్కీమును ప్రభుత్వంవారు 1951 వ సంవత్సరంలోనే నిర్ణయించారు. దీనివల్ల 27 వేల ఎకరాలు మాగాణిగా పనికి వస్తుందని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల ఆహారోత్పత్తితోబాటు పర్చూరు ఫిర్కాలోని ప్రజలు మంచి నీటికై పడు బాధలుకూడా తగ్గుతాయి, అక్కడ మంచినీటికై పడు బాధలు మంత్రులకు కూడా తెలియును. నేనీమధ్య కొన్ని కారణాలవల్ల కుమ్మరు పర్యటనకు వెళ్ళాను. ఒకే చెరువులో పశువులు, మనుష్యులు నీరు త్రాగవలసి యున్నది. మే నెల వచ్చేనాటికాచెరువులో నీళ్ళు ఉంటాయో లేదో తెలియకుండా ఉన్నది, ప్రజలు ఆ నీరు ఎట్లా త్రాగుతున్నారో నాకు అర్థంకావడం లేదు. ఆహారం ఏదోవిధంగా దొరికినా మంచినీళ్లు మాత్రం దొరకడం లేదు, పెదనంది పాడు ఛానల్ స్కీము తొంగరలో తీసుకుని ఆర్థిక మంత్రిగారు ఆ ప్రాంతంలో ఆహారోత్పత్తి జరగడానికేకాక మంచినీటి కరువు నివారణ చేయిస్తారని ఆశిస్తున్నాను. రేపల్లెతాలూకా వెనుకబడ్డ తాలూకా, అక్కడ ఉన్నరోడ్ల పరిస్థితిచాలా అధ్వాన్నంగా ఉన్నది, ఇదేమిటని అడిగే ప్రజలకేమని సమాధానం చెప్పాలో తెలియడంలేదు. ఉప్పుగూండూరునుంచి రేపల్లె వచ్చేరోడ్డు ఉన్నది. రేపల్లె రావాలంటే ఒకటే రోడ్డు తుమ్మలరోడ్డు. దీనిని వెంటనే బాగుచేయించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. అనేకసార్లు పిటిషన్లు పెట్టినారు. మంత్రులకు చెప్పినారు. ఈ విషయం దృష్టిలోనికి తీసుకోవాలని కోరుతున్నాను. మాది చివరి తాలూకా, అక్కడ మాకు మురుగునీటి సమస్య ఉన్నది. వేసినపంటలు, మునిగి పోతుంటాయి. ఈ మురుగునీటి సమస్య పరిష్కారానికి రేపల్లె, భట్టిప్రోలు డ్రయినేజి స్కీములను తీసుకోవాలని కోరుతున్నాను. రోడ్ల విషయంలో డబ్బు కేటాయించినపుడు మాగాణి ప్రాంతాలలో రోడ్లకై ఎక్కువ కేటాయించాలని కోరుతున్నాను. నాకీఅవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి మరొక పర్యాయం ధన్యవాదాలర్పిస్తున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణరాజు: అధ్యక్షా, ఈ సప్లిమెంటరీ డిమాండులను ఎందుకు ప్రవేశపెట్టవలసివచ్చిందో, అదనంగా డబ్బు మంజూరు చేయవలసి వచ్చిన అవసరం ఏమిటో నాకు తెలియడంలేదు. పరిపాలనలో మందగొడితనం ఉన్నదని, ఏ స్కీములు సక్రమంగా పనిచేయడం లేదని శాసన సభ్యులు విమర్శన చేస్తున్న సందర్భంలో అదనంగా డబ్బు ఎందుకు ఖర్చుపెట్టవలసివచ్చినదో నాకు తెలియడంలేదు. ఉదాహరణలు చాలా చెప్పవచ్చును. శ్రీకాకుళంజిల్లాలో మేము కలెక్టరు పెద్దఅధికారి అనే భావంతో ఆయన దృష్టికి అన్ని సమస్యలను తీసుకువస్తుంటాము. చీపురుపల్లి తాలూకాలో ఫెర్రో

ఎల్. ఐ. ఎన్. కార్పొరేషన్ ద్వారా పెద్దగనులత్రవ్వకం పరిశ్రమ వృద్ధిఅయినది. దానికి సంబంధించి 10, 12 వేలమంది కార్మికులున్నారు. 8, 10 మాసాల నుంచి పనిలోనుంచి తొలగించబడినవారు చాలా ఉద్రేకపూరితులుగా ఉన్నారు. అట్టివారిని శాంతపరచి, ఒక త్రోవలో పెట్టి, జిల్లా అధికారి కాబట్టి కలెక్టరు గారి పరిష్కారానికి ఒప్పుకోవాలని చెబుతూ వచ్చాము. వారందరిని పిలిచి సంప్రదింపులు జరిపి ఏదో పరిష్కారం చెప్పారు. వారు చెప్పినదానికి మేము ఒప్పుకున్నాము. మానేజిమెంటువారు మాత్రం ఒప్పుకోలేదు. అధమపక్షం ఈ విషయాన్ని మంత్రుల దృష్టిలోనికి తీసుకురావాలని చెప్పాము. తీసుకు వచ్చారో లేదో తెలియదు. కలెక్టరు ఈ విషయమై ఒక అభిప్రాయాన్ని ఇచ్చారా, లేదా అని ఒక ప్రశ్నరూపంగా అడుగుదామని అనుకుంటే తమరు అవసరంలేదనిఉపేక్షించారు. స్వయంగాఆర్థికమంత్రిగారితోను ముఖ్యమంత్రిగారి తోను చెప్పాము. తమ సమక్షంలోనే డిసెంబరు 2 నుంచి 6 వరకు పర్యటన చేసి విషయాలు కనుక్కొని పరిష్కారం చేస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ విధంగానే 2 నుంచి 6 వరకు శ్రీకాకుళం జిల్లాలో వారు పర్యటన చేశారు. మొదట చీపురుపల్లి తాలూకాలో ప్రవేశించి ట్రంక్ రోడ్డుద్వారా వెళ్ళి ఇచ్ఛాపురం, పలాసా చూచుకుని తిరిగి చీపురుపల్లివచ్చి విశాఖపట్టణం వెళ్ళారు. అనేక అర్జీలను ముఖ్యమంత్రిగారికి ఇచ్చాము. వారు వాటిని వెంటనే కలెక్టరు గారికి ఇచ్చారు. నేను నా సోదరుడు కొత్తపల్లి పున్నయ్య, సత్యనారాయణ గార్లు తాలూకాలోని ఇతరపెద్దలుకలిసి Famine Relief Committee ఏర్పాటు చేసుకుని కలెక్టరుగారితో చెప్పాము. మా ఉద్యోగస్థుల రిపోర్టులు నమ్ముతాము కాని మిగతావి నమ్మము అని అన్నారు. మేము చెప్పినది నమ్మవద్దు, మాతో కలిసిరండి, తాలూకా అంతా తిరుగుదాము, విశాఖపట్నంనుంచి రైలులో ప్రోగ్రాం వేసుకుని కారులో వెళ్ళడంవల్ల ముఖ్యమంత్రిగారు శ్రీకాకుళం జిల్లా సరిగా చూడలేదు, మీరువచ్చి చూచి యథార్థపరిస్థితి ప్రభుత్వానికి తెలియజేస్తే తెలుస్తుంది అని చెప్పాము. మీరే పర్యటన చేసి రిపోర్టు ఇవ్వండి అని అన్నారు. ముగ్గురు శాసన సభ్యులమూ గ్రామపెద్దలమూ ఫిబ్రవరి 9 వ తేదీన పర్యటన చేసి పోయిన పంటలను గురించి samples తీసుకుని రిపోర్టులు తయారుచేసి కలెక్టరు గారికి 16 వ తేదీన ఇచ్చాము. ఇప్పటికీ అది ఏమైనదో తెలియదు. సోదరుడు కొత్తపల్లి పున్నయ్యగారు రివెన్యూ మంత్రి కళా వెంకటరావుగారికి తెలియచేసినారు. నేనుకూడా తెలియజేశాను. ప్రభుత్వం నుంచి జవాబులేదు. ఇంతవరకు తెలియజేయడము లేదంటే ప్రభుత్వము ఎటువంటి విధానం అనుసరిస్తున్నదో, ఎంత ఉపేక్షాభావం వహిస్తున్నదో అధ్యక్షులవారే తీర్మానించవలసి ఉంటుంది. ఇట్టి సందర్భంలో అదనంగా డబ్బు

కావాలని ఇపుడు అడుగుతున్నారంటే ఉపేక్షకు, నిర్లక్ష్యభావానికి అదనంగా డబ్బు ఖర్చు చేయవలసివస్తున్నదని అనుకోవలసి ఉన్నది. పోలీసు శాఖ విషయం తీసుకుని చూద్దాము. చీపురుపల్లి తాలూకాలో గత సంవత్సరం ఈ సంవత్సరం నాలుగు హత్యలు జరిగాయి. ఒక్కటికూడా పత్తాతీసినట్లు (trace out) కనిపించదు. పోలీసుబలగం, C. I. D. పోలీసులు ఏమిచేస్తున్నారో తెలియదు, ప్రభుత్వం ఉద్యోగులను అదుపులో ఉంచలేనిస్థితికి వస్తున్నది. రాజకీయ పార్టీలు అధికారం కోసం తాపత్రయ పడుతుంటే పరిపాలనా సిబ్బంది డబ్బుకోసం తాపత్రయపడుతున్నారు.

The political parties are for power and the administrative staff is for money. Now the administration is going on these two points. Unless the Government takes drastic action without minding the consequences, nothing will be done.

ఉద్యోగస్థుల అధికారం నానాటికి లావు అవుతున్నందున ప్రజలలో అసంతృప్తి పెరుగుతున్నదని మనవి చేస్తున్నాను.

ఇక ప్రాథమిక విద్యావిధానం గురించి ఆలోచిద్దాము. ఒక్కొక్క ఉపాధ్యాయునికి 25 మంది బాలబాలికల హాజరుండాలని క్రొత్తగా ఒక నిబంధన పెట్టారు. ఈ విధంగా 25 మంది ఉంటేనే ఆ యుపాధ్యాయునికి ఉద్యోగ ముంటుంది. లేనట్లయితే అతనికి ఉద్యోగ ముండదు. ఇది ప్రాథమిక విధానం యొక్క ఫలితం. యీ లోప మెవరిదనేది గుర్తించాలి. ఉపాధ్యాయుల నిర్లక్ష్యమా, తలిదండ్రుల నిర్లక్ష్యమా, లేక వారి ఆర్థిక దుస్థితివల్ల కొన్ని పాఠశాలలు మూతపడుతున్నవా అను ప్రశ్నలకు ప్రభుత్వం సమాధాన మివ్వవలసి ఉన్నది. గ్రామప్రాంతాల్లో చాలమంది వ్యవసాయంపై ఆధారపడినవారు. వారి బిడ్డలు వారితోసహా పొలములలో ఏదో ఒకపని చేస్తేనే తప్ప జీవయాత్ర వెళ్ళబుచ్చలేని ప్రజలు పల్లెప్రాంతంలో అధికం. అట్టి స్థితిగతులవల్ల చాలమంది తమ పిల్లలను పాఠశాలలకు పంపలేకున్నారు. ఎంత చిన్న వయస్సులో ఉన్న పిల్లలయినా యే పశువు కాపరులగానో ఉండడం తటస్థిస్తున్నది. పాఠశాలలకు తగినంతమంది బాలబాలికలు హాజరవడం లేదంటే అది ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్లకాదు. లేక తలిదండ్రుల నిర్లక్ష్యతవల్లకూడా కాదు. మన ఆర్థిక పరిస్థితులే ఇందుకు కారణం. ఇదివరలో ఆంధ్రప్రభుత్వం 10 రూ. ల లోపు శిస్తును మాఫీ చేస్తామన్నారు. తరువాత మానుకున్నారు. ఇందుకుతోడు ఆయేటి కాయేడు భూశిస్తు పెంచడమే జరుగుతున్నది. రైతు పన్ను భారంతో క్రుంగిపోతున్నాడు. ఇట్టి స్థితిగతులలో కూలీలను పెట్టుకుని పనిచేయించుకోలేక తన పిల్లలకే ఆ పనులు అప్పగించుచుండడంవల్ల వారు పాఠశాలలకు రాలేకపో

తున్నారు. బాలబాలికలకు విద్య అత్యవసరమని ప్రభుత్వము భావించేయెడల వారి తలిదండ్రులకు ఏదయినా సహాయంచేస్తే మంచిది. అటువంటి ఏర్పాటు ఏదయినా ఉంటే యీ అదనపు పద్దులను ఆమోదించుటకు అభ్యంతర ముండదు.

ప్లానింగు ఖర్చు నిమిత్తమై 70 లక్షల రూపాయలు కావలెనని కోరి నారు. ఏ ఏ ప్రాంతాలలో స్కీములు అమలుపరచుటకు యీ డబ్బు వినియో గిస్తున్నదీ తెలియలేదు. శ్రీకాకుళం జిల్లాలోని మా చీపురుపల్లి తాలూకా ఎంతో వెనుకబడి ఉన్నదను విషయం అందరకు తెలిసినదే. ఈ విషయం ప్రతిపక్ష సభ్యుడనయిన నేను ఒకడినే చెప్పుటలేదు. తాలూకాలోని పెద్ద లందరూ చెబుతున్నారు. కాంగ్రెసు పార్టీకి చెందిన సభ్యులందరూ కూడ ఆ మాటే చెబుతున్నారు. అప్పటికి కూడ ప్రభుత్వం ఆ తాలూకాలోని ప్రజల బాధలను నివారించుటకు ఎట్టి ప్రయత్నం చేయడంలేదు. పంటలు పోవడమే కాకుండా కూలీలకు కూడ పని దొరకడం లేదు. ఏదో దైవకృపవల్ల మా తాలూకాలో మాంగనీసు గనులున్నాయి. అయితే వాటినికూడ యీ మధ్యన మూసివేశారు. తత్ఫలితంగా 10, 12 వేలమంది కూలీలకు వృత్తిలేకుండా పోయింది. ఇట్టి పరిస్థితులలో కరువు కాటకాలతో బాధపడుతున్న పేదప్రజలకు సహాయపడమని ప్రభుత్వాన్ని ఎన్నో పర్యాయాలు అర్థించడం జరిగింది. ఏమయినప్పటికి ఫలితం శూన్యం. వర్షాలు పడలేదు కనుక రెమిషను లిమ్మన్న ప్పటికి మా మొరాలకించేవారు లేరు. అంతేకాకుండా ఎస్టేటు విలేజెస్‌లో గత 7, 8 సంవత్సరాల బకాయిలు కూడ వసూలు చేస్తున్నారు. ఈనాడు పేద రైతాంగం పడుతున్న బాధలను గురించి కలెక్టరుగారికి మేము చెప్పుకున్నాము. ఐనప్పటికి ఫలితం శూన్యం. బ్రిటిషు పరిపాలన కాలంలో ఐ. సి. ఎస్. ఆఫీసర్లు సెక్రటరీ ఆఫ్ స్టేటుయొక్క ముద్దు బిడ్డలుగా ఉండేవారు. ఐతే యీనాడున్న జిల్లా అధికారులు ఎవరి ముద్దు బిడ్డలో తెలియడంలేదు.

గౌరవనీయులైన ఆర్థిక మంత్రిగారు కేంద్రప్రభుత్వ మంత్రిగా వెడు తున్నందుకు వారిని అభినందిస్తున్నాను. వారియొక్క ఉదార స్వభావం, కలుపుకోలుతనం మమ్ములను వారి సన్నిహితులను చేస్తుంది. వారికి ఉన్నత పదవి లభించిన ఈ సమయంలో వారిని హృదయపూర్వకంగా అభినంది స్తున్నాను.

*శ్రీ టి. బాలయ్య, (గుంటూరు) : అధ్యక్షా, యీ రోజున సప్లిమెంటరీ డిమాండ్సుమీద మాట్లాడుటకు నాకు అవకాశమిచ్చినందులకు అధ్యక్షులకు నా

కృతజ్ఞత తెలుపుతున్నాను. ముఖ్యంగా ఆర్థికమంత్రిగారు మమ్మోలనువదలిపెట్టి అంబరవీధిని వెడుతున్నారు.

( ఇంటరప్షన్—రైలులో... ) అంటే మధ్యమార్గాన్ని వెడుతున్నారన్నమాట. అటు విమానయానం చేయడంలేదు. ఇటు కాలిబాటన పోవడం లేదు. వారు కేంద్రప్రభుత్వంలో ఉన్నందువల్ల మనకెక్కువలాభ ముంటుంది. వారు వేసిన పన్నులవిషయంలో మొట్టమొదట ఇచ్చిన అంచనాలు తక్కువగా ఉన్నప్పటికి రివైజ్డు ఎస్టిమేట్సు ప్రకారం అనుకున్నదానికన్న ఎక్కువ ఆదాయం వస్తుందని మనకందరకు తెలుసును. ఈ విధంగా మనరాష్ట్రానికి వారు మిగులు బడ్జటును తయారుచేయగలిగినందుకు వారిని అభినందిస్తున్నాను. ఈ సందర్భంలో వారిని ఒక్క కోరిక కోరుతున్నాను. యన్.జి.ఓ.లు ఇతర చిన్నచిన్న ఉద్యోగులు జీతాలు చాలక ఎంతో బాధపడుతున్నారు. ఇప్పుడు బడ్జటులో మిగులున్నది కనుక యీ యన్.జి.ఓ.ల జీతాలు పెంచవలెనని వారి అభిమానాన్ని చూరగొనవలెనని కోరుతున్నాను. ఒక్క సేల్సు టాక్సు మూలముననే యీ ఏడు రెండుమూడు కోట్ల రూపాయలు అదనంగా వచ్చిందని తెలుస్తున్నది. రాష్ట్రమంతటా నిర్బంధ ఉచిత ప్రాథమికవిద్య ఉండడం ఎంతయినా అవసరం. కనీసం మన రాష్ట్రంలోని మ్యునిసిపాలిటీలలో నయినా ఎనిమిదవ తరగతి వరకు నిర్బంధవిద్య గరపే సదుపాయం చేయించవలెనని ఆర్థికమంత్రిగారిని కోరుతున్నాను.

సేల్సుటాక్సు ఉద్యోగస్థుల జీతాలు చాలా తక్కువగా ఉన్నాయి. కొడుకు కష్టపడి పండిస్తే అల్లుడు ఫలహారాలు చేస్తాడను సామెతగా ఉంది. మన ప్రభుత్వోద్యోగుల విషయం. సేల్సుటాక్సు ఉద్యోగులు కోట్లకొలది ధనం వర్తకులవద్ద నుంచి వసూలు చేస్తున్నారు. అయితే వారి జీతాలు చాలా తక్కువగా ఉన్నవి. మంత్రిగారికి సేల్సుటాక్సు శాఖలో చాలా అనుభవముంది. వారు అన్ని విషయాలను పరిశీలించి ఆ ఉద్యోగులకు తగిన సదుపాయములు చేయగలరని ఆశిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : సేల్సుటాక్సు ఉద్యోగులు అల్లుళ్ళు అంటారా ?

**శ్రీ టి. బాలయ్య :** సేల్సుటాక్సు ఉద్యోగులు కొడుకులవంటివారు. మిగతా డిపార్టుమెంటువారు అల్లుళ్ళు. కొడుకులవంటి ఈ సేల్సుటాక్సు ఉద్యోగులు కష్టపడి ధనం సంపాదిస్తూంటే అల్లుళ్ళవంటి ఇతర డిపార్టుమెంటు ఉద్యోగులు దానిని అనుభవిస్తున్నారు. సేల్సుటాక్సు ఉద్యోగులకు ఎన్నో సౌకర్యాలు కలుగచేయాలి. సేల్సుటాక్సు వసూళ్ళలో evasion ఉన్నదంటున్నారు. ఇట్టి

దేదయినా ఉన్నట్లయితే అక్కడక్కడ టోలుగేట్సు పర్పాటు చేసినట్లయితే ఇది కొంతవరకు తగ్గుతుంది. కొన్నిచోట్ల టోలుగేట్సు పర్పాటుచేశారు.అయితే ఇంకా కొన్నిచోట్లకూడ పర్పాటు చేయమని నేను ఆర్థిక మంత్రిగారికి మనవి చేసుకున్నాను ఇంతేకాకుండా సేల్సుటాక్సు ఉద్యోగులకు జీపుకారులనుకూడ ఇచ్చినట్లయితే వారు ఇవేజనును చాలవరకు అరికట్ట కలుగుతారు.

ఒక్కొక్కజిల్లాలో సేల్సుటాక్సు అఫీసర్సుకు ప్రత్యేకంగా జీప్ కార్సును ఇవ్వకపోతే ఇవేజన్సు (evasions) పట్టుకొనుటకు ఇబ్బందిగా ఉంటున్నది. జీపుకారు ఉంటే ఎక్కువ తిరిగి అటువంటి కేసులు పట్టుకొనుటకు అవకాశ ముంటుంది. కాబట్టి తప్పక ఆ సదుపాయము కలుగచేయవలెనని మంత్రిగారిని కోరుతున్నాను. పి. డబ్ల్యి. డి. వారికి ఇంకా ఇతర డిపార్టుమెంట్సు వారికి "గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" అని చెప్పి చాలా కార్లు ఉన్నాయి. అవి ఎపుడూ తిరుగుతూ ఉంటాయి. పమి పనిచేస్తారో ఎవరికీ తెలియదు ప్రభుత్వ మునకు డబ్బు వసూలుచేసిపెట్టే సేల్సుటాక్సు డిపార్టుమెంటుకు అటువంటి సదుపాయములులేవు. మంత్రిగారు ఆలోచించి తప్పక ఆ సదుపాయం కలుగ చేస్తారని కోరుతున్నాను.

ఈ మధ్య రైస్ మిల్లు వర్తకులకు చాలా భారమైన సూచన ఒకటి ఎడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంటు చేసింది. అది పవిధంగా సానుకూలంచేయవలెనో తర్జన భర్జనలు జరిగాయి. ఆర్థిక మంత్రిగారు వర్తకులయొక్క కష్టసుఖాలు ఆలోచించి డిపార్టుమెంటు ఆఫీసర్సుతో మాట్లాడి అక్రమ పద్ధతిని వన్నువిధించే మార్గమును ధైర్యంగా తొలగించారు. వారికి వర్తకుల తరపున అభినందనలు తెలుపుతున్నాను.

రైస్ మిల్సువద్ద తవుడు కొనుక్కొని గొడ్లకొరకు అమ్ముకునే వర్తకులు 4 వేల మందివరకూ ఉన్నారు. వాళ్ళకు ఆదాయం తక్కువ వస్తుంది. వారికి పన్ను లేకుండా చేయవలెనని కోరినాము. దానికి ఇంతవరకు ఆర్డరు వేసినట్లు లేదు. ఆ విషయంలోకూడ మంత్రిగారు వెంటనే ఉత్తర్వులు ఇప్పించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ గోపాలరెడ్డిగారు ఉమ్మడిమద్రాసు రాష్ట్రంలోనుంచి మంత్రివర్గంలో ఉంటూ మనందరకూ చేదోడువాదోడుగా ఉండి ఎంతో సహాయం చేసినారు. ప విషయమునకైనా వారివద్దకు వెళ్ళినపుడు మొదట కొంచెం కష్టంగా మాట్లాడినప్పటికీ అటుతర్వాత వారు పునరాలోచించుకొని మనం చెప్పినదానికి సౌకర్యము చేస్తూ ఉండేవారు. అటువంటివారు ఆంధ్ర

ప్రదేశ్ నుంచి ఇంకా పెద్ద పదవికి వెళ్ళుట సంతోషమేకాని, మమ్ములను వదలి
పోతున్నందుకు మాత్రం విచారపడక తప్పదు. వారు మహాభారతములోని
శాంతిపర్వము చదివే ఉంటారనుకుంటాను. అందులో భీష్ముడు ధర్మరాజునకు
రాజ్యాంగ ఉపదేశములు చక్కగా చేసి ఉన్నాడు. అందులో చెప్పినదేమంటే -
ఎవరికైనా పనిచేసినా చేయకపోయినా నవ్వుతూ సంజాయిషి చెప్పమని
భీష్ముడు చెప్పినాడు మన గోపాలరెడ్డిగారికి కూడా అదే స్వభావము ఉన్నది.
ఆ భీష్ముడు, పాండవులు పరిపాలించిన మహానగరము — ఢిల్లీకి వీరుకూడా
వెళ్ళుతున్నారుకాబట్టి ఆ శాంతిపర్వము ఇంకొకసారి చదివి ఆ పద్ధతి ప్రకారం
రాజ్యాన్నినడిపి ప్రజల మన్ననలను పొందవలెనని కోరుతున్నాను. ఆ విధంగా
వ్యవహరించి ప్రజలయొక్క మన్ననలను పొందగలరని నాకు గట్టిగా నమ్మకం
ఉన్నది. అటువంటి శాంతిబుద్ధిని వారికికలుగజేసి న్యాయముగా పరిపాలించి
తద్వారా ఆంధ్రదేశముయొక్క కీర్తిని, ప్రతిష్ఠను పెంపొందించగలందులకువారికి
తగుశక్తి సామర్థ్యములు ఇవ్వమని భగవంతుని ప్రార్థిస్తున్నాను. వారికి ఆయు
రారోగ్యములు యిచ్చి ఒక నిర్మాణ వేత్తగా కాగలందులకు ఆశీర్వదించమని
భగవంతుని ప్రార్థిస్తున్నాను. వారు వదలిపెట్టివెళ్ళే సేల్సుటాక్సు డిపార్టుమెం
టును స్వీకరించే వ్యక్తికూడా గొప్పవారే. దానిని ఛీఫ్ మినిస్టరుగారు తీసు
కుంటారని వింటున్నాను. ఈ సేల్సుటాక్సునుండి గవర్నమెంటుకు ఎక్కువ
ఆదాయము వస్తుంది. గోపాలరెడ్డిగారు వెళ్ళిపోవుచున్నారు కాబట్టి వారు
చేసిన వాగ్దానాలను, చేయవలసిన సదుపాయములు వారు వెళ్ళేలోగా వాటి
విషయమై నోట్సుపెట్టి వెళ్ళగలుగుతారని ఆశిస్తున్నాను. ఛీఫ్ మినిస్టరుగారు
కూడా వారి పంథానే అనుసరించి వర్తకులకు మేలు కలుగజేస్తారని వర్తకులకు
ఇంకా ఎక్కువ ఉత్సాహం కలిగించేవిధంగా ఈ సేల్సుటాక్సు వసూలుచేసే
విధంలో మంచి పద్ధతులు అవలంబించి పేరు సంపాదించుకుంటారని భావిస్తు
న్నాను. తిరిగి ఇంకోసారి వారికి నా అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుం
టున్నాను.

**श्री पग्गूर चिनप्पा :** अध्यक्ष महोदय और सभासदो। आज इस बजेट
पर डिसकशन का अंतिम दिन है। हमारे आर्थिक मंत्री जिन्हों ने इस बजेट को पेश
किया है वह अब तक आंध्र प्रदेश के आर्थिक मंत्री थे। लेकिन आज वह अखिल भारतीय
आर्थिक व्यवहार मन्त्री के नाते यहाँ हैं। गो उन्हों ने अभी इस पद की शपथ नहीं ली
है, लेकिन बात अनाउंस हो चुकी है। इस लिए आज अपने आर्थिक मन्त्री जी के
सामने यह इच्छा हुई कि मैं अपनी जातीय भाषा हिन्दुस्तानी में अपने विचारों को
समर्पित करूँ। हिन्दी में भाषण देने से मेरा यही उद्देश्य है। और कोई उद्देश्य नहीं है।

हमने आर्थिक समानता के लिए कई त्याग करके, राजकीय विप्लव करके राजकीय हितो को हासिल किया। हुकूमत भी यह कहती आई है कि आर्थिक समानता होना चाहिए, जिसके लिए ही यह कई प्रणालिकायें बनाई जा रही है। कई प्राग्रेसिव अभिवृद्धि के काम हाथ में लिए जा रहे है। इसके लिए आर्थिक मन्त्री जी टेक्सेस के द्वारा रखम जमा करने और खर्च करने की प्रणालिका बना रहे हैं, उसके लिए मैं उनको अभिनन्दन देता हूँ। लेकिन मैं यह पूछना चाहता हूँ कि जनता में आर्थिक समानता लाने के लिए जो बुन्यादी तरक्क़ी होना चाहिए और इस भेद को दूर करने के लिए आपने क्या तरीक़े एख़तियार किये हैं? आज हम एक अच्छे राज्य के निर्माण का शपथ लिये है। इस देश में बसनेवाली जनता को मामूली तौर पर खाने के लिए खाना, रहने के लिए मामूली सा घर, पहनने के लिए अच्छा कपड़ा। यह फ़राहम करना हमारा कनीस धर्म होना चाहिए। प्रजा राज में यह चीज़ उनको दिलवाना ही चाहिए और साथ ही साथ एक तरफ़ तो हमें प्राग्रेसिव अभिवृद्धि कर कामों को करके साम्यवाद राज्य का निर्माण करना है और दूसरी तरफ़ उनकी सांघिक उन्नति करके समाज में जो दुराचारियाँ हैं जो बुरे ख़यालात और आमाल हैं उनको दूर करने की शासन द्वारा कोशिश करना चाहिए। जब तक हमें स्वराज नहीं मिला था, जब निरंकुश राज था, जब इंपीरियलिज़म था उस वक़्त हम यह कहते थे कि स्वराज हासिल होने पर हम शासन द्वारा इन चीजों को लागू करके उन में परिवर्तन लाने की कोशिश करेंगे। हमको स्वराज मिल जाने के बाद आज जब कि हमको अपना शासन बनाने का अधिकार मिला है और जब हम शासन बना कर लागू कर रहे हैं तो बाज़ लोगों का यह विचार हो रहा है कि केवल शासन बनाने से कुछ भी नहीं होता। मिसाल के तौर पर मैं यह बतलाऊँगा कि वर कटन निषेध का शासन बन चुका है। किन्तु आज भी कई लोग चोरी से वर कटन दे रहे हैं। इसी तरह बाल विवाह निषेध शासन है, किन्तु आज भी चोरी से बाल विवाह हो रहे हैं। इन बातों को ध्यान में रखते हुए मेरे चन्द भाइयों ने यह विचार रखा कि शासन बनाने से क्या होता है? मुझे सख़्त अफ़सोस होता है। सांघिक दुराचार अवनीति जो प्रजा में है, उसकी वजह से भी उन्हें आर्थिक समानता नहीं मिल रही है। हम देखते हैं कि एक मामूली किसान के खेत में एक मज़दूर जाता है। उसको अपनी मेहनत का सिला दो तीन सोलगे धान या रागी मिलता है, वह शाम में ५ बजे अपने मकान आकर उसको मिला हुआ माल एक बक्काल या व्यापारी की दूकान में डाल देता है और ८ आने के अनाज के लिए चार आने के पैसे ले कर सीधा सेन्धी की दूकान पर जाता है। हम उसकी आर्थिक परिस्थिति को सुधारने के लिए शासन द्वारा क्या कर रहे हैं? वह किस तरह ऊपर आ सकता है। एक बढ़ाई दिन में चार रुपये कमाता है, कोई कारीगर दिन में दस दस रुपये भी कमाता है। उसको महीने में दो तीन सौ तक भी आमदनी होती है। लेकिन आज आप देखिए इस तरह से मेहनत मज़दूरी करके ज़िंदगी बसर करनेवाले की स्थिति क्या है? वह किस तरह पैसा कमाते हैं, किस तरह उसको खर्च करें? किस तरह उसको जमा करें? किस तरह उसका हिसाब रखें? इसका विज्ञान उन में नहीं। मैं पूछना चाहता हूँ कि इसके लिए हमारी हुकूमत क्या कर रही है? भाइयो इसी तरह मैं एक और चीज़......

**श्री अध्यक्ष :** "भाइयो" नहीं कहना चाहिए। "सदर साहब" कहिए।

**श्री एग्गूर चिनप्पा :** माफ़ कीजिये सदर साहब। मैं आपके द्वारा मन्त्री जी से कहना चाहता हूँ। इस तरह का शासन लाने के लिए हम क्या कर रहे है ? आज हमारी इस सभा में अय्यदेवर कालेश्वर राव जैसे पूज्य अध्यक्ष हैं। अखिल भारतीय कांग्रेस के जनरल सेक्रेटरी श्री कला वेंकटराव आबकारी के मन्त्री हैं। प्रवीण आर्थिक व्यक्ति श्री गोपाल रेड्डी इस सभा में हैं। कार्यकर्ताओं के प्रेम को हासिल किये हुए श्री संजीव रेड्डी यहाँ मुख्य मन्त्री हैं। क्या हम आशा कर सकते हैं कि इस शासन सभा के द्वारा पंच वर्ष के अन्दर जो दुर्नीति हैं उसको दूर करने के लिए मद्यपान निषेध शासन को लायेंगे ? मैं श्री अध्यक्ष के द्वारा पूछना चाहता हूँ कि हम कई तालाबों की दुरुस्ती का काम करते हैं। अनाज की उत्पत्ति को बढ़ाने का प्रयत्न करते हैं। लेकिन आज मजदूर जो कुछ भी हासिल करता है, उसकी रक्षा करने का कोई तरीक़ा हम उसको नहीं सिखा रहे हैं। हम यह क्यों नहीं विचार करते कि वह शासन द्वारा कैसे ऊपर आ सकता है। यह कहा जाता है कि इस बात का प्रचार सांघिक तौर पर होना चाहिए। यह ठीक है किंतु इसके लिए शासन क्यों नहीं बनाया जाता ? मैं पूछना चाहता हूँ कि क्या जितने भी शासन बनते हैं उन पर परिपूर्ण १०० फ़ीसद अमल होता है ? नहीं। फिर आप इस संबंध में शासन बनायें तो इस से कम से कम ५० फ़ीसद लोग तो दुरुस्त हो जायेंगे। कहा जाता है कि आज आंध्र प्रदेश में शासन के बावजूद लोग सेंधी पीते हैं, कई लोग नीरा को सेंधी बना कर पीते हैं, कई शराब भी पीते हैं। मुझे इस से बहेस नहीं। किंतु मैं कहूँगा कि इस से १०० में से ५० या ६० लोग तो ठीक हो जायेंगे। मैं यह चैलेंज करने के लिए तैयार हूँ कि इस से बहुत कुछ सुधार हो सकता है। इस लिए जब हम जनता को कोई अच्छे मार्ग पर लाना चाहते हैं तो इसके लिए शासन बना कर उस पर अमल करवाना अच्छा होगा। इस वक़्त श्री सत्यनारायण राजू अखिल भारतीय कांग्रेस के जगरल सेक्रेटरी हैं। अब डा० बी. गोपाल रेड्डी भी आर्थिक व्यवहार मन्त्री बन कर जा रहे हैं। यह दोनों मिल कर कोई विप्लव लायें।

मैं एक और बात कहना चाहता हूँ कि हमारे गणतंत्र राज्य में व्यवसाय मन्त्री मौजूद हैं। मैं उन से एक बात कहूँगा। यहाँ अब सीताफल हराज हो रहे हैं। यह सीताफल ग़रीबों के खाने की ग़िज़ा है। यह सीताफल महबूबनगर में बहुत ज़्यादा पैदा होते हैं। अब उनके झाड हराज किये जाते हैं और उनको बम्बई एक्सपोर्ट किया जाता है। इस से ग़रीबों को मुशकिल होती है। इस लिए मैं हमारे व्यवसाय मन्त्री जी से कहूँगा कि वह इन सीताफलों के जङ्गलों के हराजात को बंद करवा कर इनको जनता के लिए छोड़ दें।

इसी तरह डिसट्रिक्ट्स में दवाख़ाने हैं। उन में आफ़ीसर्स और स्टाफ़ पर ज़्यादा ख़र्च होता है और दवाओं पर कम ख़र्च किया जाता है। इस से होता यह है

कि बीमारों को बाहर से खरीद कर दवा ला लेने के लिए कहा जाता है। इस से बड़ी तकलीफ़ होती है। इस लिए दवाखानो में अधिक दवाये फ़राहम करना चाहिए।

इसी तरह रोड ट्रांसपोर्ट में सेमेंट रोड बनाने के बजाये तार रोड़ बना रहे है।...

(Bell)

* శ్రీ యన్. వెంకయ్య (అద్దంకి): అధ్యక్షా, ఇవాళ మంత్రిగారు తీసుకువచ్చిన సప్లిమెంటరీ డిమాండ్స్ చూచినట్లయితే, అవి గతసంవత్సరం మంత్రిగారు ఇచ్చిన సూచనలకు, వారి భావాలకు అనుగుణంగా ఉన్నవని చెప్పుటకు నాకు సందేహముగా ఉన్నది. మంత్రిగారు ప్రభుత్వ ఆదాయాన్ని అభివృద్ధిచేయటానికి పరంపరలగా పన్నులు వేయటంలో చాలా శ్రద్ధ తీసుకొన్నారు. పన్నులు వేసి ఆదాయాన్ని ఎంత పెంచినా, వ్యయంకూడ విపరీతంగా పెరిగిపోతున్నది. సంవత్సర సంవత్సరానికి వ్యయం పెరిగిపోతున్నది. మంత్రిగారు చెప్పినట్లు ఆదాయ వ్యయముల పోటిలో వ్యయం అధికం అవుతున్నది. మంత్రిగారు సూచించినట్లు ప్రతి సంవత్సరం వ్యయం ఎక్కువ అవుతున్నది. అనవసరమైన వ్యయాన్ని తగ్గించటానికి, దుబారా ఖర్చులను తగ్గించటానికి ఎంతవరకు ప్రయత్నం చేశారు అన్నది చాలా సందేహంగా ఉన్నది. పెరిగిపోతున్న ఖర్చును తగ్గించటానికి తగినంత ప్రయత్నం చేసినట్లు కనుపించదు. వ్యయం తగ్గించటానికి ఇప్పుడే కొద్దిగా ప్రయత్నం చేయబడుతున్నది. "సెక్రటేరియట్ వ్యవహారంలో కొంత ఆలోచించారు, అమలులో పెడుతున్నారు" అని విన్నాము.

కాని మిగతా విషయాలు చూస్తే దుబారా వ్యయము ఎంతోకన్పిస్తున్నది. మద్రాసు రాష్ట్రములోకంటె మన రాష్ట్రములో అదనముగ కొన్ని reservoirs గాని, ప్రాజెక్టులు చిన్నవిగాని, పెద్దవి గాని నిర్మింపబడుచు ఉండవచ్చు. మిగతా పనులలో అదనంగా మద్రాసుకంటే ఖర్చు ఏమిలేకపోయినను, ప్రధానమైన ఇంజనీర్లు, Special Engineers, Additional Engineers ఉన్నారు. ఎందువల్ల యింతమందిని నియమించవలసి వచ్చిందో అర్థము కావడములేదు. అక్కడ మద్రాసు రాష్ట్రములో నలుగురు ఛీఫ్ ఇంజనీర్లతో పనులు చేయించుకుంటునప్పుడు మన రాష్ట్రములో ప్రతిఒక్క పనికి ఇంతమంది ఛీఫ్ ఇంజనీర్లు ఎందుకు ? పోనీ వీరందరినీ తొలగించడము ఎట్లా అని అంటే, retire అయ్యేవారిని retire కానిస్తే సరిపోతుంది. అలాగు retire కానివ్వకుండా వారిని ఇంకా సర్వీసులోనే ఉంచితే, పొదుపుకు తావుండదు. ఎక్కడ చూచినా అదనపు సిబ్బంది, అదనపుఖర్చు ఉండడము కనబడుతున్నది. ప్లానింగు విషయం

తీసుకోండి. ఈ డిపార్టుమెంటునుంచి ఏ కాగితము రావాలన్నా ముందు ప్లానింగు ఆఫీసరువద్దనుంచి కలెక్టరుకు వచ్చినతరువాత రాష్ట్ర ప్రభుత్వమునకు పంపిస్తున్నారు వీరి ఇద్దరి మధ్యలో ఏ ఆఫీసర్లుకూడ లేరు. కాని ఇందువలన విపరీతమైన విషయము ఏమైనా ఉన్నదా ? పరిపాలన సరిగా జరగడములేదా ? కాగితాలు సరిగా నడవడములేదా ? Technical staff లేదా ? అందువల్ల ఏదైనా లోటు జరుగుతున్నదా ? అలాంటిది ఏమీ కన్పించడములేదు. Regional offices యొక్క అవసరము ఏమిటి ? ఈ ఆఫీసులు ముఖ్యంగా Education Department లోనూ, Police Department లోనూఏర్పాటు చేయబడినవి. వీటినన్నింటిని సాధ్యమైనంతవరకు వికేంద్రీకరణ ధోరణిలో చూస్తే ఖర్చు తక్కువ కావడము. దానివల్ల ప్రజలకు అందుబాటులో అన్నివ్యవహారాలు జాగ్రత్తగా చూచుకోటానికి, పని సులభముగా జరగటానికి అవకాశములు ఉండును. ఇప్పటి విధానమువల్ల అధికముగా వ్యయము అవుతున్నది. గత సంవత్సరం సోదర సభ్యులు సూచించిన అంశములు ఆచరణలోనికి రాలేదు. మంతెన వెంకటరాజుగారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్లు అమలులోకి రావడములేదని అన్నారు. ఎందువల్ల అమలు జరగడములేదు ? లంచగొండి తనమువల్లనా ? లంచగొండితనము పెరగకపోయినా తగ్గిందని చెప్పటానికి వీలులేదు. ఈ విషయమునుగురించి గౌరవ సభ్యులు చాలామంది చెప్పారు. ప్రభుత్వ పరిపాలనలో బంధుప్రీతి కన్పిస్తున్నదని కొండా లక్ష్మణ్ గారు అన్నారు. ఈ విషయమే ఎన్నోవిధాలుగా జరుతున్నదని చాలామంది సభ్యులు చెప్పారు. దీనిని నివారించటానికి ప్రభుత్వము ఏదైనా చర్యతీసుకున్నదా అని నాకు సందేహముగనున్నది. ప్రభుత్వము ఈ విషయములలో శ్రద్ధతీసుకుని నివారింపజేయాలని అంటున్నాను. ప్రభుత్వం దుబారా ఖర్చులు చేయటానికేనా అమాయక రైతులనుండి రకరకాలుగా పన్నులు వసూలుచేస్తున్నది ? కష్టించి వ్యవసాయము చేసుకొని సుఖజీవనమునకు అలవాటు పడని రైతుల మీద పీడించి పన్నులు వేయడము న్యాయము కాదు. దుబారా ఖర్చు, అనవసరమైన ఖర్చు పరిపాలనలో తగ్గిస్తే, యిన్ని రకాల పన్నులు వేయ నవసరము ఉండదు. ప్రతి సంవత్సరము పన్నులు వేయకుండా బడ్జటును ప్రతిపాదించడము లేదు. వ్యవసాయము చేసే రైతులు రాత్రి పగలు పంటలు కాపాడుకుని యింటికి తెచ్చుకున్నదాకా అనుమానముగా ఉండే పరిస్థితిలో ఉంటున్నారు. అలాంటి వారిమీద ఇకమీదటనైనా పన్నులు వేయడము అపుజేస్తారని ఆశిస్తున్నాను. కేంద్రప్రభుత్వములో సహాయ ఆర్థిక మంత్రిగా ఉండబోయే గోపాలరెడ్డిగారు యిక్కడ రైతుల కష్టములను గుర్తించి, ఇక మీదటనైనా పన్నులు వేయ నవసరములేకుండా చేస్తారని

ఆశిస్తున్నాను. ప్రజలకు సన్నిహితమైనటువంటి తెలుగుభాషలో ప్రభుత్వ పరిపాలన జరపడము లేదు. ఇంకను ఆంగ్లభాషలోనే correspondence జరుపుతున్నారు. తెలుగు టైపురైటర్లు మనకు పనికివచ్చునటువంటివి ఇంకను తయారుచేయించలేదు. ప్రభుత్వము భూములకు గరిష్ఠపరిమితి నిర్ణయిస్తామని అంటున్నారు. ఒక్కొక్క రైతు కుటుంబానికి నిర్ణయించబోయే సంవత్సర నికరాదాయము పెద్దపెద్ద జీతాలవారికిగూడ నిర్ణయించాలని అంటున్నాను. కొంతమంది ఉద్యోగస్థులకు సంవత్సరమునకు జీతముక్రింద 30 వేల దాకా ఇస్తున్నారు. గ్రామీణ ప్రజలకు, ఇక్కడ ఉద్యోగస్థులకు కుటుంబాదాయంలో ఇంత తేడా ఎందుకు ఉండాలి? అది తగ్గిస్తే ప్రభుత్వానికి డబ్బు ఎంతో మిగులుతుంది. చిన్నచిన్న ఉద్యోగస్థులకు ఇచ్చే జీతాలు చాలడమే లేదు. వారికి జీతాలు హెచ్చించి, పై వారికి తగ్గించే విధానము ప్రభుత్వము ఆలోచించవలసియున్నది. తేడాలు సమన్వయపరచవలెనని అనుకుంటున్న ఈ రోజులలో, ఇది ముఖ్యమైన అంశము. ప్రభుత్వము యీ విషయములో తగినంత శ్రద్ధ వహించాలి. Socialistic Pattern of Society ని ఏర్పాటు చేయాలని అనుకుంటున్నప్పుడు, ఇంత పెద్ద తేడాను ఏ విధముగ ఉంచగలము? పెద్ద వుద్యోగస్థులకు నెలకు 10 వందలు, క్రింది ఉద్యోగస్థులకు నూరు రూపాయలు నిర్ణయిస్తే, ఒక విధముగ సమన్వయము చేసినట్లవుతుంది. తగ్గింపువలన ఉద్యోగములేకుండా కొంతమంది మిగిలిపోయినవారు ఉండవచ్చును. వారికి ఉద్యోగములు లభించడము ఎట్లా అనవచ్చు. పరిశ్రమలు నెలకొల్పండి. అందులో వారిని నియమింపవచ్చును. ప్రజలవద్ద ఉన్న డబ్బును సేకరించి పరిశ్రమలు నెలకొల్పితే, నిరుద్యోగము నివారించటానికి వీలు అవుతుంది. సిగరెట్ ఫ్యాక్టరీలు గాని, నూనె వస్తువులు తయారుచేసే మిల్లులుగాని, అలాంటివి నెలకొల్పితే మంచిది. విదేశ వస్తువులను దిగుమతిచేసేబదులు అవి మన దేశములోనే తయారుచేయించవచ్చు. ప్రభుత్వ సిబ్బంది అదనపుఖర్చువలన దేశసంపద పెరుగదు. ఇలాంటి ఫ్యాక్టరీలు ఎన్నిఅయినా ఏర్పాటు చేసుకోవచ్చును. అందులో మిగిలిపోయిన ఉద్యోగస్థులను నియమింపవచ్చును. ఈవిధముగ అదనపుసిబ్బందిని పెట్టుకొని పన్నులమూలంగా రైతులనుంచి సొమ్ము వసూలుచేసి, ధనము దుర్వినియోగంచేస్తూంటే, దేశసంపద ఎట్లా పెరుగుతుంది? దానివల్ల ప్రభుత్వ పరిపాలన సక్రమముగ నడుస్తుందనా? నీతి నియమములు పెరుగగలవా? ఎక్కువగ సిబ్బందిని అనవసరముగ నియమించినకొద్దీ లంచగొండితము హెచ్చుకావడమే తప్ప, మరేమి ఉండదుకాబట్టి ప్రభుత్వము యిదివరకు అలవాటుపడిన ధోరణిలోనే పరిపాలన సాగించకుండా, అన్నివిషయములు జాగ్రత్తతో పరిశీలించి, దుబారాఖర్చు తగ్గించటానికి ప్రయత్నించవలసిందని కోరుతున్నాను.

ప్రభుత్వములోని ఖర్చులు తగ్గిస్తున్నామని చెప్పడమేకాని, సంవత్సర సంవత్సరానికి ఖర్చులు ఎక్కువగా అవుతున్నట్లు బడ్జటులెక్కలు చూపుతున్నవి. అభివృద్ధి కార్యక్రమములు ముందుకు సాగిపోవడములేదు. గ్రామీణప్రజలను ఈ ఖర్చు యివ్వమని కోరితే, ఎక్కడినుంచి తేగలరు? ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకొనిపోయేబదులు వెనుకకే పోతున్నామని స్పష్టమగుచున్నది. కాబట్టి ముఖ్యంగా ప్రభుత్వములోని ఖర్చు తగ్గించటానికి ప్రయత్నించవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం - జనరల్): అధ్యక్షా, ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు ప్రవేశపెట్టిన ఈ Supplementary Demand ను నేను బల పరుస్తున్నాను. నేను మాట్లాడటానికి, సూచనలు చేయటానికి నాకు అవకాశము ఈ దినము దొరికింది. నిన్న ప్రతిపాదించిన ప్లానింగు డిమాండుమీద చాలామంది సోదర సభ్యులు మాట్లాడారు. ఆ సమయములో నాకు మాట్లాడటానికి అభి ప్రాయము కలిగినప్పటికినీ, అవకాశము దొరకలేదు. అందువల్ల ఈ అవకాశము నైనా తీసుకుని మాట్లాడదలచుకున్నాను. గౌరవ సభ్యులు విమర్శనలు చేసే ముందు, ఒక programme గాని, ప్రణాళికగాని ఏ ఉద్దేశ్యముతో ప్రభుత్వం తయారు చేసిందో, దానియొక్క spirit ను ఆలోచించి దానిమీద, విమర్శలు చేసినట్లు కన్పించదు. గౌరవ సభ్యులు చేసిన విమర్శలు కొన్ని వింటూంటే, అందులోని సూచనలు ఒకటైనా నిర్మాణాత్మకమైనదిగా కన్పించలేదు. అవి అన్నీ అర్థరహితముగ కన్పించినవి. వారు విమర్శలు చేసేటప్పుడు వాటికి సంబంధించిన లెక్కలు చూపించి విమర్శిస్తే బాగా ఉండేది. ఆవిధముగా విమ ర్శలు చేయలేదు. ఊరకనే Development ఏమీ కన్పించదు, అంతా లోపమే జరుగుతున్నది అని విమర్శిస్తే, ఈ సందర్భములో నాకు ఒక కథ జ్ఞాపకమునకు వస్తున్నది. దుర్యోధనుని, ధర్మరాజును లోకములో ఎవరైనా ఒక్క చెడ్డమనిషి ఉంటే తీసుకుని రమ్మన్నారట. వారి ఇద్దరికి ఎవ్వరుకూడ దొరకలేదట. అలాగే ప్రభుత్వముద్వారా ఈకార్యక్రమములు జరుగుతున్నప్పుడు, నిజంగా development ఉన్నదా, లోపములు ఏమి? ఆ వివరాలు అన్నీ సభఎదుట పెట్టినట్లయితే బాగా ఉండేది. ఏదో general గా విమర్శలు చేయడము, చేయాలని చేసినట్లే కన్పిస్తున్నది గాని, బాగా ఆలోచిస్తే అది అంతా అర్థరహితమనే చెప్పాలి. నిజానికి B. D. Os అక్కడ గ్రామీణ ప్రాంతాలలో కార్యక్రమాలు జరుపు తున్నారంటే, వారు ప్రజలలో ఎంతో పలుకుబడి సంపాదించి నిర్వహిస్తున్నారు. వారికి ఉన్న పలుకుబడిని ఉపయోగించుకోదలిస్తే, ఏలాంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగానికి resignation ఇచ్చి, M. L. A కు నిలబడితే గూడ, సులభముగ

M. L. A పదవిని సంపాదించుకోగలరని నా నమ్మకము వారు అలాంటి విశ్వాసము, ప్రేమ ప్రజలనుంచి సంపాదించుకో గలుగుతున్నారన్నమాట. కార్యక్రమములు నెరవేరుట లేదని చెప్పడము న్యాయము కాదు.

ఇక Industries విషయము చూస్తే, ఆంధ్ర ప్రాంతములో ప్రజలలో Industrial mentality ఏవిధముగను ఉన్నట్లు కన్పించదు. ప్రభుత్వము దీనిని create చేయటానికి కృషి చేయవలసి ఉంటుందని నా అభిప్రాయము

ఆంధ్రలో కొన్ని పెద్ద పరిశ్రమలు ఉన్నాయి. వాటిలో మన ఆంధ్రులు ఎవ్వరూ లేరని చెప్పడానికి చాలా విచారిస్తున్నాను. గరివిడి మాంగనీసు పరిశ్రమ, బట్టివలస, నెల్లిమర్ల, గుంటూరు (Jute) నార పరిశ్రమ, తుంపాల పంచదార ఫ్యాక్టరీ, సిరిపూర్ సిర్ సిల్క్, పేపర్ మిల్లులు—ఉన్నాయి ఇవన్నీ యితరరాష్ట్రాల వారే నడుపుతున్నారు. మన ఆంధ్రులెవ్వరూ శ్రద్ధతో ముందుకు వచ్చి, పెట్టుబడి పెట్టి పరిశ్రమలను నడపడంలేదు. కాబట్టి ఆంధ్రలో business mentality కలిగించడం మంచిదని మనవిచేస్తున్నాను. Joint Stock Companies విషయంలోకూడా ఆంధ్రులు మేనేజి చేసేవి వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. ఈ Co-operative movement తోబాటు joint enterprises ను కూడా encourage చేయవలసిన అవసరం ఉన్నది. చేస్తే, ఆంధ్రప్రాంతం పారిశ్రామికంగా చాలా అభివృద్ధి చెందుతుందని నేను భావిస్తున్నాను. ఈపనులు చేయడంలో చాలా చిక్కులున్నమాట నిజమే. Co-operative Law గురించి చాలా ఇబ్బందులున్నాయని చాలామంది అసంతృప్తిని వెల్లడిస్తున్నారు. కేవలం సహాయం చేయడానికో, పరిస్థితులను పరిశీలించడానికో ఈచట్టం ఉన్నట్లుగా కనిపించకుండా—తప్పులు వెతకడానికే ఇవి ఉన్నట్లు కనబడుతుంది కాబట్టి—దీనిని మార్పుచేసి కొత్త దృక్పథం కలిగించాలనికూడా నేను కోరుతున్నాను.

A Socialist Co-operative Commonwealth does not envisage a complete Government sponsored industrial economy as is being done in totalitarian Socialist Conntries. Co-operative enterprises with the aid and assistance of the Government are to be developed.

మనం ఈ objective ని దృష్టిలో పెట్టుకొని ఆలోచించి ప్రజలలోకూడా యిలాంటి దృక్పథం కలిగించాలని నేను కోరుతున్నాను.

మనకు స్వాతంత్ర్యంవచ్చి 10 సంవత్సరాలు అయినా, మన కొత్త రాజ్యాంగ నిర్మాణానంతరం మనం అనుకొన్న రీతిగా, తగినవిధంగా పంచాయతీలు కావలసినంత అభివృద్ధి చెందలేదని చెప్పవలసి యున్నది. కాబట్టి ప్రభుత్వంవారు వికేంద్రీకరణ దృష్ట్యానూ, ఇతర అన్నివిధాలా కూడా

administration లో ఉండే ఇబ్బందులను overcome చేయడానికి వెంటనే తగినశ్రద్ధ వహించి కృషిచేయాలి. ఇందుకు పంచాయితీలను స్థాపించడం చాలా ముఖ్యం. 2 వేల జనాభా ఉన్నట్లయితే పంచాయితీ ఏర్పాటు చేస్తామని మొన్ననే మంత్రిగారు చెప్పారు. కాబట్టి, 2 వేల జనాభా ఉన్న గ్రామాల కైనా వెంటనే పంచాయతీలను ఏర్పాటు చేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను. మన రాజ్యాంగ చట్టంలోని 40 వ నిబంధన ప్రకారం ఇది ప్రభుత్వ కర్తవ్యం; బాధ్యతగా కూడా ఉన్నది.

The State shall take steps to organise Village Panchayats and endow them with such power and authority as may be necessary to enable them to function as units of Self-Government.

ఈ నాటి పంచాయతీలు నామమాత్రంగానే ఉంటున్నాయి. వాటికి తగిన ఆర్థికస్తోమత లేదు. ఏ పనైనా చేయాలంటే తగిన అధికారాలు లేవు. కనుక, ఇటువంటి ఇబ్బందుల నన్నింటినీ తొలగించి పంచాయతీలకు ఆర్థిక స్తోమత కలిగేటట్లు చేయాలి. రెవిన్యూలో కొంతభాగం పంచాయతీలకు వస్తుందని మంత్రిగారు చెప్పారు. వెంటనే ఆ హక్కును కలుగ చేయాలని నేను సూచిస్తున్నాను.

Land reforms కు సంబంధించి ఎక్కువ ఆర్థిక సేవింగ్ పెట్టుతున్నారు అని సోదరుడు పున్నయ్యగారు అన్నారు. తెలంగాణాలో యిదివరకు ఉన్నవిధంగా సేవింగ్ తక్కువగా పెట్టాలనే అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. Land reforms చేయడంలో అనేక ఇబ్బందులున్నమాట నిజమే. ఈ విషయంలో అనేకమందికి అనేక అభిప్రాయా లుండడం సహజం. కాని మనం sincere గా ఒకే ఒక సూత్రాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా వాటిని implement చేయాలి. ఎక్కువమందికి భూమిని పంచేందుకు వీలుగా చేయవలసినదని నేను కోరుతున్నాను. Land reforms విషయం ఇక్కడ ఉండే 300 మందికి గానీ లేక ఏదో ఒక వ్యక్తికి గాని సంబంధించినది కాదు. ఒకే వ్యక్తికి భూమి ఉన్నదా; లేదా ? ఉన్నందువల్ల భూసంస్కరణలు వద్దు అని చెబుతున్నాడా ; లేనందువల్ల భూసంస్కరణలు కావాలని చెబుతున్నాడా అనే సమస్యగాదు. ఇక్కడ భూమి ఉండబట్టి, భూమి లేకపోవడాన్ని బట్టి సభ్యులు యిక్కడకు రాలేదు. మనమంతా ప్రజానీకానికి ప్రతినిధులముగా వచ్చాము. ఈ సభలో పాల్గొంటున్నాము. ఇందువల్ల ప్రజల క్షేమం, వారిపట్ల interest చూపడమే మనధ్యేయం. కాని వ్యక్తిగతమైన సమస్యలను దృష్టిలో పెట్టుకోవడం చాలా పొరపాటు. అట్లా చేస్తే ప్రజల

ఓట్లతో, ప్రజల తరఫున ఇక్కడకు వచ్చిన మనం వారికి భిన్నంగా ప్రవర్తించిన వారం అవుతాము. కాబట్టి ప్రజల శ్రేయస్సునే కాంక్షించి, త్వరలోనే భూ సంస్కరణలు తెచ్చి, అమలు చేయిస్తారని నేను ఆశిస్తున్నాను.

మనదేశ జనాభా అంతా విద్యావంతులు కాదు. 10 సంవత్సరములలో అందరకూ చదువనూ, వ్రాయనూ తెలిసి ఉండాలి అని మన రాజ్యాంగంలో నిర్ణయించుకున్నాము. కాని ఇంతవరకూ ఆ ధ్యేయం సరిగా నెరవేరుట లేదు. గ్రామాలలో High Schools పెట్టాలంటే 12'×12' ప్రకారం 12 రూములు ఉండాలనీ, 6 వేల రూపాయలు యిస్తేనేగాని school ను start చేయము అనే విధంగా insist జరుగుతున్నది. దానికి కొన్ని rules ఉన్నాయి. కాని యిది సాధ్యం అవుతుందా? ప్రతి గ్రామంలోనూ 12'×12' చొ॥ న 12 rooms గల భవనం కట్టాలి. 6 వేల రూపాయలు యివ్వాలి. ఈ విధంగా insist చేయడంవల్ల మన ధ్యేయాన్ని సాధించడం కష్టం అవుతున్నది. ఇది అసాధ్యం అనుకుంటాను. ఆజాద్‌గారు చనిపోయేముందు ఒక గొప్ప సమావేశంలో ప్రసంగిస్తూ విద్యారంగంలో మనం అభివృద్ధిని సాధించాలంటే విద్యార్థులకు చెట్లక్రింద అయినా సరే విద్యగరపాలని చెప్పారు. వారి అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. అధ్యక్షులవారికి నమస్కారములు తెలియజేస్తూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ ఎన్. రాములు (బ్రహ్మంతర్గ): అధ్యక్షా, గౌరవ ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన సప్లిమెంటరీ డిమాండును నేను బలపరుస్తున్నాను.

[*Srimathi T. Lakshmi kanthamma in the chair*]

సత్యాగ్రహ ఉద్యమాలతో మనం స్వాతంత్ర్యాన్ని సంపాదించాము. ఈ స్వరాజ్యంలో సోషలిస్టు సమాజాన్ని ఏర్పాటు చేయడానికి ప్రణాళికలవల్ల విప్లవాత్మకమైన దృష్టితో ప్రయత్నం చేస్తున్నాము. ఇది ముమ్మాటికీ విజయవంతం కాగలదనే నమ్మకం నాకు ఉన్నది. అయితే ప్రణాళికలను అమలు పరచడమునుబట్టి మనం అనుకున్నంతగా అన్ని ప్రాంతాల ప్రజలకూ ఫలితాలను చేకూర్చగలమా అనేవిషయంలో నాకు కొంత అనుమానం ఉన్నది. ఇప్పుడున్న పన్నులు కాక అదనంగా పన్నులువేసి, ఆ ధనంద్వారా ప్రణాళికను అమలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్రాన్ని అభివృద్ధిచేయాలి, అవసరమైనన్ని బ్లాకులను ఏర్పాటు చేయాలి అనేదృష్టితో పన్నులు వేయబడి వసూలు కాబడుతున్నాయి. ఈ పన్నులు మొత్తం రాష్ట్రం అంతటికీ వేస్తున్నారు. ఈ పన్నులతోనే ప్రణాళిక జయప్రదం కావడానికి అవకాశం లేదు.

ప్రజలుకూడా మనతో సహకరించాలి. వారి సహకారం ధనరూపంలోనో, వస్తు రూపంలోనో, శ్రమరూపంలోనో లభించితేనే ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళికలు అమలు కావడానికి అవకాశం ఉంటుంది. అయితే, ప్రజలు యివ్వవలసిన సహకారం ఏవిధంగా ఇవ్వగలుగుతారు అనేది మనం ఆలోచించాలి. అభివృద్ధి చెందిన ప్రాంతాలలోనివారు తగినంత ఆర్థిక స్తోమత కలిగిఉంటారు. కాబట్టి ధనరూపంలోనో, వస్తురూపంలోనో ఇవ్వడానికి వారికి తాహతు ఉంటుంది.

కాని వెనుకబడిఉన్న ప్రాంతాలలో ప్రణాళికలను అమలుజరుపుటకు అవకాశం లేకుండాపోతున్నది. అందువల్ల ప్రభుత్వం ఆ ప్రజలకు తగినంత ఆర్థిక స్తోమతును కలుగజేయాలి. వెనుకబడిన ప్రాంతాలలో అదనంగా డబ్బును కేటాయించినగాని ప్రణాళికలను అమలుజరపడం కష్టసాధ్యమౌతుందని మనవి చేయుచున్నాను. ఇందుకు ఉదాహరణగా శ్రీకాకుళం, విశాఖజిల్లాలను తీసుకోవచ్చును. అవి చాలాకాలం జమీందారీ పరిపాలనలో ఉండుటచే ఇరిగేషన్ సోర్సెస్‌ను రిపేరుచేసే అవకాశం లేకుండాపోయింది. స్వతంత్రం పొందిన తర్వాతనైనా అక్కడి ఇరిగేషన్ సోర్సెస్‌కు మరమ్మత్తులు చేసిఉంటే ఈనాటికి ఆ ప్రజలనుండి తగినంత సహకారం వచ్చుటకు అవకాశము ఉండేది. ప్రణాళికలు జయప్రదం అవడానికి అవకాశముండేది. కాని ఇటువంటి ప్రయత్నం మా శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో జరుగలేదని చెప్పుటకు విచారిస్తున్నాను. మాకు నీటివనరులు లేవనికాదు. కావలసినన్ని ఉన్నవి. కాని మా ప్రాజెక్టులు ఏదో కారణాలనుబట్టి కార్యరూపం దాల్చుటలేదు. తెలంగాణ వారు కొన్ని రక్షణలను కోరుకున్నారు. అలా వెనుకబడినప్రాంతాలవారు కోరుకొనుట అవసరమే. కాని మేము అలా రక్షణలను కోరుకోలేదు. అందువల్లనే మమ్మల్ని చూచేవారు లేరు. ఈనాడు ప్రభుత్వం నాగార్జునసాగర్, తుంగభద్ర ప్రాజెక్టు నిర్మించుచున్నారు. కాని వీటినుండి మా జిల్లాలకు గంటెడు నీరైనా లభించే అవకాశంలేదు. ప్రభుత్వం అమలుజరుపుతున్న పథకాలు అభివృద్ధికరంగా ఉన్నాయని శాసనసభ్యులుగా మేము మొత్తం రాష్ట్రమును దృష్టిలోపెట్టుకొని సంతృప్తిపడితే పడవచ్చు. కాని మా జిల్లాలకు వెళ్ళి ప్రజలను సంతృప్తిచెందమని చెప్పితే అది చాలా మోసంచేసినట్లు కాగలదు. గత సమావేశంలో వంద సం॥లు జరిగినా వంశధార ప్రాజెక్టు ఒక రూపంలోకి రాలేదని ఆర్థికమంత్రిగారితో మనవిచేయగా వారు శతాబ్దిచేయండని మనవిచేశారు. ఒక శతాబ్దమౌతుందో రెండు శతాబ్దాలుకూడా ముగియాలో నాకు అర్థంకాకుండాఉన్నది. ప్రాజెక్టును ఒరిస్సాలోని గుడారిదగ్గర కట్టాలా లేక మరెక్కడ కట్టాలో నిర్ణయం చేయుట చిక్కుగా ఉన్నది. అది మా దురదృష్టం. మేము ఒరిస్సాలో చేరిపోయి

ఉన్నా మాకు ప్రాణప్రదమైన ఈ వంశధారా ప్రాజెక్టు నిర్మాణం జరిగి మేము కూడు, గుడ్డా సంపాదించుకొనే స్థితిలో ఉండేవారం. లేక ఈనాడు తెలంగాణలో ప్రాంతీయ కమిటీని ఏర్పాటుచేసినట్లు ఆనాడు ఆంధ్రరాష్ట్రం ఏర్పడునప్పుడు మాకు రక్షణలు ఇవ్వనిదే మేము ఆంధ్రరాష్ట్రంలో చేరము; అలా చేరినందువల్ల మేము అభివృద్ధిచెందుటకు అవకాశాలు ఉండవు; కాన మాకు ఒక ప్రాంతీయ కమిటీని ఏర్పాటుచేయవలసిందని కోరి ఉండవలసింది. అలా చేయకపోవడం గొప్ప పొరపాటుచేశామనే నేను భావిస్తున్నాను. మాది ఎస్టేట్ ప్రాంతం. మావి సరిగా సర్వేకాని గ్రామాలు కాబట్టి అక్కడ ఉన్న చెరువులక్రింద మూడు వందల ఎకరాల ఆయకట్టు ఉన్నా ఆ జమీందారీ లెక్కలలో రెండు వందల ఎకరాల ఆయకట్టు అని మాత్రమే చూపబడి ఉన్నది. అందువల్ల అవి మైనర్ ఇర్రిగేషన్ క్రిందకు వస్తవని చెప్పుతున్నారు. ప్రభుత్వం సర్వే చేయించేటప్పటికి 1962 పూర్తిపోతుంది. ఈలోగా మైనర్, మేజర్ తగవులతో మరమ్మత్తులు చేయుటకు అవకాశం లేకుండా పోతున్నది. కాబట్టి ఇప్పుడు ప్రతి సంవత్సరం మా పంటలు దెబ్బతినిపోవడం, ప్రభుత్వం ఆ ప్రాంతము draught-effected area లేక famine-effected area అవడమూ కొంత సొమ్ము కేటాయించడమూ జరుగుతున్నది. ఈవిధంగా draught-effected area అని famine effected area అని అనిపించుకోకుండా ఉండుటకు తగిన ప్రయత్నాలు ప్రభుత్వంవారు త్వరగా చేయాలని మనవిచేస్తున్నాను.

విశాఖపట్టణం నుండి ఇచ్ఛాపురం వరకు సముద్ర ప్రాంతం. ఈ సముద్ర ప్రాంతవాసుల పరిస్థితులు కొండప్రాంత వాసుల పరిస్థితులకంటే అధ్వాన్నంగా ఉన్నాయి. కొండలలో ఉన్నవారికి తినుటకు తిండిలేకపోయినా త్రాగుటకు మంచినీరైనా లభిస్తుంది. వారు రోజుకు ఒక పర్యాయమైనా స్నానం చేయుటకు వీలున్నది. కాని ఈ సముద్రతీర ప్రాంతాలలో ఉన్నవారికి త్రాగుటకు మంచినీరు లభించదు. నెలకు ఒక్కసారి కూడా స్నానం చేయుటకు అవకాశం లేని ప్రాంతాలు స్వతంత్ర సముపార్జనానంతరము కూడా కలవని చెప్పుటకు చాలావిచారంగా ఉన్నది. రాయలసీమలో Development Board ను ఏర్పరచినట్లు ఈ సముద్రతీర ప్రాంతాలకు కూడా ఏర్పరచినచో వారికి తగిన రక్షణ లభిస్తుందని మనవిచేస్తున్నాను.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్ ఉద్యమమును శాసన సభ్యులందరూ ఉత్సాహంగా ప్రచారంచేసి సేవింగ్సు రూపంలో ప్రభుత్వానికి తగిన అప్పును తెచ్చిపెట్టాలని అంటున్నారు. నిజమే. కాని పల్లెలకుపోయి దేశాన్ని అభివృద్ధి చేయుట, ప్రణాళికలను దిగ్విజయంచేయుటకు ప్రభుత్వానికి అప్పు కావాలి.

పన్నుల రూపంలోనే వేసిన మీరు భరించలేరు కాన సేవింగ్సు సర్టిఫికెట్సు రూపంలో ఇవ్వమంటే వారు మీరు ఎక్కడ అభివృద్ధి చేస్తున్నారు? మా కళ్ళకు కనబడుటలేదే; మా గ్రామాలలో అభివృద్ధిని మా కంటితో చూచినప్పుడు మా అంతట మేమే ముందుకు వచ్చి సర్టిఫికెట్సును కొంటామని ప్రజలు చెప్పు తున్నారు. అందువల్ల ఏ ప్రాంతాలలో ఈ సేవింగ్సు సర్టిఫికెట్లను ఎక్కువగా కొంటారో అక్కడ ఇర్రిగేషన్ సోర్సెస్ రిపేర్సుకుగాని, ఇతర కార్యక్రమాలకు గాని ప్రిఫరెన్సు ఇస్తాము అన్నచో ఈ ఉద్యమం ఫలించుతుందని నేను ముఖ్య మంత్రిగారికి సవినయంగా మనవిచేయుచున్నాను.

కమ్యూనిటి డెవలప్‌మెంటు బ్లాక్సు చాలా ప్రాంతాలలో ప్రారంభించు చున్నారు. ఇక ఐదు సంవత్సరాలలో తప్పనిసరిగా దేశంలోని అన్ని ప్రాంతా లలో ఈ బ్లాక్సు ఏర్పాటు ఔతవని చెప్పుతున్నారు. ఇది వాస్తవమే. కాని ఈ బ్లాక్సును ఏర్పాటుచేయుటలో కొన్ని నియమాలు ఉన్నవి. ప్రభుత్వం వాటిని అనుసరించే ఏర్పాటు చేయాలి. మందసా వరకు బ్లాకులు ఏర్పాటు అయ్యాయి. దాని కాంటిగ్యుటి ననుసరించి పలాసాలో బ్లాకు ఏర్పాటు కావలసి ఉన్నది. కాని అక్కడ ఏర్పాటుచేయకుండా మరెక్కడో చేశారు. అక్కడ ఏర్పాటు చేయవద్దనను. కాని పద్ధతులను, నియమాలను, కాంటిగ్యుటీని అనుసరించి మాకు రావలసిన బ్లాకును వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుచున్నాను.

ఈ నాడు పంచాయితీలు ఏర్పాటుచేయబడుతున్నవి. కాని ఈ పంచాయి తీలలో ఏ విధంగా పరిపాలన సాగుతున్నదో చూడాలి. మేజర్ పంచాయితీలలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు పనిచేస్తున్నారు. వారిచేతులలో execution ఉన్నది. పంచాయితీకి ఆదాయం వచ్చు పద్ధతులు చూపాలి. పంచాయితి ఖర్చుపెట్టుటకు తగిన కార్యక్రమమును ఏర్పరచాలి. ఇది ద్వంద్వ పరిపాలనగా ఉన్నది. ఈ పంచాయితీ రథానికి దారిచూపించునది పంచాయితి కాగా, ఆ రథమును తోలు వాడు ఈ ఆఫీసరు ఔతున్నాడు. ఒక్కొక్కప్పుడు ఈ ఆఫీసరు పంచాయితి సభ్యుల మీద, ప్రెసిడెంటుమీద అధికారం సాగించుటకు కొన్ని అవకాశాలు ఏర్పడు తున్నవి. అందువల్ల ఈ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును సెక్రటరీ హోదాలో నియమిం చిన ప్రజలకు పంచాయితీమీద, సభ్యులమీద అభిమానం ఉంటుంది. సక్రమంగా పరిపాలన సాగుటకు అవకాశముంటుంది. ఈ విధంగా జరుగుతుందని నాకు పూర్తిగా నమ్మకం ఉన్నది.

అనుభవజ్ఞులైన స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారు పంచాయితీ చట్టమును సవరించి దీనిని ప్రజల అవసరాలకు పనికివచ్చే టట్లుగా మార్చాలని మనవిచేస్తూ ఇంతటితో సెలవుతీసికొంటున్నాను.

*శ్రీ కె. వెంకటరత్నం (వుయ్యూరు) : అధ్యక్షా, ఆర్థికశాఖా మాత్యులు యీనాడు ప్రవేశపెట్టిన సప్లిమెంటరీ డిమాండ్లను నేను బలపరుస్తున్నాను. ఎలిమెంటరీ స్కూల్స్, సెకండరి గ్రేడ్ ఉపాధ్యాయులకు ఈ సంవత్సరపు బడ్జెటులో అదనంగా కనీసం ఐదారు రూపాయలు ఇచ్చే అవకాశం కల్పించారు. ఈ విషయంలో వారిని నేను అభినందిస్తున్నాను. ఈ ఆర్థికశాఖామాత్యులు మద్రాసు గవర్నమెంట్‌లో ఉన్నప్పుడు వారు పాస్‌చేసినటువంటి స్కేల్స్‌ను, వారు పర్మిషన్ ఇచ్చినటువంటి స్కేల్స్‌ను మొన్నటివరకు అమలు జరుగుతున్నటువంటి గవర్నమెంట్ స్కేల్స్‌ను మొత్తంమీద కృష్ణాజిల్లాలో బెజవాడ, శ్రీకాకుళం మొదలైనచోట్ల అమలు జరుగుతున్న స్కేల్స్‌ను ఆపివేశారు. ఈనాడు ఉపాధ్యాయులు తమకు ఇస్తున్న జీతాలు ఏమాత్రం చాలటంలేదు; తమ జీతాలు పెంచాలని కోరుకొంటున్న పరిస్థితులలో, లోగడ ఎప్పుడో చేసిన స్కేల్స్‌ను ఈనాడు తగ్గించటం చాలా విచారకరమని అంటున్నాను. ఎలిమెంటరీ స్కూలువాళ్ళకు సెకండరీ ఎడ్యుకేషన్‌వారికి 40, 80 లక్షల రూపాయలు ఇవ్వటానికి ఎట్లా సూచించారో, అదేవిధంగా ఇదివరకు లోగడ ఉన్న గవర్నమెంట్ స్కేల్స్‌ను ఇప్పుడు వారికి తగ్గించటం చాలా అన్యాయం అని అంటున్నాను. వాళ్ళకు అదనంగా ఇచ్చిన డబ్బును ఇప్పటికికూడ రికవరి చేస్తున్నారు. అంతేగాకుండా, ప్రత్యేకంగా లోగడ ఇచ్చినటువంటి దానిని, 1953 వ సంవత్సరంనుండి ఉపాధ్యాయులుగా ఉండి పర్మనెంట్ కానటువంటి ఉపాధ్యాయునియొక్క స్కేలును, ఈనాడు మళ్ళీ, వాళ్లజీతంలోనుండే అదనంగా ఇచ్చిన డబ్బును రికవర్ చేస్తున్నారు. ఇది మాత్రం చాలాఅన్యాయము. ఎప్పుడో ఒకసారి గవర్నమెంట్‌వారు ఒక స్కేలు ఇచ్చారు. ఇచ్చినది ఆవిధంగానే ఉంచవలసింది. ఆవిధంగా ఉంచకుండా, లోగడ ఎప్పుడో ఇచ్చింది "మీరు పర్మనెంట్ కాలేదు." అన్న ఉద్దేశంతో వాళ్ళకు అదనంగా ఇచ్చిన డబ్బును తిరిగి వాళ్ళనుండి రికవర్ చేస్తున్నారు. అదిమాత్రం న్యాయంకాదు. ఎట్లాగైనాసరే, సెంట్రల్ గవర్నమెంట్‌గాని, లేక రాష్ట్రీ గవర్నమెంట్‌కాని ఉపాధ్యాయుల జీతాలు పెంచాలని అనుకొంటున్న పరిస్థితుల్లో వాళ్లకు ఇచ్చిన జీతాలనుకూడ రికవర్‌చేయటం న్యాయంకాదు గనుక, ఇప్పుడున్న గవర్నమెంట్ స్కేల్స్‌ను ఏ ఏ జిల్లాలలో, ఏ ఏ పట్నములలో పెట్టారో, వాటిని అక్కడ అదేవిధంగా

అమలుజరపాలని కోరుతున్నాను. ఈ విషయంలో గవర్నమెంట్ తిరిగి పునరాలోచించి వాళ్ళ జీతాలు వాళ్ళకు ఇప్పించాలని మనవిచేస్తున్నాను.

రెండవది : రోడ్లకు సంబంధించిన ఒక విషయము ఉన్నది. ఎకరా టన్నుకు ఐదు రూపాయలు చొప్పున సెస్ వసూలుచేసి, ఆ డబ్బును చెఱకు పండించు ప్రాంతాల్లో రోడ్లకొరకు ఈ సెస్సు డబ్బు వినియోగిస్తామని ఆనాడు కర్నూలులో ముఖ్యమంత్రిగా ఉన్న బెజవాడ గోపాలరెడ్డిగారు సెలవిచ్చారు. ఈనాడు ఆర్థికమంత్రిగా వారే ఉన్నారు. ఆనాడు సెలవిచ్చినట్లుగా మూడు రూపాయలు వేశారు. తరువాత యీనాడు ఐదు రూపాయలు వేశారు. టన్నుకు ఐదు రూపాయలచొప్పున వసూలుచేస్తున్నారు. ఈనాడు ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీ విషయంలో లెక్కలు చూస్తే ప్రభుత్వానికి తొమ్మిది, పది లక్షల రూపాయలు ఆదాయము వస్తున్నది. అదేవిధముగా గడచిన సంవత్సరము కూడ వచ్చింది. అక్కడ యం.డి.ఆర్. ఓ డి.ఆర్. అనే చిన్నచిన్న రోడ్లు ఉన్నవి. ఆ రోడ్లపైన గ్రామాలనుండి చెఱకు వేసుకొని వస్తున్నారు. ఆ రోడ్లమీద రెండొందలు, మూడొందలు రూపాయలు పెట్టి కొనుక్కొన్న బళ్లుకూడ విరిగిపోతున్నాయి. బండి విరిగిపోతే, దానిముందు ఉన్న ఎద్దుమీద బండిపడి, ఎద్దు కాలు కూడ విరిగిపోతున్నది. ఈ విధముగా వేలకొలది రైతులు నష్టపడుతున్నారు. గోతులతో ఉన్నటువంటి రోడ్లను బాగు చేయటానికి, చెఱకు సెస్సుగా తీసుకొన్న డబ్బును వినియోగించకుండా, ఆ డబ్బు గవర్నమెంట్ జనరల్ రెవిన్యూలో కలుపుకొన్నారు. ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ అంతటికీ కలిపి 20 లక్షలు చూపించామన్నారు. ఈ ఐదురూపాయల సెస్సుల ద్వారా గవర్నమెంట్‌కువస్తున్న ఇన్‌కం ఎంత ? దాదాపు 80 లక్షల రూపాయలు ఆ సెస్సుల ద్వారా గవర్నమెంట్‌కు ఇన్‌కం వస్తున్నది. ఈ వచ్చినటువంటిడబ్బును రైతుల కొరకే వినియోగించాలి. ఆ డబ్బు అక్కడి రోడ్లకొరకు మాత్రమే వినియోగించాలి గాని, ఆ రోడ్ల కొరకు వినియోగించకుండా, ఈ డబ్బును జనరల్ రెవిన్యూలో కలుపుకొంటే ఎట్లాగని అడుగుతున్నాను. అక్కడ రైతులు చెఱకు వేసినందుకు ఫ్యాక్టరీవారు సెస్సులు ఇస్తున్నారు. ప్రభుత్వంవారు మాత్రం ఆ డబ్బును అక్కడి రోడ్లపై వినియోగించటంలేదు. ఆ రోడ్లపైన రైతులు బళ్లు తోలుకురావటంవల్ల ఎద్లు చచ్చిపోతున్నాయి. బళ్లు విరిగిపోతున్నాయి. అక్కడి రైతులు నానా బాధలు పడుతున్నారు. ఇది ఏ మాత్రం న్యాయంకాదు. నిజంగా దేనికొరకైతే ప్రభుత్వంవారు ఆ డబ్బు వసూలుచేశారో ఆ డబ్బును ప్రత్యేకంగా అక్కడి రోడ్లకొరకే వినియోగించాలి, ఆ డబ్బును తీసుకుపోయి ఎక్కడో ఇతర జిల్లాలలో వినియోగిస్తే లాభంలేదు. ఆ రోడ్లమీద

గోతులుపడి, బళ్లు విరిగి ఎడ్లు చచ్చిపోతూంటే, ఆ రైతుల దిక్కుమొక్కు ఆలోచించేవారు లేరు. మొన్నటి రోజున హైవేస్‌శాఖామంత్రిగారు చెప్పినట్లుగా యీ డబ్బు ఎక్కడికో తీసుకుపోయి వినియోగిస్తున్నారట. అది న్యాయం కాదు. ప్రభుత్వంవారు ఎక్కడైతే వసూలుచేశారో, ఆ వసూలుచేసిన చోటనే ఆ డబ్బు వినియోగించాలి గాని, మిగతా చోట్లకు యీ డబ్బును తీసుకుపోకూడదు. అక్కడ ఉన్న ప్రజలకు, అక్కడ ఉన్న రైతులకు, అక్కడ ఉన్న ఫ్యాక్టరీలకు సంబంధించిన రైతులకు, అక్కడ చెఱకు వేసిన రైతులకు ఉపయోగపడేటట్లుగా అక్కడ రోడ్లు వేయబడవలసి ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. ఈ విషయలో మన ఆర్థిక శాఖామాత్యులువారు, మన గవర్నమెంటుకూడ, తప్పకుండా ఆలోచించి, అక్కడి రోడ్లు వేయటానికి అదనంగా డబ్బు ఇవ్వకపోతే చాలా నష్టం వస్తుందని చెబుతున్నాను.

పోతే,—ప్రొవిన్షియల్ హైవేస్ అని ఉన్నాయి. ఈ ప్రొవిన్షియల్ హైవేస్‌కు, స్టేట్ రోడ్స్‌కు, ఈ చెఱకు సెస్సు తాలుకు డబ్బునే వినియోగిస్తున్నారనికూడ ఈ మధ్యనే తెలిసింది. చెఱకు తాలుకు సెస్సుకు వచ్చిన డబ్బును ఆ రోడ్లకొరకు వినియోగించటం మాత్రం న్యాయం కాదు. ప్రొవిన్షియల్ హైవేస్ రోడ్స్ ఉంటే, ఆ రోడ్స్‌కు ప్రత్యేకంగా వేరే డబ్బును వినియోగించాలిగాని చెఱకుతాలూకు సెస్సు డబ్బు వినియోగించటానికి వీలులేదని నేను మనవిచేస్తున్నాను.

రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవహారంగురించికూడ యీనాడు ఈ సప్లిమెంటరీ డిమాండ్సులో ఉన్నది. ఈ విషయంలో పరిస్థితులు చాలా అన్యాయంగా జరుగుతున్నాయని అంటున్నాను. ఎటువంటి పాలసీ లేకుండా, ఎక్కడో కనబడిన చోట, "ఆ ప్రాంతంలో మాత్రమే మేము ఏదో చేస్తామని, అక్కడే మేము (బస్ ట్రాన్స్‌పోర్ట్) తీసుకొంటున్నామని, మేము ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేశాము, ఆ కార్పొరేషన్‌వారు తీసుకొంటున్నారు" అని సెలవిస్తున్నారు. నిజానికి అది న్యాయంకాదని నేను మనవిచేస్తున్నాను. గవర్నమెంట్ ఏదైనా ఒక పాలసీ అవలంబించి "ఇదిగో, ఈ జిల్లాలలో ఇన్ని సంవత్సరాలలో మేము బస్ ట్రాన్స్‌పోర్టు నేషనలైజ్ చేయబోతున్నాము" అని చెప్పవచ్చును. ఆవిధంగా చెప్పాలి. నిజంగా నేషనలైజేషన్‌కు ఎవరూ అడ్డం చెప్పటం లేదు. కాని దానికొక పాలసీ ఉండాలి. ఒక న్యాయం ఉండాలి. పక్షపాతంలేకుండా తీసుకోవాలనిమాత్రమే నేను మనవిచేస్తున్నాను. ఈనాడు తీసుకొంటున్నది మాత్రం న్యాయమైంది కాదు. పక్షపాతంతో కూడుకొన్నదని మాత్రం నేను చెప్పక తప్పదు అని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ పి. మహేంద్రనాథ్ (నాగర్‌కర్నూల్-రిజర్వుడు) : అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వమునకు జిల్లా ఎడ్మినిస్ట్రేషన్ గురించి కొన్ని విషయములను చెప్పదలచుకొన్నాను. ఇదివరకటి సమావేశాలలోను, ఈనాడు కూడా అధికారులలో గల అవినీతిని గురించి, లంచగొండితనము గురించి అనేకసార్లు చెప్పాము. పోయిన సంవత్సరపు బడ్జెటు సమావేశములో ఎడ్మినిస్ట్రేషనును ఏ విధంగా reform చేస్తే బాగుంటుందో అనేకమంది చెప్పారు. కాని ఈనాటి వరకు ఏ మార్పులు చేయబడలేదు. **Forwarded to the Collector, forwarded to the Secretary** అని మంత్రిగారు చెబుతూ ఉంటారుగాని పనులుమాత్రం ఏమీ జరగటం లేదు. నైజాం కాలములోను, జాగీర్దారుల కాలములో ఉన్న ఈ పద్ధతి ఈ నాటికికూడా మారలేదు. స్వాతంత్ర్యము వచ్చి 10 సంవత్సరములు అయినా ఆ ఫలితములు ఇంతవరకు ఏమీ కన్పించటము లేదు. ప్లానింగ్ కార్యక్రమంలో, ఎస్టిమేట్లను కాగితాలపైననే చూస్తున్నాము కాని ఆచరణలో ఏమీ కన్పించటము లేదు. అభివృద్ధిని గుర్తించే ఎటువంటి మార్పులు చేయబడలేదు.

ఈ సమయంలో నేను ప్రభుత్వదృష్టికి, ముఖ్యంగా అడ్మినిస్ట్రేషన్‌లో మార్పు తీసుకుని రావలెనని మనవిచేస్తున్నాను. ఈ విధంగా అడ్మినిస్ట్రేషన్ రిఫారమ్సు తీసుకునిరానట్లయితే ప్రజలలో ఆపలేనటువంటి అసంతృప్తి బయలుదేరి, అది ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు పెద్ద తీరని సమస్యగా బయలుదేరుతుంది. పూర్వం జాగీరు అడ్మినిస్ట్రేషన్‌లో అంటే నైజాము పరిపాలనలో దొరలు దేశ్‌ముఖ్‌లు ఒకవిధముగా చలాయిస్తూండేవారు. ఈనాడు స్వరాజ్యం వచ్చినతరువాతకూడ, జిల్లా ఆఫీసర్లు అందరూ టూరుకు వెళ్ళినప్పుడు ఏ దేశ్‌ముఖ్‌ల యింట్లోనో, యే జాగీర్దార్ల యింట్లోనో బసచేయడం జరుగుతోంది. ప్రజలు ఆ పెద్దమనుష్యులగురించి షికాయతు చెప్పాలంటే వీలులేకపోతోంది. అట్లా చెప్పడానికి యీ రోజున సామాన్య ప్రజానీకం ముందుకు రాలేకపోతూంది.

ఒక గౌరవసభ్యుడు : అధ్యక్షా, కోరం ఉన్నదో లేదో దయచేసి చూడండి.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : కోరం ఉన్నది.

మిస్టర్ ఛైర్‌మన్ : కోరం ఉన్నది.

శ్రీ పి. మహేంద్రనాథ్ : కాబట్టి జిల్లా అధికారులు, పోలీసు అధికార్లు దౌరాలకుపోయినప్పుడు జాగీర్దార్ల, దేశ్‌ముఖ్‌ల యింట్లో బసచేయకుండా ఉండే ఏర్పాట్లు ప్రభుత్వం చేయవలసి యున్నది.

మహబూబ్‌నగరం జిల్లాలో నాగర్‌కర్నూలు, మున్ననూర్‌ల మధ్య వర్షాకాలంలో మనుష్యుల రాకపోకలు బందు అయిపోతోంది. 10, 15 రోజుల వరకు టపాపొందడానికి అవకాశంలేకుండా ఉన్నది. P. W. D మంత్రిగారికి గత సంవత్సరం విజ్ఞప్తి చేశాము. "నల్లవాగుపై వంతెనగాని. జడ్చర్ల మున్ననూరులమధ్య ఏయే దారిఅడ్డంకులు ఉన్నాయో అన్నీ దూరముచేస్తా" మని చెప్పారు. కొల్లాపురం, నాగర్‌కర్నూలు రోడ్డుకూడ వేయబడుతుందని చెప్పారు. కాని యింతవరకు ఏమీ జరుగలేదు.

రెండు సంవత్సరాలనుంచి వ్యవసాయం దెబ్బతిన్నందువల్ల సామాన్య రైతులు, వ్యవసాయ కూలీలు తిండిలేక అల్లాడుతున్నారు. ఈ విషయంలో రెవిన్యూ మంత్రిగార్కి ఒక మెమోరాండంగూడ యిచ్చాము. ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మా ప్రాంతంలో జరగడంలేదు. గ్రామప్రజల అవస్థలు చెప్పడానికి వీలులేకుండా ఉన్నది. కాబట్టి యివన్నీ పోవాలంటే అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్సు క్రమపద్ధతిలో తీసుకునిరావాలి.

తెలంగాణాలో 5, 6 సంవత్సరాలక్రింద టెనెన్సీ ఆక్టు ఒక దానినిపెట్టి సీలింగు ఏర్పాటు చేశారు. 3 వేల 600 లు సీలింగుగా పెట్టబడింది. ఇప్పుడు దానిని రు. 5, 600 లకు మార్చుటకు ప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఇదివరకే ఒకవిధమైన భూసంస్కరణలు యిక్కడ తీసుకొనివచ్చారు. ఈ వార్తే నిజమైతే తెలంగాణాలో అసంతృప్తి ఏర్పడుతుంది. గతములోనే ఒక నిర్ణయం తీసుకొనుట జరిగింది కాబట్టి ఆ నిర్ణయాన్ని మార్చవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి: మీ రీజనల్ కమిటీలో, దానినిగురించి చర్చించుకొని ఒక నిర్ణయానికి వచ్చి, ఆ నిర్ణయాన్ని ప్రభుత్వానికి తెలియజేయండి.

*శ్రీ ఎన్. పెద్దన్న (ఖమ్మం-రిజర్వుడు): అధ్యక్షా, నేను కార్మికుల గురించి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. మ్యునిసిపాలిటీలకు నామ మాత్రపు అధికారాలు యిచ్చారు. ఆ మ్యునిసిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికుల యొక్క యిబ్బందులు చెప్పడానికి వీలులేకుండా ఉన్నది.

మిస్టర్ ఛైర్‌మన్: 5 నిముషములు మాత్రమే మాట్లాడాలి.

శ్రీ ఎన్ పెద్దన్న: వాళ్ళ యిబ్బందులు తీర్చడానికి ప్రభుత్వం యేమీ చేయడం లేదు. ఖమ్మంమెట్టు మ్యునిసిపాలిటీలో హరిజనవాడలో రెండు బావులను బాగుచేయడానికి, మ్యునిసిపల్ కౌన్సిల్ ప్యాన్‌చేసి, ఇంజనీరు, కమీషనరు

ఎస్టిమేట్సు వేసినప్పటికి ప్రభుత్వం యింతవరకు యేమీ చేయలేదు మూడు సంవత్సరాలు పైగా అయింది

హరిజనుల యిండ్లకు పన్నులు మాఫీ చేయమని కౌన్సిలు తీర్మానం చేసి పంపిస్తే యింతవరకు మంజూరీ రాలేదు. హరిజనులు గుడిసెలు వేసుకోవాలంటే ప్రభుత్వ మంజూరీ కావాలి. ఆ మంజూరీ రావటానికి కొన్ని నెలలు, సంవత్సరాలు పడుతున్నాయి. ఆరు రూపాయలు అందరికి పెంచారు. గవర్నరు స్టాఫ్ మొదలుకొని అందరికి పెంచారు. కాని ఆ ఆరు రూపాయలు కార్మికులకు మాత్రం పెంచడంలేదు. ఆర్థిక మంత్రిగారు అలా వారికి ఎందుకు పెంచలేదో అర్థం కావడంలేదు. వారికికూడ ఆరు రూపాయలు యివ్వాలని కోరుతున్నాను. వారికి విద్యకు తగు ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఉన్నది అంతే కాకుండా సంవత్సరానికి ఒకజత బట్టలు వారికి ఇవ్వాలి. 1944-45 ప్రాంతంలో మస్తరు వేసుకొనేకాలంలో వారికి ఒక గంట ప్రభుత్వమే చదువు చెప్పించేది. ఇప్పుడు అది లేకుండాపోయింది. స్త్రీలకు ప్రసవించినప్పుడు ఏడు వారాలు సెలవు ఇస్తున్నారు. ఏడువారాలు అనంతరం తిరిగి ఆ మురికి కాలవలలో పని చేయడం కష్టం. కాబట్టి అధమపక్షం మూడునెలలు అయినా సెలవు ఇవ్వాలి.

కార్మికులు దురదృష్ట వశాత్తు జబ్బుపడితే జీతంనష్టముమీద ఒక నెల శెలవు ఇస్తున్నారు. కనీసం 15 రోజులైనా జీతంమీద శెలవుఇవ్వాలని కోరుతున్నాను. కార్మికుల పిల్లలకు ఉచితవిద్య, వైద్య సౌకర్యాలు కల్గించాలి. ఇప్పుడు కార్మికులకు ఆదివారం సగంరోజు శెలవు ఇస్తున్నారు. అలా కాకుండా ఆదివారం పూర్తి శెలవు ఇవ్వాలి. సంవత్సరానికి 10 రోజులు జెనరల్ శెలవు ఇస్తున్నారు. దానిని 15 రోజులు చెయ్యాలని కోరుతున్నాను.

ఆంధ్రప్రదేశ్ అవతరణకు ముందు మున్సిపల్, వాటర్ వర్క్సు, పి. డబ్ల్యు. డి. లలోని కార్మికులు హైద్రాబాద్‌లో జెనరల్ సమ్మె చేయగా, ముఖ్యమంత్రిగారు కార్మికుల సభా వేదికపైకివచ్చి, తాము ఇక్కడకు క్రొత్తగా వచ్చామనియు, కొద్దిరోజులు వ్యవధిఇస్తే కార్మికుల కోర్కెలు పరిష్కరిస్తామనియు హామీఇచ్చి సమ్మె విరమించవలసిందని కోరినారు. వారు కోరిన ప్రకారం సమ్మె విరమించబడింది. కానీ ఈనాటివరకు వారి సమస్యలు పరిష్కారం కాలేదు. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవలసిందని వారికి జ్ఞాపకంచేస్తున్నాను.

1956-57 సంవత్సరానికి ఖమ్మంమెట్టు తాలూకాలో బ్లాకు డెవలప్ మెంటు క్రింద హరిజన సంక్షేమానికి 11 వేల రూ. కోటా నిర్ణయించినారు.

ఎనిమిది మంది దరఖాస్తులు పెట్టుకుంటే కనీసం ఒక్క వెయ్యిరూపాయిలైనా వారికి మంజూరు చేయలేదు. అక్కడ బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు ఉండటం దేనికో నాకు అర్థంకావడంలేదు. ఈవిధంగా అనేకం జరుగుతున్నాయి.

ఖమ్మంమెట్టు పట్టణం చాలా విస్తీర్ణమైనది, 40 వేల జనాభా కలది. అక్కడ మున్సిపల్ కార్మికులు ఒక వందమంది మాత్రమే ఉన్నారు. అదనంగా 25 మంది కార్మికులను వేయవలసిందని మున్సిపల్ కౌన్సిల్ ప్యాస్‌చేసినా ఇంతవరకు వేయడం జరుగలేదు. కాబట్టి ప్రభుత్వం, వారిని వెంటనే appoint చేయునట్లు, చూడవలసిందని కోరుతున్నాను.

మా Block Development కు రఘునాథపాలెం పంచాయితీబోర్డు నుంచి, 15,20 మంది బావులు repair చేయించుకోవడానికి దరఖాస్తులు పెట్టుకొన్నారు. వారిలో ఒకరికో, ఇద్దరికో చెరి రు. 200-0-0 లు మంజూరు చేశారు. ఈ రు. 200-0-0 లు ఎందుకూ సరిపోవు. కనీసం రు. 500-0-0 లు అప్పుగాను, మరో రు. 500-0-0 లు పైన grant గాను ఇస్తేకాని సరిపోవు. బావులు తీసుకొనుటకు కనీసం ఒక వెయ్యి రూపాయిలైనా ఉండాలి. ఆవిధంగా మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

P. W. D కార్మికుల జీతాలు మరీ దుర్భరంగా ఉన్నాయి. ఆదివారం కూడా వారికి శెలవులేదు. వారు ఎప్పుడూ వంటినిండా మట్టితో రోడ్లపైనే కాపురం చేస్తూఉంటారు. ఎంతకాలం పనిచేసినా వారిని తాత్కాలికపు ఉద్యోగులుగానే treat చేస్తున్నారు. వీరికష్టాలు తొలగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

*శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు (నందిగామ): అధ్యక్షా, మన ఆర్థిక మంత్రిగారు ఈ శాసనసభలో Supplementary Demand మీద ఆఖరి ఉపన్యాసం చేయబోతున్నారు. వారు గగనమార్గంలో ఢిల్లీకి State Minister హోదాలో వెళ్ళుతున్నందుకు చాలా ఆనందిస్తున్నాము. వారికి త్వరలోనే Cabinet rank రాగలదని ఆశిస్తున్నాము. శ్రీ వి. వి. గిరిగారితరువాత Central Cabinet లో ఆంధ్రులెవ్వరూ లేరు. శ్రీ గోపాలరెడ్డిగారివలె శాసనసభ అనుభవంతో కేంద్రంలో మంత్రిగా వెళ్ళడం ఇదే ప్రథమము. శ్రీ గోపాలరెడ్డిగారు ఇక్కడ ప్రతిపక్షంతో ఎంత తీవ్రంగా దెబ్బలాడుతున్నారో, అంతకంటె తీవ్రంగా Central Cabinet లో ఒక opposition గా form అయి, ఆంధ్రులకు న్యాయంగా రావలసిన డబ్బును రాబట్టుతారని ఆశిస్తున్నాను. వీరివలె ఎక్కువ పన్నులు వేయడానికి సాహసించగల వ్యక్తి మనకు ఆర్థికమంత్రిగా వస్తారో,

రారో చెప్పలేము. ఇంక ఇక్కడ అదనపు పన్నులు వేయడానికి కూడా ఆస్కారం లేదు గనుక కేంద్రంనుంచే మనకు ఎక్కువ డబ్బును రాబట్టే బాధ్యతను వారు స్వీకరిస్తారని ఆశిస్తున్నాను.

ఈ Supplementary Demands లో 16 కోట్ల రూపాయలు charged item గా చూపించారు. ఇందులో అధికభాగం వడ్డీల క్రిందే చెల్లించబడుతోంది. Voted Items క్రింద రు. 12,37,00,000 లు చూపించారు. గవర్నర్ బిల్డింగుకు I.C.S., I.A.S. ఉద్యోగులకు చాలా హెచ్చు మొత్తాలు ఖర్చుచేస్తున్నారు. చిన్న ఉద్యోగుల జీతాలు పెంచడానికి గోపాలరెడ్డిగారికి బడ్జెట్ కనిపించదు కానీ, ఈ పెద్ద ఉద్యోగులకు, గవర్నరుకు కోట్లకొలది ఖర్చు పెట్టడానికి ఎక్కడనుంచి వస్తోంది? మనలను బ్రిటిష్‌వారు పాలిస్తున్న రోజుల్లోనే గవర్నర్లను White Elephants గా భావించేవాళ్ళం. ఇంగ్లీషు వారు వెళ్ళిపోయి, మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇప్పుడు ఈ గవర్నర్లు Black Elephants గా తయారైనట్లు కనిపిస్తోంది. ఈ పై ఉద్యోగులపైన, గవర్నరుపైన అదనంగా ఖర్చుచేసే డబ్బును మన State భరించేస్థితిలో ఉన్నదని నేను భావించడంలేదు. గవర్నర్ Building repairs కోసం ప్రతిసంవత్సరం లక్షలకొలది రూపాయలు ఖర్చుచేస్తున్నారు. అది ఏమి ఇల్లో నాకేమీ అర్థంకావడంలేదు. ఒక్కొక్క క్రొత్త గవర్నర్ వచ్చినప్పుడల్లా ఒక్కొక్క క్రొత్త ఇల్లు కట్టించి ఇస్తే పీడవదలిపోతుందేమో అనుకుంటున్నాను.

గవర్నరుగారు tour వెళ్ళితే ప్రజలకు ఇబ్బంది కల్గుతోందేకాని, లాభమేమీలేదు. వారు ఒక రోడ్డున పోతారంటే, ఆ road పైన traffic ను గంటల తరబడి ఆపుచేస్తున్నారు. Traffic close చేయడం దేనికో నాకర్థంకావడంలేదు. అందరికార్లు వెళ్ళుతున్నట్లే వారికారూ పోవాలికాని, ఈ ఆర్భాటం దేనికో? అర్జంటుగా మందుతీసుకొనిపోవాలి, రోగి ప్రాణంమీదకు వచ్చిందన్నా అక్కడ ఉన్న పోలీసు పోనివ్వటంలేదు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : మేము చనిపోతున్నాము, మమ్మల్ని పోనివ్వండని ఎవరైనా అడిగారా?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అర్జెంటుగా మందుతీసుకొనిపోవాలి అంటే పోనివ్వకుండా బెజవాడలో ఆపుచేస్తే, మేము పోలీసును ఎవరితో చెప్పుకొంటావో చెప్పుకోమని; ఆ వ్యక్తిని వెళ్ళనిచ్చాము. ఈ గవర్నర్ tours నిజంగా ఒక తలనొప్పిగా తయారయ్యాయి. నిజంగా వారు ప్రజల కష్టసుఖాలు తెల్సికో

దలచుకొంటే. ప్రజలను ఊరుబయట సమావేశపరచి వారు చెప్పుకొనేది విన వచ్చు. అంతేకాని ఈవిధంగా ప్రజలకు ఇబ్బంది కలుగచేస్తూ tours చేయడం ఏమీ బాగాలేదని మీ ద్వారా మంత్రివర్గానికి, మంత్రివర్గంద్వారా గవర్నరు గారికి తెలియచేస్తున్నాను.

విశాలాంధ్ర ఏర్పడుటకు ముందే అనాటి హైదరాబాదు ప్రభుత్వము వారి ఉద్యోగస్థుల విషయంలో చాల శ్రద్ధ వహించినందుకు, రామకృష్ణరావు గారి మంత్రివర్గాన్ని తప్పకుండా అభినందించవలసి ఉన్నది. ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడే, కనీసం temporary ఉద్యోగస్థులను, permanent చెయ్యండని మేము ఆ మంత్రి వర్గాన్ని కోరాము. ఆనాడు అలాగ చెయ్యకుండ, ఈ వేళ ప్రతి రోజూ retrenchment చేస్తున్నారు ఏదో ఒక కమిటి వేసి, దానిమీద కొంత ఖర్చు పెట్టారు గనుక నామకః కొంతమందిని తీసి వెయ్యాలి గనుక చివరికి ఇప్పుడు 42 మందిని తీసివేస్తామని అంటున్నారు. Surplus staff అని ఒక ప్రక్కన అనుకుంటూ, రెండవప్రక్క కొంతమందిని చేర్చుకుంటూ ఈ విధంగా ఇంటికి పొమ్మని అనడం ఏమిటో నాకు అర్థం కావడంలేదు. వీటినిబట్టి చూస్తే ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం వారి ఉద్యోగుల విషయంలో ఏమాత్రము శ్రద్ధ వహించ లేదని చెప్పక తప్పదు. మా మాటలను వినకుండా, ఈ నాడు, చిక్కులను ఆహ్వానించారు. అంతేకాకుండా ఉద్యోగస్థులను కూడ, చిక్కులలో పెట్టారు. అందువల్లనే వారు ఈ నాడు నానా ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసు కోవాలి.

ఇకపోతే, తెలంగాణా ఉద్యోగస్థుల జీతాలు విపరీతంగా ఉన్నాయంటే నేను నమ్మను. హైద్రాబాదులో జీవన వ్యయప్రమాణం ఎక్కువగా ఉండడం వల్ల ఆంధ్రప్రాంతంకంటె ఇక్కడ కొంచెం ఉదారంగా ఉన్నాయి. ఇవేజీతాలు తమకుకూడ వర్తిస్తాయని అక్కడనుంచి వచ్చిన ఉద్యోగస్థులు ఆశించారు. అటువంటివి ఏమీ వారికి వర్తింప చెయ్యకుండ, కాకాని వెంకటరత్నంగారు చెప్పినట్లు, విద్యాశాఖలో కొంతమంది ఉపాధ్యాయుల జీతాలు తగ్గించి, contingency క్రింద ఇచ్చిన 6 రూపాయలు తిరిగి తీసికోవడం, కొంతమందిని తీసివెయ్యడం ఈలాంటివి, జరిగాయి. విశాలాంధ్రలో మొదటిసారిగా, మన శాసనసభ ప్రారంభించినప్పుడే, integrate చేసేముందు, ఈ జీతాల విషయం ఆలోచించండి అని చెప్పాము. తెలంగాణా జీతాలను ఆంధ్రలో ఉండే జీతా లను, సమన్వయ పరచి, రెండింటిని ఒక level లోకి తెస్తే లెక్కప్రకారం 50 లక్షల రూపాయలకంటే ఎక్కువ ఖర్చు కాదు. మన budget లో, 60, 66 కోట్ల రూపాయల వరకు పెరిగే పరిస్థితి ఉన్నప్పుడు ఇంత volume

of work పెరిగినప్పుడు, 50, 60 లక్షల రూపాయలను మన staff మీద ఖర్చు పెట్టడానికి ఇంత తటపటాయిస్తుంది అంటే, ఎంతో విచారకరమైన విషయం. N. G. O లకు జీతాలు పెంచేవిషయమై, ప్రత్యేకమైన పన్ను వెయ్యమంటారేమో అని ప్రజలను అడుగుతామని కొంతమంది మంత్రులు చెప్పారు. అందుకు నేను అడిగేది ఏమంటే మంత్రుల జీతాలకు, touring లకు అయ్యేఖర్చు లకోసం ప్రజలను అడిగిప్రత్యేకమైన పన్నులు వేసుకున్నామా? ఈ విషయాలన్నీ ఆలోచించకుండా, ప్రభుత్వ ఉద్యోగస్తుల జీతాలను తగ్గించి ఉంచడమే ముఖ్యం అనే ధోరణిలో ఈలాంటి ప్రశ్నలు వెయ్యడం సరియైన పద్ధతికాదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆచౌకబారు ఉపన్యాసాలకు, ప్రశ్నలకు, సమాధానం చెప్పడం ఏమంత కష్టంకాదని మనవిచేస్తున్నాను. కాబట్టి గోపాలరెడ్డిగారు వెళ్ళేముందు ఈ విషయంలో ఏమైనా చెయ్యగలిగితే, కనీసం కేంద్రంనుంచి అయినా సరే సహాయం పొంది, త్వరగా ఈ జీతాలను integrate చెయ్యాలని కోరుతున్నాను. Kurnool లో ఉన్నప్పుడు ఈ ఉద్యోగస్తులు నిద్రాహారాలు లేక, కష్టపడి పనిచేశారని, ఆనాటి ముఖ్యమంత్రిగారు, ఉపముఖ్యమంత్రిగారు వారికి compliments pay చేశారు. ఈనాడు వాళ్ళు సిగరెట్లు, కాఫీలు త్రాగుతూ తిరుగుతూ ఉన్నారని ఇప్పుడు ముఖ్యమంత్రిగారు అనడం ఎంతో విచారకరమైన విషయం. ఒక ప్రక్కన వాళ్ళను రెచ్చగొట్టి, వారిని అసంతృప్తి పరుస్తున్నప్పుడు, వారు ఈవిధంగా ఉండడంలో ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు.

తెలంగాణాలో ఉన్న service conditions ఆంధ్రలో ఉన్న service conditions లో చాల వ్యత్యాసాలు ఉన్నాయి. కొన్ని మంచి చెడ్డలు రెండింటిలోనూ ఉన్నాయి. సమగ్రంగా ఆలోచించి, ఈ రెండింటిలోనూ ఉన్న చెడును తీసివేసి integrate చెయ్యకుండా కొన్నివందల సంవత్సరాల క్రితం తయారైన rules ను తీసుకురావడం, లేక, ఇక్కడ తయారైన rules ను తీసుకురావడం అనేది ఈనాటి పరిస్థితులకు ఏమాత్రము సరిపోదని చెప్పుతున్నాను. ముఖ్యంగా accounts section లో payment విషయంలో ఎన్ని రోజులు ఆటంకాలు జరుగుతున్నాయో చెప్పలేను, గ్రామాలలో కొంతమంది contractor లు ఏమిచెబుతున్నారంటే, వారం, పది రోజులలో మాకు డబ్బు ఇస్తే, ఇప్పుడు ఉన్న schedule rate కన్నా 5% తగ్గించి, contract తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అంటున్నారు. దీనికి అంతా కారణం మీ rules & regulations లో ఉన్న లోటని చెప్పకతప్పదు. వీటిని సవరించాలంటే అనుభవం గల Chief Engineerలు, మనకు ఉన్నప్పుడు, వీళ్ళందరినీకూర్చోబెట్టి P.W.D.కి ఏలాంటి rules ఉండాలి మిగతా departments కు ఏలాంటి rules ఉండాలి

అనేది ఆలోచించి ప్రత్యేకంగా తయారు చేయించవలసిందిపోయి, ఎప్పుడో 1800 వ సంవత్సరంలో ఉన్న Madras rules తీసుకువచ్చి, ఇక్కడ వర్తింప చేస్తుంటే, తెలంగాణా ఉద్యోగస్తులకు అవి అన్నీ తెలియక, తికమక అవుతూ, సరిగ్గా పనిచెయ్యకుండా rules ను వెతకడంలోనే time వృథా చేస్తున్నారు. ఈరోజు తెలంగాణా ఉద్యోగస్తులలో అసహ్యత కలగడానికి కారణం ఇదే.

వీటిని అన్నింటినీ సవరించడానికిగాను, ముగ్గురుతో కూడినటువంటి ఏదో ఒక కమిటీని వేసినట్లుగా మేము పత్రికలలో చూశాము. దానితోపాటు ఒక Non-official కమిటీని కూడ వెయ్యవలసిన అవసరం ఉన్నదని చెబుతున్నాను.

Osmania University విషయంలో April నెల ఆఖరుకల్లా, ఒక integrated చట్టం తీసుకురావలసింది. కాని ఇంతవరకు, ఒక చట్టం లేదు సరికదా! దానిపై ఒక ఉపన్యాసం, ఒక చర్చకూడ లేవు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : అధ్యక్షా, మార్చి 30 వ తేదిన బిల్లు publish అవుతుంది. దీనిగురించి ఒక afternoon కూర్చోమంటే, వారు కూర్చోలేకుండా ఉన్నారు. అలాంటప్పుడు చట్టం ఏలాగ చెయ్యమంటారు?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : March నెల వరకు Bill publish చెయ్యలేదు. దీనిని చట్టం చెయ్యడానికి మేము ఎప్పుడు కూర్చోమని అన్నాం? మీరు చట్టం అని, ఏదైనా తీసుకువొస్తే, April మొదటి వారంలో pass చేద్దాము. మీరు ఏమి తీసుకురాకుండా, ఈ House బాధ్యత అంతా మా మీద ఎందుకు పెడతారు? April మొదటి వారంలో చట్టం pass చెయ్యడానికి కూర్చున్నట్లయితే, మా నాయకులను ఏదోవిధంగా ఒప్పించి pass చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము.

ఈ రోజు భూసంస్కరణలని పదేపదే, చెబుతున్నారు. వీటివల్ల ఎవరికీ ప్రయోజనం లేదు. ఇవి తీసుకురానందువల్ల ఎవరికీ నష్టంలేదు. ఒక్క సెంటు భూమిని ఎవరిదీ, ముట్టుకోనటువంటి Land Reforms తీసుకురాబోతున్నారు. ఇదివరకు, తెలంగాణాలో ఈ భూసంస్కరణలకొరకు, వారు ఒక చట్టాన్ని తయారుచేసారు. అది ఆధారంగా పెట్టుకొని, దానిలో ఉన్న "సీలింగ్" ను పెంచకుండా ఉంటే, భూసంస్కరణల చట్టాన్ని ఎందుకు తీసుకురావడంలేదో, బోధపడడం లేదు. 3,600 రూ. నికరాదాయంకంటే, ఎక్కువ పెట్టినట్లయితే, చాల ఇబ్బందులు వస్తాయనీ, అంతేకాకుండా పంచే భూమి ఇక ఏ మాత్రమూ ఉండదని, ఈనాడు అందరూ అభిప్రాయాలు వెలిబుచ్చుతుంటే, దానికి ఈనాడు 4 వేల రూ. నికరాదాయానికో, లేక 12 వేలకో, పెంచుకు

పోతుంటే, ఇక Land Reforms ఏమిటి? మిగిలేది ఏమిటి? ఇవ్వన్నీ ఏదో పెద్ద బ్రహ్మాండంగా చేస్తామంటే, నమ్మేది ఎవరూ లేరు.

తర్వాత మరొకవిషయము చెప్పవలసియున్నది. మిత్రులు విశ్వేశ్వరరావు గారు ఒక విషయాన్ని ప్రత్యేకంగా ఇపుడు నాదృష్టికి తెచ్చారు. నేను యీ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకరాబోతున్నాను. అది small savings ను గురించి. నిర్బంధంగా ఎక్కడా వసూలుచేయడములేదని చెప్పారు. కాని తహసీల్ గారి సంతకముతో తిరువూరు తాలూకాలోని గ్రామాధికారులకు సలహా అని ఒక కాగితము అచ్చువేయబడినది— ఈ small savings contribution రైతులు చెల్లించబడినశిస్తు మొత్తమునకు సమముగా వుండవలెను అని. ఇపుడు కరణాలు మునసబులు ఏమిచేస్తున్నారంటే చిన్నరైతులు పెద్ద రైతులు అందరుకూడా మీరు శిస్తులు ఎంత చెల్లిస్తున్నారో అంత పొదుపులో వుంచాలంటున్నారు. లేకపోతే శిస్తులు బకాయిలు పెట్టిస్తున్నారు. ముందు శిస్తుపేరిట వసూలుచేసి ఆ డబ్బును తీసికొనిపోయి బ్యాంకులో వేయండని చెప్పుచున్నారట. ఇది ఎంత న్యాయమో మంత్రిగారినే చూడమని కోరుచున్నాను. తర్వాత ఈ సందర్భములోనే నిష్పాక్షిక పరిపాలన ఏవిధంగా వుందో మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. 1957 సంవత్సరములో ఎన్నికలు జరిగినపుడు రామన్నపేటలో 27 గురు రైతులపైన 107 section క్రింద election రోజుననే కేసులు పెట్టారు. ఈనాటికి జరుగుచునేఉన్నది. వారు చద్దిమూటలు కట్టుకొని కోర్టుచుట్టూ తిరుగుతూ వారు పడేకష్టాలు ఇక్కడ కూర్చున్నవారికేమి తెలుసును. నేను ఒక వారమురోజుల క్రిందట ఒక ఉర్దూ పత్రికలో చదివాను. రైతుసంఘము organise చేస్తున్నారని రైతుసంఘమును organise చేసే కార్యకర్తమీద 110 section క్రింద కేసు పెడుతున్నారు. ఇదంతా ఏవిధంగా జరుగుతున్నదో పరికించమని మంత్రిగారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. మరొక విషయము చెప్పవలసిన అవసరముంది. Text Book కమిటీని పెట్టారు. ఈ Text Book కమిటీ అని చెప్పినదానిలో ఇంకొకpress పెట్టాలని తెలుస్తుంది. అట్లు ఇంకొకదానిని పెట్టితే దానిలో పనిచేసే సూపరింటెండెంటుకు 600 మొదలుకొని 900 వందల రూపాయిలవరకు యివ్వవలసివస్తుంది. ఇంకొక press ఎందుకు పెట్టవలసివస్తుంది? కర్నూలులో ఒక press వున్నది. హైదరాబాదులో ఒక press ఉన్నది. ఈ ప్రెస్సులనే పెద్దవిగా చేసినట్లయితే establishment charges తగ్గుతవి. ఆ ఆలోచన ఏమీలేదు. 6 వందలు మొదలు 9 వందల వరకు జీతమిచ్చి ఇంకొక ప్రెస్ పెట్టాలని ప్రయత్నము చేస్తున్నారు. ఒక ప్రక్కన staff పెరిగిపోతుందని చెప్పుతూంటారు. Staff ను తగ్గించాలని బ్రహ్మ

నందరెడ్డి కమిటీ వేశారు. Staff ను తగ్గించడానికి ఒక కమిటీని వేస్తూ ఇంకొక ప్రక్కన staff ను ఎందుకు పెంచుతున్నారో నాకేమి అర్థముకావడము లేదు. Staff ను, ముఖ్యంగా పెద్దపెద్ద ఆఫీసర్లను మాత్రము హనుమంతునితోక పెంచినట్లు పెంచినారు. ఈ రకమైన పరిపాలన ఏ విధముగాను సవ్యంగా లేదనిమాత్రము విజ్ఞప్తి చేస్తున్నాను. మరొక విషయం చెప్పి ముగిస్తాను. ఈ రోజున మనము పెద్దపెద్ద ప్రాజెక్టులు కట్టుకొంటున్నాము. ఇపుడు లంచగొండి తనాన్ని గురించి ఆలోచించవలసి వుంటుంది. ఇది ఎందువల్ల వస్తుంది, ఏ పద్ధతులలో వస్తుందని ఆలోచించాలి. టెండర్ల విషయములోను యన్. యమ్. ఆర్. విషయంలోను ఆలోచించాలి. ఎపుడో చిన్న చిన్న ప్రాజెక్టులను కట్టినపుడు ఏవో చేశారని వాటిని ఇపుడు అమలు జరుపుదామంటే అవి సరిపోవు. మేమంతా విచారించి ఏకగ్రీవంగా కె. సి. కెనాల్ రిపోర్టు ఇచ్చాము. ప్రతిపక్షంలో వుండేటటువంటి వారేకాదు, అనుభవజ్ఞులైన ఎక్బోటే లాంటివారు మాత్రమే కాదు, పిడతల రంగారెడ్డి మొదలైనవాండ్లంతా కూడా ఏకగ్రీవంగా కె. సి. కెనాల్‌నుగురించి రిపోర్టు యిచ్చారు. దానిలో కొన్ని సూచనలు చేశాము. ఎంతవరకు ఆ సూచనలను అమలుజరుపుతారో ఏమీ తెలియడము లేదు. మేము చెప్పినదానిని మంత్రిగారు ఆమోదించడము లేదన్నారు. ఎందువల్ల ఆమోదించడము లేదు ? ధానిలో జరిగినదానిని రుజువుచేయడానికి కూడా సిద్ధంగా వున్నామని చెప్పుచున్నాను. అలాంటివి ఇకముందు repeat కాకుండా చూడాలి. ఇపుడు నాగార్జున సాగర్‌ను కట్టుచున్నాము. ఈ టెండర్ల విషయంలో మా కెందుకీ బాధ అని కొంతమంది ఇంజనీర్లుకూడా చెప్పారు. ఒక Unofficial Committee ని ఏర్పాటు చేయండి, మేము ఎంత టెండర్ వుండాలనేది నిర్ణయము చేస్తాము, దానిప్రకారము, టెండర్లు call for చేయడము, తర్వాత దానిని settle చేయడం ఆ కమిటీ చేస్తుందని అన్నారు. వీటి నన్నిటినిగురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. యీ బడ్జటును discuss చేసి చిట్టచివరకు supplementary demands మనముందు పెట్టారు. వీటిలో జరిగిన ఖర్చులు ఎక్కువ భాగము వడ్డీ రేటుక్రింద ఉద్దేశింపబడినవి. ప్రభుత్వ ఉద్యోగస్థులకు కొంతమందికి 6 రూపాయలు, కొంతమందికి 12 రూపాయిలు కరవుభత్యముకొరకు కొంత allot చేసినందుకు సంతోషమే. కాని ఇది ఏ మాత్రము సరిపోదని మంత్రివర్గ దృష్టికి తీసికొస్తూ నేను చెప్పిన సూచనలను పరిగణిస్తారని ఆశిస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

*డాక్టరు బి. గోపాలరెడ్డి : అధ్యక్షా, నేననుకొన్నన్ని విమర్శలు యీ supplementary demands మీద రాలేదు. వచ్చినటువంటి విమర్శలలో చాలా

భాగము దీనికి సంబంధించనటువంటి విషయాలమీద వచ్చినవేకాని ఏ ఖర్చు అయితే యీ సంవత్సరములోనే పెట్టదలచుకొని ప్రభుత్వమువారు supplementary demands పెట్టారో ఆ పద్దులమీద ఒక్క విమర్శకూడా రానందు లకు చాల సంతోషము. అంటే అసలు విషయము మీద ఏలాంటి విమర్శలు లేవు. ఇక ఒక చిన్న బడ్జట్టు ఉపన్యాసము మాదిరిగనే యీ లోపల జరిగినటు వంటి విషయాలు అనేకము ప్రభుత్వ దృష్టికి తీసికొనిరావడానికి అనేకమంది సభ్యులు ప్రయత్నాలు చేసినారు. చాల సంతోషమైన విషయము. ఎప్పటి కప్పుడు ప్రభుత్వానికి అనేక విషయాలు చెప్పుచుండటము మంచిదే. పది విష యాలు చెప్పినపుడు వాటిలో ఒకటి రెండు జరిగినా కూడా అదంతా ప్రజా ప్రతినిధులు చేసినటువంటి సలహాలుగా ఉద్దేశింపబడి జరుగుచున్నదని అనుకో వచ్చును. అందువల్ల యీ నాడు అనేక విషయాలు చెప్పినారు. ఇవన్నియు యీనాడు చెప్పినటువంటి విషయాలు కావు. చాల సంవత్సరాలనుంచి యీ ప్రభుత్వ యంత్రాంగమును గురించి చెప్పినటువంటి విషయాలు చాల వున్నవి. ఇంకా చురుకుగా పనిచేయాలనికూడా ప్రజా ప్రతినిధులు కోరుతూవుండటము సహజమే. కాని మామూలుగా పరిపాలనలో లేనివారు అనుకున్నంత త్వరగా ప్రభుత్వ యంత్రాంగము నడవడానికి వీలులేదు. వారు యంత్రాంగములోనికి వస్తేనేకాని దానిలోవుండే యిబ్బందులు తెలియవేమోనని అనిపిస్తూవుంటుంది. బయటవుండి చెప్పవచ్చును. మేము జాబు వ్రాసినా దానికి జవాబు రావడము లేదు, 3-4 నెలలైనా కూడా, యీ ప్రాజెక్టు ఇంకా ఎందుకు తీసుకోలేదని అనిపిస్తుంది. కాని యీ యంత్రాంగములో అనేకమంది ఉద్యోగస్తులు అనేక డిపార్టుమెంట్సువారు, అనేక విషయాలను పరిశీలన చేసి ఏదైనా Project sanction చేయడమో execute చేయడమో జరుగుతుంది కాబట్టి కొంత ఆలస్యము జరుగుతుంది. అది మంచిదని నేను అనను. కాని అనివార్యమౌతుం దనే మాట నేను సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇకగవర్నరుగారు కనబడితే ఏదో ఎద్దుకు ఎర్రజండా కనిపించినట్లుంటుంది కొందరి సభ్యులకు. మద్రాసుతోకాని బొంబాయితోకాని ఇంకా ఇతరరాష్ట్రాలతో కాని పోల్చిచూచుకుంటే మన రాష్ట్రంలో గవర్నర్ మీద ఎక్కువ ఖర్చు పెట్టడము లేదు. కావలసివుంటే మీరు లెక్కలు చూచుకోవచ్చును. మన ఆంధ్ర ప్రదేశ్ జనసంఖ్యలోకాని ఆదాయంలోకాని మద్రాసు కంటే మిన్నగా వున్నప్పటికి కూడా మన గవర్నర్ గారిమీద ఎంత ఖర్చు పెట్టుచున్నామని లెక్కలు చూచు కుంటే అది చాల తక్కువే అని నేను అనుకుంటున్నాను. ఇక గవర్నర్ ఇంటి మీద అంత ఖర్చు పెట్టడము న్యాయంగాలేదని, దానికంటే క్రొత్తభవనమే నిర్మిస్తే బాగుంటుందనే విషయము వెంకటేశ్వర్లుగారు అన్నారు. ఇక్కడ

నైజాంగారి కింగ్ కోటి తప్ప వేరే రాజభవనమనేది ఎపుడూలేదు. నిన్నటివరకు నైజాంగారు రాజప్రముఖ్ గా వున్నారు. వారు వారి భవనములోనే వుంటూ వచ్చినారు. నైజాంగారితో సంబంధములేని ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు చేసు కున్నతరువాత రాజభవన మనేటటువంటి బిల్డింగ్ ఇక్కడ లేకుండా వున్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : రాజభవన్ అంటే ఎటులవుండాలో దాని వర్ణనను గురించి చెప్పండి.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : 14 రాష్ట్రాలలో 14 రాజభవన్‌లు వున్నవి. మీకు కూడా వాటిని గురించి కొంతవరకు తెలిసివుంటుంది.

[*Mr. Speaker in the Chair*]

మనరాష్ట్రానికి తగినటువంటి అంతస్థులో రాజభవనము వుండవలెను గాని ఎక్కడో ఏ బిల్డింగులోనో ఏ చెట్టుక్రిందనో పెట్టమంటే అది మన రాష్ట్రానికే అవమర్యాదచేసినట్లు ఔతుందనుకుంటాను.

గవర్నరు అంటే ఎవరు ? రాష్ట్రానికి Head అన్నమాట. ఆయన బాగా ఉంటే రాష్ట్రంకూడా బాగా ఉంటుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : చాలా simple గా ఉంటే ఆదర్శ ప్రాయంగా ఉంటుందికదా ?

డాక్టర్ బి. గోపాలరెడ్డి : ఇంతవరకు మనకు రాజభవన్ అంటూ లేదు, క్రొత్తగా రాజభవన్ నిర్మించు కుంటున్నాము. ఇందులో ఎక్కువ భాగం సిబ్బందికి ఖర్చుచేసేదేతప్ప మరొకటి కాదు. సిబ్బంది విషయమై first priority ఇవ్వవలసిందని శ్రీ త్రివేదీగారుకూడా కోరుతూ వచ్చారు. "నాకు సంబంధించిన విషయాలను కావాలంటే ఆలస్యం చేసుకోవచ్చును. నా సిబ్బంది విషయం మాత్రం ముందు ఏర్పాట్లు చేయవలసిందని" వారు కోరుతూవచ్చారు. దానికై కొంత ఖర్చు పెడుతున్నమాట నిజమే. బెంగుళూరులోను మద్రాసులోను ఉండే రాజభవన్స్ ఖర్చుతో పోల్చిచూస్తే మనం పెడుతున్న ఖర్చు చాలా తక్కువే అనుకుంటాను. పదేపదే ఎపుడు బడ్జెటు వచ్చినా, ఎపుడు సప్లిమెంటరీ డిమాండ్లు వచ్చినా గవర్నరుగారిని గురించి వారి సిబ్బందిని గురించి విమర్శనచేస్తూ కాల యాపన చేయడంవల్ల లాభం లేదని అనుకుంటాను. ఆ సమయాన్ని ప్రజలకు ఉపయోగించే విషయాలను గురించి చర్చ చేస్తే మంచిదేమో అనుకుంటాను.

*Mr. Speaker*: **They are against the existence of the Governor** అందువల్ల కాలయాపన చేస్తున్నారు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : వారుచెప్పేది రాజ్యాంగానికి వ్యతిరేకంగాఉంది.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : రాజ్యాంగానికి మార్పు తీసుకురావాలని మేము అంటున్నాము.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : అనేక విషయాలు దీనికి సంబంధించనివి వచ్చాయి. దీనికి సంబంధించిన విషయాలపై ఎలాంటి ఆక్షేపణలు, విమర్శలు రాలేదు. కొన్ని పద్దులక్రింద - అదనపు జీతాలు రు. 6 లు, రు. 12 లు,ఇవ్వడం వల్ల - ఖర్చు అయిన మొత్తాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. Heads మార్పు వల్ల కొన్ని items వచ్చాయి. అసలు విషయంమీద ఎలాంటి ఆక్షేపణ లేదు. శ్రీ కాకాని వెంకటరత్నంగారు జిల్లాబోర్డుల విషయం చెప్పారు. "మేము కృష్ణా జిల్లా బోర్డులో ఉన్నపుడు గవర్నమెంటు స్కేల్సు చొప్పున జీతాలు ఇచ్చాము. ఈనాడు వాటిని రద్దుచేసి తిరిగి లోకల్ బోర్డుల స్కేల్సు ప్రకారం ఇస్తున్నారు" అని అన్నారు. ఈ జి. వో. హైదరాబాదు వచ్చిన తరువాత ప్యాసుచేసిన జి. వో. కాదు. కర్నూలులో ఉండగానే ప్యాసు చేసినాము. దానికి ఒకటే కారణం. ఒకటి రెండు జిల్లాబోర్డులలో మాత్రమే— కృష్ణా జిల్లా, చిత్తూరు జిల్లా అనుకుంటాను— గవర్నమెంటు స్కేల్సు ఇస్తూ వచ్చారు. ఆ రెండు జిల్లాలలో ఇచ్చారు కాబట్టి మాకు కూడా ఇవ్వవలసినదని మిగతా జిల్లాబోర్డుల సిబ్బంది ఆందోళన చేస్తూ వచ్చారు. ఒకటి రెండు చోట్ల ఇచ్చారు కాబట్టి మిగతావారికి అసంతృప్తి కలుగుతూవచ్చింది. ఈ విషయాన్ని విచారించి ఈ అసంతృప్తి లేకుండాచేయడానికి అన్ని జిల్లాబోర్డులలోను జీతాలు సమానంగా ఉంటే మంచిదనే భావంతో లోకల్ బోర్డు స్కేలు ఉంటేనే మంచిదని ఆ జి. వో. ప్యాసుచేశాము. ఇంతకుముందు ఇచ్చిన డబ్బును కూడా తిరిగి వసూలు చేస్తున్నారన్నట్లు వెంకటరత్నంగారు చెప్పారు ఇంతకుముందు ఇచ్చినది వసూలుచేస్తుంటే అది ఆ చిన్న ఉద్యోగులకు కష్టంగానే ఉంటుంది. అది తప్పకుండా చూడవలసినదే. Confirm కాని వారిదగ్గరనుంచి, ఇచ్చిన జీతాలను వసూలుచేస్తున్నారు అంటున్నారు. అటువంటిదేమైనా ఉంటే తప్పకుండా చూస్తాము. అన్ని జిల్లాబోర్డులలోను ఒకే స్కేల్సు ఉంటే మంచిది. కాని కొన్ని జిల్లాబోర్డులు గవర్నమెంటు స్కేల్సు, కొన్ని లోకల్ బోర్డుస్కేల్సు యిస్తూంటే అసంతృప్తి ఎక్కువ అవుతుందే కాని సంతృప్తి కలుగదు. అన్ని బోర్డులకు శక్తి ఉన్నపుడు గవర్నమెంటు స్కేల్సునే ఇవ్వవచ్చును. అందరికి సమానత్వం కలుగచేయడానికి శక్తి లేనప్పుడు అందరూ కొంతకాలం వేచి ఉండడమే మంచిదనే భావంతో ఆనాడు ఆ మాదిరిగా చేయడం జరిగింది. వెనుక ఇచ్చినది తిరిగి వసూలుచేయడం జరుగుతుంటే మాత్రం తప్పకుండా విచారిస్తాము.

తరువాత చెరుకుమీద సెస్సు గురించి చెప్పారు. ఎక్కడైతే ఆ సెస్సును వసూలుచేశారో ఆప్రాంతంలోనే దానిని ఖర్చు చేయాలని వారు చెబుతున్నారు. అది న్యాయమైన సిద్ధాంతం కాదు. అట్లా ఐతే ఏజిల్లాకాజిల్లా, ఏ తాలూకాకు ఆ తాలూకా, ఏ గ్రామానికి ఆ గ్రామం ఎక్కడ వసూలైన డబ్బును అక్కడే ఖర్చు చేయాలని అంటారు. వెనుకబడిన ప్రాంతాలకు ఖర్చుచేయడానికి వీలే ఉండదు. చెరుకుపై సెస్సుక్రింద ఈ సంవత్సరం 80 లక్షల రూపాయలు వస్తుందని అనుకుంటున్నాము ; అందులో అధమపక్షం 20 లక్షల రూపాయలైనా ఫ్యాక్టరీలకు చుట్టుప్రక్కల ఉండే రోడ్లకోసం ఖర్చుచేయాలని జి. వో. ప్యాసుచేశారు మిగతా మొత్తం అంతా general purposes క్రిందకు వస్తుందని కాదు. Sugar-cane research, ఇతర విషయాలు చాలా ఉన్నాయి. ఇంకా మిగిలి ఏమైనాఉంటే general funds లోనికి వస్తుంది. అంటే ప్రజలందరకు ఉపయోగించే పాఠశాలలకోసమో, నీటి పారుదల ప్రణాళికల కోసమో అటువంటి సదుపాయాలకై ఖర్చు అవుతుందేకాని ఎక్కడికో పోదు. దీనిని అంతా రోడ్లకోసమే earmark చేయాలనేమాట చట్టంలోకూడా లేదు. అవసరమైతే ఆ చట్టానికి సవరణలు చేయాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఉత్తరప్రదేశ్‌లోను, బీహారులోను చెరుకుపై సెస్సు నాలుగైదు కోట్లు వసూలు అవుతుంటే అంతా general funds లోనికే పోతోంది. ఆంధ్రలో ఏదో ప్రత్యేకంగా చేశారన్నమాట లేదు. మద్యనిషేధం కావాలని ఒకరుమాత్రం కోరారు. తెలంగాణాలో కూడా మద్యనిషేధం కావాలని చిన్నప్పగారు కోరారు. ఎక్కువమంది తెలంగాణా సభ్యులు ఆ విషయమై చెబుతారేమో అని పోయిన సంవత్సరం బడ్జెటు చర్చలలోను ఈ సంవత్సరం బడ్జెటు చర్చలలోను ఎదురు చూచాను. కాని ఎక్కువమంది చెప్పలేదు. ఆంధ్రలో కూడా మద్యనిషేధం తీసివేయాలని చెప్పేవారు కొంతమంది ఉన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : చాలామంది ఉన్నారు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : చాలామంది ఉన్నారా ; సరే ; అయితే తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిష్కారం చేయవలసిన సమస్య ఇది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు-జనరల్) : ప్రాంతీయ సంఘం పరిష్కారం చేసేవరకు చిన్నప్పగారికైనా అమలుచేస్తే బాగుంటుందేమో !

డాక్టర్ బి. గోపాలరెడ్డి : చిన్నప్పగారు చెప్పినదానిలో సమంజసమైన విషయము ఉన్నది. తెలంగాణా సభ్యులలో ఎక్కువమంది ఆ రీతిగా అభిప్రాయపడి

ప్రాంతీయసంఘం నుంచి ఆ రకమైన సిఫార్సు వస్తే తెలంగాణాలో మద్య నిషేధం పెట్టడానికి ప్రభుత్వంవారు ఆలోచిస్తారు. అట్లా కాకుండా మద్య నిషేధం పెట్టినట్లయితే, మాకు వచ్చే ద్రవ్యాన్ని పోగొట్టడానికి దీనిని పెట్టినారు అని ఇదికూడా ఒక complaint గా తయారవుతుందని భయంగా ఉన్నది. చిన్నప్పగారు ప్రాంతీయ సంఘంలో ఈ ప్రస్తావన చేసి తగిన అభిప్రాయాన్ని canvass చేస్తే బాగుంటుంది అనుకుంటాను. 75 లక్షల రూపాయిలు కరువుపనులకు అని కేటాయింపుచేశారు; "మా శ్రీకాకుళంజిల్లాలో కరువువిషయమై ఎన్ని సార్లు కలెక్టరుతో చెప్పుకున్నా రిపోర్టు పంపడంలేదు. కరువుతో ఉన్న ప్రజలకేమీ జరగడంలేదని" సత్యనారాయణరాజుగారు చాలా ఆవేశంతో మాట్లాడారు. వారు అనేకగ్రామములకుపోయి చూచినట్లున్నది; ప్రత్యక్షంగా చూచారు; కలెక్టరుగారు ఏమీ వ్రాయలేదనిఆదుర్దా పడుతున్నారు. మనం ప్రజలనుపోయిచూచినపుడు మాది క్షామప్రాంతంగా పరిగణించాలని, వెనుకబడ్డప్రాంతంగా పరిగణించాలని, వెనుకబడ్డ జాతులుగా పరిగణించాలని అప్పుడప్పుడు నివాదాలు వస్తుంటాయి. మనకూ అట్లాగే కనబడుతూ ఉంటుంది జనాన్ని చూస్తుంటే. కాని కలెక్టర్లు ఆరకంగా చూడడానికి వీలులేదు. వారికి Board's Standing Orders ఉన్నాయి; ఆ ప్రకారం చేయాలి. నిజంగా కాటకం వచ్చినదనుకున్నప్పుడే తాసిల్దారులు, కలెక్టర్లు రిపోర్టు పంపుతారు. మనం నలుగురంచేరి కేకలు వేస్తూ జెండాలు చూపిస్తుంటే, ఈ తూర్పు గోదావరిజిల్లా క్షామప్రాంతం, ఈ శ్రీకాకుళంజిల్లా క్షామప్రాంతం అని చెప్పడానికి వీలుండదు.

శ్రీ ఎమ్. సత్యనారాయణరాజు : అక్కడఉండే ప్రజలు...

*Mr. Speaker :* I have not given the hon. member permission. I am not going to give permission to any one to interrupt.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : శ్రీకాకుళంజిల్లా కలెక్టరుగారు ఈ విషయమై ఉపేక్ష వహిస్తున్నారనడానికి అవకాశంలేదు. ఏ తాలూకాలో క్షామప్రాంతాలున్నాయో చెప్పివేయున్నారు. ఇచ్ఛాపురం, టెక్కలి ప్రాంతాలలో భూమిశిస్తు వసూలు వాయిదా వేసినట్లు నాకు జ్ఞాపకం ఉన్నది. శ్రీ వెంకటరావుగారుకూడా ఆ జిల్లా పర్యటనచేసి వచ్చారు. పరిస్థితులను వారు చూచారు. కలెక్టరుగారితో చర్చించారు. కలెక్టరుగారిమీద ఆరోపణ చేయడం న్యాయంగా లేదేమో అనుకుంటాను. ఫైనాన్సు కమిషన్‌వారి సిఫార్సు ప్రకారం ఈ సంవత్సరానికి 70 లక్షల రూపాయలు కేటాయించడం జరుగుతోంది. ఈ అయిదు సంవత్సరాలు సంవత్సరానికి 75 లక్షల రూపాయల చొప్పున కేటాయించి ఒక నిధిగా ఏర్పాటు చేయాలని వారు సిఫార్సు చేశారు. ఈ సిఫార్సును ప్రభుత్వంవారు అంగీకరించారు. అది వేరేనిధిగా ఉంటుంది. ఎక్కడైనా విప

రీతమైన పరిస్థితులు వచ్చినపుడు కాళహస్తిలోనో సూళ్ళూరుపేటలోనో లేక రాయలసీమలోనో శ్రీకాకుళంజిల్లాలోనో, కరువు పరిస్థితులు ఏర్పడినపుడు ఈ నిధిలోనుంచి ఖర్చుచేస్తారు. ప్రభుత్వంవారు దీనికి అంగీకరించి ప్రతిసంవత్సరము 75 లక్షల రూపాయలు కేటాయిస్తున్నారు. తరువాత నైజాంగారి డబ్బును గురించి మాట్లాడినారు. ఆయన దగ్గర చాలా డబ్బుఉన్నదని దానిని ఎవరో కాజేస్తున్నారని అందుచేత ఏదో merge చేయాలని చెప్పారు. ఈ విషయంలో మనకు ఎంతఅధికారం ఉన్నదో చూచుకోవాలి. ఎవరైనను ఆయనను మోసము చేస్తున్నట్లు మనకు complaint వస్తే ఏమైనా చర్య తీసుకోవచ్చును. ఆయన దగ్గరనుంచి ఏ complaint లేకుండా మనకు అధికారం లేకుండా చెలాయించడానికి ప్రయత్నం చేయడం న్యాయంకాదు. ఆయన మన ప్రభుత్వానికి దాదాపు 16 కోట్ల రూపాయలను అప్పుగా ఇచ్చియున్నారు. కేంద్రప్రభుత్వానికి 30 కోట్లరూపాయలవరకు అప్పు ఇచ్చియున్నారు. ఇటీవలనే ఒకాయన నాతో చెబుతూ వచ్చారు. రాష్ట్రప్రభుత్వానికి 16 కోట్లవరకు కేంద్రప్రభుత్వానికి 32 కోట్లవరకు అప్పు ఇచ్చారని హిందూదేశంలోని అందరు సంస్థానాధీశ్వరులు కలిసినా ఇంత మొత్తాన్ని ప్రభుత్వానికి అప్పుగా ఇవ్వలేదని చెప్పారు.

సౌరాష్ట్రంలోనూ మహారాష్ట్రంలోనూ తదితరప్రాంతాల్లోనూ దాదాపు 2, 3 వందలమంది సంస్థానాధీశులున్నారు. వారందరూ కలసి ఎంత మొత్తమిచ్చారో దానికన్నా కూడ నైజాంగారు ఎక్కువ మొత్తమిచ్చారని ఒకరు నాతో అన్నారు. వాస్తవమే అనుకుంటాను. ఈ డబ్బుమీద ఒకటిన్నరశాతం వడ్డీమాత్రముంటుంది. అందువల్ల ఎవరిదగ్గరో ఎంతోధనమున్నది. అది దుర్వినియోగమవుతున్నది. కాబట్టి దానిని మనం స్వాధీనపరచుకోవాలనడం న్యాయం కాదు. ఆ డబ్బు ఎక్కడున్నది ఏ విధంగాఉన్నది కేంద్రంవారు చూచుకుంటారు. సంస్థానాధీశులకు కేంద్రప్రభుత్వంవారి వాగ్దానాలున్నాయి. అందువల్ల మనం సంస్థానాధీశులను విమర్శించడం వారివద్ద ఉన్న మొత్తాన్ని తీసుకోవాలనడం న్యాయంకాదేమో. కారణంలేకుండా సంస్థానాధీసుల ఆస్తిపాస్తులను స్వాధీనం చేసుకోవాలనడం న్యాయంకాదనుకుంటాను.

యన్.జి.ఓ. ల విషయం చాలమందిచెప్పారు. కాంగ్రెసు వారూచెప్పారు. ప్రతిపక్షంవారూ చెప్పారు. గోపాలరెడ్డిగారు ఎంతసేపూ డబ్బు వసూలు చేయడమేగాని ఖర్చువిషయంలో వారికి ఆసక్తిలేదు, ఉత్సాహంలేదు, అనే మాట కూడవచ్చింది. వారు వెళ్ళిపోయేలోపల యన్. జి. వోస్ కు ఏదైనా సహాయం చేస్తారేమోనని ఆశిస్తున్నామని కొందరు చెప్పారు. శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు గారు ఆంధ్ర—తెలంగాణా ప్రాంతాలలో ఉన్న జీతాలకు సమన్వయం చేయా

లన్నారు. యన్. జి. వోస్ విషయంలో ఎప్పుడూ చెబుతున్న పాతపాటే ఇది. కొత్తవిషయంకాదు. ప్రతిసంవత్సరం బడ్జెటు చర్చలసందర్భంలో ఈ విషయం వస్తూన్నది. ఎంతసేపు జీతాలు ఎక్కువచేయండి అని చెప్పడమేగాని ఎక్కువ చేయుటకు డబ్బెక్కడనుంచిరావాలి అనుమాట ఎవరుచెప్పరు. ఇటీవల చిన్న ఉద్యోగుల కరువుభత్యం 6 రూ. లు అధికంచేశాం. ఇందువల్ల 160-170 లక్షల రూపాయలు ఖర్చవుతుంది. ఐతే కేంద్రంవారినుంచి కొంతవస్తుందను కోండి. అదివేరేవిషయం. మొత్తంమీద 160 లక్షల రూ. లు ఈ 6 రూ. ల అదనపు కరువుభత్యంవల్ల అవుతుంది. ఇంతేకాక సికింద్రాబాదు హైద్రాబాదు లలో ఉండువారికి ఇంకొక 6 రూ. లు అదనంగా ఇస్తున్నాం. మద్రాసురాష్ట్రంలో చేసినట్లుగా మనం కూడ 12 రూ. లు రాష్ట్రమంతా ఇస్తే ఇంకా 150 లక్షలు ఖర్చవుతుంది. ఈ 6 రూపాయిలైనా ఉద్యోగులకు తక్కువగానే కనపడుతుంది. ఏదో ఇచ్చారులే ఆరు రూపాయలని వారికి తేలికగా కనపడుతుంది. కాని దీని వల్ల రాష్ట్రప్రభుత్వానికి సాలుకు 150 లక్షల రూ. ల పైబడి ఖర్చవుతుంది. ఈడబ్బు ఎక్కడనుంచి తీసుకురావాలి. ఉద్యోగులకు జీతాలు పెంచా లంటే ప్రజలకు మనం చేయవలసిన కొన్ని పనులు విరమించుకోవలసి వస్తుంది. లేకుంటె చేయదలచుకున్న కొన్ని పనులు వాయిదా వేయవలసి ఉంటుంది. లేకపోతే అదనంగా పన్నులు వేయవలసివస్తుంది. అటువంటి పరిస్థితులలో వారికి న్యాయము చేయలేకపోతున్నాము. చేయకూడదనిలేదు. వారికి జీతాలు పెంచవలసిందే. వారందరూ కూడ సంతోషిస్తారు. ఇంకా ఎక్కువ ఉత్సాహంతో వారు పనిచేయవచ్చుకూడ. ఐతే ఈ 150 లక్షల రూ.లు ఎక్కడనుంచి తేగలం ? ఏపనులు మనం విరమించుకుంటామనే ప్రశ్నలు ఉదయిస్తూంటాయి. వీటికి సమాధానం రాలేదు. చెప్పడం తేలికే. కానిస్టేబుల్సుకు 30-40 రూ. లే ఇస్తున్నారు. కనుక వారి జీతాలు పెంచమని అనవచ్చు. మన ప్యూన్సుకు కూడ గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు వారి ప్యూన్సుకు ఇచ్చేటంత జీతాలు ఇవ్వమనవచ్చు. ఆవిధంగా చెప్పడం చాల తేలికయినపని. ఈ సలహాలను అమలుకు తేవడానికి ఎన్ని లక్షల రూ. లు కావాలి. ఆ లక్షలు ఎక్కడనుంచి తేవాలి. ఏ కార్యక్రమాలను విరమించాలి అనునది తీర్మానించడం చాలా కష్టమయిన పని. అదొక పెద్ద సమస్య. దీనికి సరిఅయిన సమాధానం మన పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి వద్దనుంచి మాకు రాలేదు. వారి కామ్రేడ్సు దగ్గరనుంచి కూడ రాలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : చాలా తడవలు చెప్పాము.

డాక్టరు బి. గోపాలరెడ్డి : ఎన్నిచెప్పినప్పటికి అది వారికే అర్థంకావడం లేదేమో ననిపిస్తున్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అర్థం అయినా అర్థం కానట్లు వారు నటిస్తున్నారు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : పన్నులు ఎక్కువ చేయాలా లేక ప్రజలకు చేస్తున్న పనులు విరమించాలా ? అను విషయాల గూర్చి మనం తీర్మానించు కోవాలి. మూడవ మార్గంలేదు. పన్నులు వేయుటకు కలవాళ్లెవరూ మిద్దెమీద కూర్చున్నారని, మేడమీద కూర్చున్నారని వారిని జుట్టు పట్టుకొని క్రిందకు లాగితే చాలా డబ్బు వస్తుందని చెప్పడం చాలా తేలిక, ఐతే అలా మిద్దెమీద, మేడమీద కూర్చున్నవారు ఎవరు ? అట్టివారు నాకు కనపడడంలేదు. మాకు కనిపించేది చిన్న రైతులు. మనకున్న అధికారం కూడ వారివరకే. పెద్దకంపె నీల వారినిగాని, పెద్ద పెద్ద వ్యాపరస్థులనుగాని, ఇన్‌కంటాక్సు చెల్లించేవారిని గాని మనం ముట్టుకొనుటకు వీలులేదు. మనకు అధికారమున్నంతవరకు మనము వసూలు చేసుకోవలసిఉంటుంది. ఈనాడు యన్. జి. ఓ. లకు జీతా లివ్వలేకపోవడానికి కారణం హృదయం లేకకాదు. ఇతర ప్రభుత్వ ఉద్యోగు లతోపాటు వారికి కూడ జీతాలిస్తే మంచిదను ఉద్దేశం నాకు కూడ ఉంది. కాని డబ్బు ఏవిధంగా సమకూర్చడమన్నదే సమస్య. ఇప్పుడు బడ్జట్టులో కొంత మిగులున్నదికాబట్టి ఇప్పుడయినా ఇవ్వకూడదా అని శ్రీ జాలయ్య గారు చెప్పారు. ఇంకొకవైపు శ్రీ నాగినేని వెంకయ్యగారు మాట్లాడుతూ ప్రభుత్వంవారికి పన్నులు వసూలు చేయటం తెలుసుగాని వాటిని సరిగా ఖర్చు పెట్టటం తెలియదన్నారు. దుబారా అవుతున్నదన్నారు. మంత్రు లేమిచేస్తున్నా రని వారడిగారు, ఇవన్ని కొత్తసమస్యలుకావు. పాతసమస్యలే. శ్రీ వెంకటేశ్వర్లు గారు 1946 నుంచి ఏపాట పాడుతున్నారో అదేపాట యీనాడూ వినిపిస్తున్నది. మేముకూడ వెనుకటి పాటే పాడుతున్నాము. బహుశః దానిని తప్పించడానికి వీలులేదేమోననిపిస్తున్నది. నేను మొదట బడ్జటు చర్చకు సమాధానమిస్తు న్నప్పుడుకూడ చెప్పాను. ఈ సంవత్సరం కొద్ది మిగులు కనిపించినప్పటికీకూడ యీ ప్లాను పిరియడులో 4 వ 5 వ సంవత్సరములలో మనము చాలా గడ్డు అయిన పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తున్నది. వాటిని ఎదుర్కొనడానికి మనము కొంత ద్రవ్యము పోగుచేసుకోవలసిఉంటుంది. అందుకు ఇప్పటినుంచి యత్నాలు చేసుకోవలసి ఉందని హెచ్చరిక చేస్తున్నాను. ఈ విషయాన్ని ప్రతిపక్షసభ్యులుగాని, కాంగ్రెసు పార్టీవారుగాని ఆలోచనలో పెట్టుకుంటారని నేను ఆశిస్తున్నాను.

సిబ్బందికి జీతాలు ఎక్కువచేయమంటే గోపాలరెడ్డిగారికి ద్రవ్యము కనబడదుగాని నానాటికి ఉద్యోగుల సంఖ్య పెంచి వేస్తున్నారని కొందరు చెబుతున్నారు. ఇందులో కొంత యధార్థమున్నది. ఈ సంవత్సరం రెవిన్యూ ఎకౌంట్సుక్రింద 57 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. అయితే వచ్చే సంవత్సరం 62 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టదలచాము. అంటే 5 కోట్లు ఎక్కువ ఖర్చు చేస్తామన్నమాట. మనము కేపిటలు ఎక్స్పెండిచరు ఆ యేటి కాయేడు ఎక్కువ చేస్తున్నాము. దీనితోబాటు సిబ్బందిఖర్చుకూడ పెరుగుతుంది. సిబ్బంది లేనిదే ఎన్నో కార్యక్రమాలు అమలు చేయడం కష్టమవుతుంది. ఒక చోట ఒక పాఠశాల పెట్టాలంటే ఉపాధ్యాయులను నియమించాలి. హాస్పటలు పెడితే డాక్టరును, కాంపౌండరును, మిడ్ వైఫ్‌ను ఏర్పాటు చేయాలి. క్రొత్త స్కీములు ఇన్ వెస్టిగేటు చేయాలంటే ఇంజనీర్లు కావాలి. వీరందరు లేకుండా యీ పనులు అమలు కావు. ఎంతో డబ్బు దానంచేస్తేతప్ప లేదా సముద్రంలో పారవేస్తే తప్ప ఉద్యోగస్తులు లేనిదే ఆ డబ్బు సద్వినియోగమై పథకాలు అమలు జరగవు. అందువల్ల హెచ్చు కార్యక్రమాలు అమలుచేస్తున్నకొద్దీ సిబ్బంది ఖర్చుకూడ తదనుగుణంగానే పెరుగుతుంది, యీనాడు మన ఆంధ్ర దేశంలో ఉన్న ఇంజనీరింగు సిబ్బంది వెనుకటి కాంపోజిట్ మద్రాసు స్టేటులో ఉన్న సిబ్బందికన్న హెచ్చుగా ఉండవచ్చు. ఇరిగేషనుమీద, ఎలక్ట్రిసిటీ శాఖమీద మనం అమలుపరచే పథకములనుబట్టి హెచ్చుగా ఖర్చుపెట్టవలసి ఉంటుంది. అందువల్ల సిబ్బంది పెరుగుతున్నదని ఎవరూ విచారింపనక్కరలేదు. ఈనాడు తెలంగాణాకు కేటాయించిన మొత్తాలు ఖర్చుకావడంలేదని కొందరు మిత్రులు విమర్శిస్తున్నారు. ఇందుకు కారణం తగినంత సాంకేతిక సిబ్బంది లభ్యం కాక పోవడంచేతనేనని మనవి చేస్తున్నాను. సిబ్బందిని పెంచటం కొంతవరకు అవసరం. లేకపోయినట్లయితే మనం అంచనాలు వేసిన మొత్తాలు అంకెలు గానే ఉండిపోతుంది గాని భూమిమీదికిరావు. ఈ నాడు ఎన్. జి. ఒ. ల జీతాలు పెంచే విషయంలే ఎంతవరకు సాధ్యమో అంతవరకు జరుగుతుంది. కర్నూలు నుంచి వచ్చిన తరువాత కొన్ని తరగతుల సిబ్బందికి 6 రూ. ల కరువుభత్యం అదనంగా ఇచ్చాము. సికింద్రాబాదు, హైదరాబాదు నగరములలో ఉండు వారికి ఇంకొక 6 రూపాయలు కూడ ఇచ్చాము. ఉపాధ్యాయుల నిమిత్తం 34 లక్షల రూ. లు అదనంగా ఖర్చు చేస్తున్నాం. ఇదంతా కర్నూలునుంచి వచ్చిన తరువాత చేసిన హెచ్చింపే. గ్రామోద్యోగుల జీతాలు పెంచాము. ఇవన్నీ తీసుకుంటే దాదాపు 3 కోట్ల రూపాయలు అవుతుందేమోనని పిస్తున్నది. అందువల్ల ఏమో ఊరకనే ఆక్షేపణచేస్తే ప్రయోజనం లేదేమో నని పిస్తున్నది.

తెలంగాణా జిల్లాలలో అన్ని తాలూకాలలోనూ హైస్కూళ్ళు లేవని క్రిష్ణమాచారిగారు చెప్పారు. ఆ విషయము తప్పకుండా పరిశీలించాలి. ఏ తాలూకాలోనూ హైస్కూలు లేకుండా ఉండకూడదనే విశ్వాసము కలవాడిని నేను. ఆంధ్రప్రదేశ్‌లో ఏతాలూకాలోగాని కనీసము ఒక హైస్కూలు లేదు—అనేమాట లేకుండా చేయడానికి ప్రభుత్వము ప్రయత్నము చేస్తుంది. మద్రాసు ఉమ్మడి రాష్ట్రములో మేము ఉన్నప్పుడు ఆమాదిరిగా ప్రయత్నము చేశాము. తెలంగాణాలో హైస్కూళ్ళు లేని తాలూకాలు 7,8 ఉన్నవేమో. ఏమైనప్పటికి 1958 సంవత్సరములో కాకపోయినా 59 లో అయినా ప్రతి తాలూకాలోనూ హైస్కూలు ఉన్నది—అని అనిపించుకోడానికి ప్రయత్నము చేయవచ్చును. ఆ విషయములో ప్రభుత్వము శ్రద్ధ తీసుకుంటుంది.

పులిచింతల విషయము రామస్వామిరెడ్డిగారు చెప్పారు. నాగార్జునసాగర ప్రాజెక్టుకే, కావలసిన డబ్బు సమయానికి సమకూర్చుకోలేకుండా ఉన్నాము. కేంద్ర ప్రభుత్వము వారుకూడా యివ్వలేక పోతున్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలములో రు. 50 కోట్లు ఇస్తే అయిదారు సంవత్సరములలో చాలవరకు పూర్తిచేస్తామని మన ఇంజనీర్సు అంటున్నారు. మేముకూడా ప్లానింగు కమీషనును అడిగాము. వారు యావద్భారత దేశమునకు లెక్కలు వేసుకొని, వారికున్న శక్తిసామర్థ్యాలు చూచుకొని, నాగార్జునసాగరు ప్రాజక్టుకు రు. 32 కోట్లకన్న ఎక్కువ యివ్వలేమని చెప్పారు. ఈ కష్టాలన్నీ వున్నాయి. ఈ పరిస్థితులలో పులిచింతల ప్రాజెక్టునుకూడా తీసుకుంటే ఎంత యిబ్బంది అవుతుందో ఆలోచించండి. ఇంకా చాలాకాలమువరకు మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఇర్రిగేషన్ ప్రాజెక్టుకు ఎంతైనా డబ్బు ఖర్చుపెట్టవలసి వస్తుంది. ఇప్పటి మద్రాసు స్టేటుకు సంబంధించి ఇర్రిగేషనుకు ఖర్చు పెట్టుకొనుటకు వారికి అవకాశమే లేదు. ఆంధ్రప్రదేశ్, కేరళ స్టేట్సు నీరు ఇస్తేతప్ప ఇర్రిగేషన్‌మీద ఖర్చుపెట్టే అవకాశములేదని కామరాజనాడార్‌గారు చెప్పారు. మనకు 15, 20 సంవత్సరాలకు కావలసిన స్కీములు ఉన్నవి. జలసమృద్ధి, బాగా ఉన్నది. దానిని పూర్తిగా మనము వినియోగించుకోవాలి. ఒక ప్రాజెక్టు తరువాత ఒకటి తీసుకోవాలి. పులిచింతల ప్రాజెక్టువల్ల మనకు వెంటనే Return వస్తుంది అనుకున్నప్పటికి మన ఆర్థిక పరిస్థితులుకూడా ఆలోచించుకోవలసియుంటుది.

శ్రీకాకుళం ప్రాంతము పరిస్థితులగురించి రామలుగారు చాలా ఆవేశంతో చెప్పారు. "మేము ఒరిస్సాస్టేటులో ఉంటే మా వంశధారా ప్రాజెక్టుపూర్తివుండేదేమో, మేముకూడా తెలంగాణా మాదిరిగా రీజినల్ కౌన్సిలును కోరిఉంటే ఆ పనిజరిగి ఉండేదేమో" అని నిరాశాపూరితముగా చెప్పారు. అంతనిరాశ పడవల్సి

సిన అవసరములేదు. వంశధార ప్రాజెక్టును ఆలస్యము చేయాలనే కుతూహలము మాకు లేదు. దానికి ప్లానింగులో కూడా provision ఉన్నది. దానిని గురించి ఒరిస్సాకు, మనకు ఉన్న ఇబ్బందులను తీర్చుకోడానికి ప్రయత్నము చేసి వారి అంగీకారముతో మనము చేసుకొనవలసిఉన్నది. వారిని తిరస్కరించి త్రోసిపుచ్చి మనమేమీ చేయజాలము. తుంగభద్ర ప్రాజెక్టు ప్రారంభమునకు కూడా అటువంటి చిక్కులేర్పడినవి. తుంగభద్ర ప్రాజెక్టును గురించిన రిపోర్టు 1892 లోనే వచ్చినది, కాని ఆ సమస్య మూడు రాష్ట్రములకు, — అప్పటి మద్రాసు ప్రభుత్వము, బొంబాయి ప్రభుత్వము, హైద్రాబాదు ప్రభుత్వములకు సంబంధించి ఉండెను. ఆ మూడు రాష్ట్రములు సంప్రదించుకొని ఒక అభిప్రాయమునకు వచ్చి ప్రాజెక్టుపని ప్రారంభించుటకు చాలా సంవత్సరములు పట్టినది. 1944 వరకు శంకుస్థాపన చేయలేకపోయారు. 1938 లో హైద్రాబాదు మినిష్టర్సు మద్రాసుకు వచ్చారు. యాకుబ్ హుస్సేన్‌గారు ఇక్కడకు వచ్చి మాట్లాడారు. చివరకు రాజగోపాలాచారిగారి time లో ఆ సమస్యలన్నీ పరిష్కరించారు. క్రమేణా చిక్కులు అన్నీ తీరి 1944 లో తుంగభద్ర ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగినది. అదే విధంగా ఏ విషయమైనా, ఇతర రాష్ట్రములతో కూడా సంబంధించినదై ఉన్నప్పుడు కొంత time తీసుకుంటుంది. అదేవిధముగా ఇప్పుడు రాజోలిబండ విషయము ఉన్నది. ఒక గవర్నమెంటుకు, ఇంకొక గవర్నమెంటుకు మధ్య మనము అనుకున్నంత త్వరలో సమస్యలు పరిష్కారము కావు ఏ ప్రభుత్వమువారు ఆ ప్రభుత్వమునకు సంబంధించిన ప్రజలకు ఎక్కువ లాభము కలిగేటట్లు ప్రయత్నిస్తూ ఉంటారు. మైసూరు ప్రభుత్వము అయినా సరే, మన ప్రభుత్వము అయినాసరే ప్రజలకు ఎక్కువ లాభము కలిగేవిధము చూస్తూ ఉంటారు. ఈ మాదిరిగా కొంత ఆలస్యము జరుగుతూ ఉంటుంది. ఏ విషయమును ఈ ప్రభుత్వము ఉపేక్షించి ఊరుకొనుట లేదు. నాకు బాగా తెలుసు—శ్రీకాకుళము జమీందారి area, అనేక దినాలుగా అక్కడి ప్రజలు అవస్థలు పడ్డారు. వారికి సేవచేయవలసిన భారము అందరిమీద ఉన్నది. అక్కడి గ్రామ పరిస్థితులేగాని, చెరువుల మరమ్మతులే గాని, స్కూల్సు విషయమేగాని ఎక్కువ శ్రద్ధ వహించి సౌకర్యములు కలిగించవలసినదే. శ్రీకాకుళము జిల్లాలో గత పది సంవత్సరములలో ఎన్ని హైస్కూల్సు వచ్చాయో లెక్కవేస్తే చాలా ఆశ్చర్యము కలుగుతుంది. నాకు తెలిసినంత వరకు పూర్వము ఆ జిల్లాలో రెండు హైస్కూళ్ళు మాత్రమే—శ్రీకాకుళములోనూ, టెక్కలిలోనూ ఉంటూ వచ్చినవి. ఈ నాడు 28, 30 హైస్కూల్సు వరకు ఉన్నవి. ఇది చిన్న విషయము కాదు. కాబట్టి శ్రీకాకుళము జిల్లాను పైకి రాకుండా దబాయించి అణచిపెడుతున్నామని ఎవరూ అనుకో కూడదు.

ఏపనికైనా ద్రవ్య లోపమువల్లనే ఆలస్యము అవుతూ ఉంటాయి. తెలంగాణానుగాని, రాయలుసీమనుగాని, (శ్రీ)కాకుళము ప్రాంతముగాని, అభివృద్ధి కాకుండా ఉంచాలనే ఉద్దేశ్యము ఎవరికిలేదు. కాబట్టి రాములుగారు ఈ పరిస్థితులన్నీ దృష్టిలో పెట్టుకుని ఉదారంగా చూడాలని కోరుతున్నాను. ఒరిస్సా స్టేటులో ఉంటే వంశధార ప్రాజెక్టు వచ్చియుండేదేమో అని అనుకొనుట పొరపాటు. ఎవరైనా ఈమాట వింటే ఇంకా చిక్కులు ఎక్కువ అవడానికి వీలున్నది. ఇప్పటికే, Orissa Assembly Members అందరూ శెక్కలి తమకు రావాలని ఆందోళన చేస్తున్నారు. ఈమాట తీసుకొని, "శెక్కలివారంతా మాలోకిరండి, ఇప్పుడే వంశధారను ఇస్తాము" అని Promise చేస్తారు. promise చేయడము తేలికేకాని నిర్వహించడము ఆలస్యము అవుతుంది. కాబట్టి ఈ ప్రభుత్వము ఏమీచేయుటలేదనే నిరాశాభావము పెట్టుకొనకూడదని మనవిచేస్తున్నాను.

ఈ supplementary demands ను గురించి మొత్తముమీద ఎలాంటి విమర్శరాలేదు. అనేక విషయాలు చిన్న బడ్జెటు discussion మాదిరి, ప్రభుత్వము చేసే ఆలస్యాలు గురించి లంచగొండితనాన్ని గురించి ఇటువంటి విషయములు ఈ సందర్భమును పురస్కరించుకొని, గౌరవ సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినందుకు సంతోషము. జిల్లాలోని స్థానికవిషయములు ప్రభుత్వ దృష్టికి పదేపదే తీసుకురావడము మంచిదే. చెడు ఏమీలేదు. సభ్యుల కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారేగాని ఇంకొక విషయముకాదు. వారందరికి నా నమస్కారములు. ఈ సందర్భములో కొందరు నా విషయంగా, కొన్నిమాటలు చెప్పారు. వారందరికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

*DEMAND No. III — Stamps Administration - Rs. 7,43,000*

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 7,43,000 for Stamps Administration by Rs. 100

(కాపీయిస్ట్స్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ గారిని పత్రికా ప్రకటన కావించిన నేపమున వారు రూల్సు ప్రకారము ప్రభుత్వ ఉద్యోగులలో లెక్కించబడిన వారైనను పనినుండి తొలగించిన ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 7,43,000 for Stamps Administration by Rs. 100

(అవసరమయిన స్టాంప్స్ తాలూకా ట్రెజరీ ఆఫీసులలో స్టాకు ఉంచలేని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 7,43,000 for Stamps Administration by Rs. 100

(న్యాయము ప్రసాదించు మార్గముల సంబంధమయిన స్టాంపుల విలువల పెంచు విధానములను విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 7,43,000 for Stamps Administration by Rs. 100

(కాపీయిస్ట్ వర్కర్సు యూనియన్ వారి కోరికలు మన్నించని విధానమును విమర్శించగలందులకు)

The motions were negatived.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 7,43,000 for Stamps administration by Rs. 100

(తెలంగాణాలో ఇంకా ఒ. యస్. స్టాంపులే అమలులో ఉండడం, ఇవి అవసరమయిన డినామినేషనులు లేక ప్రజలు ఎక్కువ ఖరీదులవి తక్కువ డినామినేషను స్టాంపులు బదులు పెట్టవలసిరావటంవల్ల కలుగుచున్న చిక్కులకు దృష్టికి తెచ్చుటకు)

*Sri S. V. K. Prasad* : Sir, I demand a division Sir.

The House then divided :

Ayes : 27; Noes : 90

The motion was negatived.

*DEMAND No. IV— Forest Department - Rs.* 2,32,800

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 2,32,800 for Forest Department by Rs. 100

To impress upon the Government to allot the forest lands to the poor landless villagers of Bodanam, Gopalapuram, Kompalli, Chityala Yamajigudem in the Kompalli Reserve Forest for cultivation as they are not found useful for regeneration of forests.

The motion was negatived.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 2,32,800 for Forest Department by Rs. 100

(దేశ వెన్నెముక అయిన రయితులకు వ్యవసాయము మరియు గృహ అవసరాలకై కనీస కలపనయిన యిచ్చు ఆలోచనలేని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 2,32,800 for Forest Department by Rs. 100

(వ్యవసాయ పశువులకై గడ్డి మేపుటకు ఏ కనీస అడవిస్థలము కేటాయించని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 2,32,800 for Forest Department by Rs. 100

(సంవత్సరాల తరబడి సాగుచేయుచున్న వ్యవసాయదారుల అడవి భూములను పట్టాలపై యివ్వని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 2,32,800 for Forest Department by Rs. 100

(వ్యవసాయదారులు మరియు గొల్లల, లంబాడీల మొదలయిన వారి నుండి ఉద్యోగులు దక్షిణలు పుచ్చుకొన్నను ప్రభుత్వము ఉపేక్షించువిధానము విమర్శించుటకు)

The motion was negatived.

*DEMAND No. VII—General Sales Tax and Other Taxes and Duties Administration - Rs. 9,35,200*

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 9,35,200 for General Sales Tax and Other Taxes and Duties Administration by Rs. 100

To criticise the policy of the Goveranment in not yet constituting the State Sales Tax Advisory Committe.

The motion was negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 9,35,200 for General Sales Tax and Other Taxes and Duties Administration by Rs. 100

(కేంద్రప్రభుత్వమువారు మిరప ఇనుబండారములపై పన్ను తీసివేయమని కోరినను ప్రభుత్వము పట్టించుకోని విధానమును విమర్శించగలందులకు.)

To reduce the allotment of Rs. 9,35,200 for General Sales Tax and Other Taxes and Duties Administration by Rs. 100

(సేల్సుటాక్సు అధికారులకు విచక్షణలేకుండా ప్రజలకు అవమానకరమగు మరియు లంచగొండితనముకు దోహదమొసంగు అధికారములిచ్చు ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 9,35,200 for General Sales Tax and Other Taxes and Duties Administration by Rs. 100

(సేల్సుటాక్సుతో రాబడు సుమారు 10 కోట్లు ఆదాయమును తెలంగాణాలో మద్యపాన నిషేధమునకై ఖర్చుచేయని ప్రభుత్వవిధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 9,35,200 for General Sales Tax and Other Taxes and Duties Administration by Rs. 100

(స్వయం రైతు చెరుకు పండించి స్వయం గానుగ ఆడించి బెల్లం తయారు చేసినదానిపై సేల్సు టాక్సు తీసుకొను ప్రభుత్వ విధానమును విమర్శించగలందుకు)

The motions were negatived.

## *DEMAND No. IX—Heads of State, Ministers and Headquarters Staff - Rs.* 10,50,600

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 10,50,600 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

(To criticise the attitude of the Government in retrenching the staff of the Secretarait and other offices as per the recomendation of Economy Committee before it is presented to the Legislature and threadbare discussion have taken place.)

To reduce the allotment of Rs. 10,50,600 for Heads of States, Ministers and Headquarters Staff by Rs. 100

(To criticise the Government in stopping the Election of District Boards even after spending a substantial amount on preparing many electoral rolls in old Andhra State districts.)

To reduce the allotment of Rs. 10,50,600 for Heads of States, Ministers and Headquarters Staff by Rs. 100

To criticise the Government in not constituting a Committee for each Department to go into the whole working and suggest ways and means to scrutinize the work and good implementation at less cost.

The motions were negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 10,50,600 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

(ప్రజామంత్రులు తమ వేతనములు తగ్గించక లోగడకంటె ఖర్చులు మరి మరి హెచ్చించుకొను ప్రభుత్వవిధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 10,50,600 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

(స్టేట్ సెలూన్సు పై 32,000 మరియు మంత్రుల యిండ్లకై ప్రజాద్రవ్యమును నిర్దాక్షిణ్యముగా వ్యయపరచు ప్రభుత్వవిధానముపై విమర్శించుటకు)

To reduce the allotment of Rs. 10,50,600 for Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

(మంత్రుల మరియు హెడ్ క్వార్టర్సు స్టాఫుపై అనవసరమయిన ఆడంబర వ్యవహారములపై వ్యయపరచు ప్రభుత్వవిధానమును విమర్శించగలందులకు)

The motions were negatived.

*Mr. Speaker*: The question is:

To reduee the allotment of Rs. 10,50,600 for Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

(సెక్రటేరియేట్ రెవిన్యూబోర్డులో ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులఖాపతు ఫైల్సును త్వరగా సర్క్యులేటు చేయలేక పోవుటచే కలుగు యిబ్బందులును గురించి, ముఖ్యంగా జనగాం తాలూకా పెదసంగర గ్రామపు హరిజనుల బంచరాయికి సంబంధించిన దరఖాస్తును డిస్పోజ్ చేయుటలో గల ఆలస్యాన్ని దృష్టికి తెచ్చుటకు)

To reduce the allotment of Rs. 10,50,600 for Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

వరంగల్లు జిల్లాలో నర్సంపేట మల్టిపర్పసు సి. డి. బ్లాకు, ములుగు పోస్టు ఇన్‌టెన్సివ్ బ్లాకు మహబూబున యన్. యి. యస్. బ్లాకుల అడ్వయిజరీ కమిటీలను పాలక పార్టీఅనుయాయులతోనే ప్లానింగు డిపార్టుమెంటు నింపటం ప్రతిపక్షాలకు సక్రమస్థానాన్ని కలిగించక పోవటం)

The motion was negatived.

*DEMAND No. X—State Legislature - Rs.* 70,000

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 70,000 for State Legislature by — Rs. 100

To impress upon the Government to see the reply of the nterpellation is received by the legislature with the admittance of the Speaker.

The motion was negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 70,000 for State Legislature by — Rs. 100

(ప్రతి యం. యల్. ఎ.కు ఒక కనీస గృహావసతి కల్పించలేని ప్రభుత్వ విధానమును ఖండించగలందులకు.)

To reduce the allotment of Rs. 70,000 for State Legislature by — Rs. 100

(లెజిస్లేచరు భవనంలో మరో టెలిఫోను యం. యల్. ఎ. లకై నెలకొల్పలేనటువంటి ప్రభుత్వ అసమర్థతను విమర్శించగలందులకు.)

To reduce the allotment of Rs. 70,000 for State Legislature by — Rs. 100

(యం. యల్. ఎ. ల వసతి గృహనిర్వహణ, పరిశుభ్రత, నల్లులబాధ మొదలయిన పరిశుభ్రతపట్ల చిన్నచూపుతో చూడు ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు.)

The motions were negatived.

*DEMAND No. XI—District Administration and Miscellaneous* Rs. 14,38,600

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 14,38,600 for District Administration and Miscellaneous by — Rs. 100

To criticise the policy of the Government to appoint a Committee to go into the working of the Taluq offices, their staff, workload, and to suggest a scheme taking into consideration of the new administrative responsibilities, planning, statistics and other dovelopmental activities.

The motion was negatived.

*Mr. Speaker*: The question is ;

To reduce the allotment of Rs. 14,38,600 for District Administration and Miscellaneous by Rs. 100

To discuss the slackness of work of District Collectors and their staff.

The motion was negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 14,38,600 for District Administration and Miscellaneous by Rs. 100

(తెలంగాణా తాలూకా కేంద్రాలకు ఆర్. ఐ. ఫిర్కా పెద్దగ్రామాలకు రోడ్లు వేయించని ప్రభుత్వ విధానమును ఖండించగలందులకు)

To reduce the allotment of Rs. 14,38,600 for District Admini stration and Miscellaneous by Rs. 100

(హైదరాబాదు వ్యవస్థలో ప్రతి పెటిషన్‌కు రశీదుయిచ్చు ప్రగతియుక్తమైన వ్యవస్థను మార్చి ఆంధ్రప్రదేశ్‌లో రశీదు ఇవ్వని అప్రగతియుక్తమైన ప్రభుత్వవిధానమును విమర్శించుటకు)

The motions were negatived.

*DEMAND No: XIV— Police - Rs. 8,16,400*

*Mr. Speaker*; The question is :

To reduce the allotment of Rs. 8,16,400 for Police by Rs. 100

To discuss the failure of Government to trace out a case though several murders and criminal offences are occuring in Chipurupalli Taluk.

The motion was negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 8,16,400 for Police by Rs. 100

(శరవేగముగా పెరుగుచున్న లంచగొండి విధానమును విమర్శించగలందులకు, ప్రభుత్వము ఆపలేని విధానమును విమర్శించుటకు)

To reduce the allotment of Rs. 8,16,400 for Police by Rs. 100

(చోరీలు, డాకాలు మొదలయిన అశాంతి శరవేగముగా పెరుగుచున్నను ప్రభుత్వము ఉపలేక నేరస్థుల చక్కబెట్టని పాలసీని విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 8,16,400 for Police by Rs. 100

(యస్. ఐ. మహమ్మద్ ఇబ్రహీం ఔకుమాలుగారు బీద హరిజన కూలి రైతులపై తప్పుడు కేసులు పెట్టి లంచాలు పొందుచున్న వ్యవహారం గురించి చర్యకై శ్రీ నరశింహారెడ్డి ఎం. ఎల్. వి. గారు ఐ. జి. పి. కి వ్రాసుకున్నను ఏమీచేయని పాలసీని విమర్శించుటకు)

To reduce the allotment of Rs. 8,16,400 for Police by Rs. 100

(మంత్రిగారికి జోగిపేటలో యస్. ఐ. ఔకుమాలు పి. యప్. గారి లంచగొండితనము బీదల పీడన తప్పుడు కేసులగురించి మెమోరాండం ఇవ్వగా డి. యస్. పి. గారికి విచారణ యం. యల్. ఎ గారి సమక్షములో చేయ మని ఆజ్ఞాపించినను ఆరు మాసములయినా విచారణలేని విధానమును విమ ర్శించుటకు)

The motions were negatived.

*DEMAND No. XVI — Education - Rs.* 4,05,900

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 4,05,900 for Education by Rs. 100

(To criticise the Government in not yet integrating the Library Act)

The motion was negatived.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 4,05,900 for Education by Rs. 100

(To discuss the utter negligence of Government for the improvement of elementary education)

The motion was negatived.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 4,05,900 for Education by Rs. 100

(తెలంగాణా ప్రాంతములో మిడిల్ షైపు బిల్డింగులో మిడిల్ కమ్ హైస్కూలు నడుపు ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 4,05,900 for
Education by Rs. 100

(తెలంగాణా ప్రాంతమున ప్రతి తాలూకాకు ఒక కాలేజి వ్యవస్థ చేయ లేని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 4,05,900 for
Education by Rs. 100

(తెలంగాణా విద్యావ్యవస్థను అధ్వాన్నమునుండి పైకి తే ప్రయత్నము చేయని ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

To reduce the allotment of Rs. 4,05,900 for
Education by Rs. 100

(తెలంగాణములో నిర్బంధ విద్యావిధానము లేని ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

The motions were negatived.

*DEMAND No. XVII — Medical - Rs.* 80,400

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 80,400 for
Medical by Rs. 100

(To criticise the Government in getting the lapse of about one crore rupees of Central Government grant.)

The motion was negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 80,400 for
Medical by Rs. 100

(ప్రతి ఆర్. ఐ. హల్కా పెద్ద గ్రామానికొక దవాఖాన అక్కడి హల్కా 15000 జనసంఖ్యకైన నెలకొల్పలేని ప్రభుత్వ విధానమును విమర్శించ గలందులకు)

To reduce the allotment of Rs. 80,400 for
Medical by Rs. 100

(దవాఖానాలకు అవసరమైన మందులు లేని ప్రభుత్వ విధానమును విమర్శించ గలందులకు)

To reduce the allotment of Rs. 80,400 for
Medical by Rs. 100

(తెలుగురాని డాక్టర్లను ఆంధ్రకు పంపడం, హిందీ రానివారిని హైదరాబాదుకు రాచేయు ప్రభుత్వ విధానమును ఖండించగలందులకు)

To reduce the allotment of Rs. 80,400 for
Medical by Rs. 100

(ఉన్నతాధికారి అన్యాయ ప్రవర్తనచే మిసెస్ మాథనుగారి దుర్మరణ సంఘటనపై విచారణ గావించని ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

The motions were negatived.

*DEMAND No. XVIII—Public Health - Rs.* 9,12,500

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 9,12,500 for
Public Health by Rs. 100

To criticise the Government in not controlling the wild prevalence of small-pox in the whole State in rural and urban areas.

The motion was negatived.

*Mr. Speaker:* The question is :

To reduce the allotment of Rs. 9,12,500 for
Public Health by Rs. 100

(తెలంగాణాలో కలరా, మసూచిక మొదలయిన వ్యాధుల నివారణకై మందులు స్టాకు సమయానికి పంవతేని ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

To reduce the allotme . of Rs. 9,12,500 for
Public Health by Rs. 100

(మలేరియా, ఇన్ఫ్లుయంజా, టయిఫాయిడ్, మసూచికము, కలరా, లెప్రసీ, క్యాన్సరు, టి. బి. మొదలయిన వ్యాధుల నివారణకు తగిన వ్యవస్థ చేయలేని ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

The motions were negatievd.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 9,12,500 for
Public Health by Rs. 100

(మానుకోట తాలూకా నెల్లికుదురు గ్రామ హరిజనులు, మంచినీళ్ళ బావులకోసం పెట్టుకొన్న దరఖాస్తులగురించి 4-5 సం.ల తరువాతకూడ ఎట్టి చర్య తీసుకోకపోవటంగురించి విమర్శించుటకు)

The motion was negatived.

*DEMAND No. XXIII—Industries - Rs.* 100

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of *Rs.* 100 for Industries by Rs. 100

(To criticise the policy of Government for not constituting a Khadi and Village Industries Board and not enacting a legislation for this purpose, so as to enable the Cottage Industries to get the grants.)

The motion was negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 100 for Industries by Re. 1

(జోగిపేట తాలూకా అందోలు జిల్లా మెదకులోని చర్మ పరిశ్రమ కార్మిక సహకార సంఘము 100 సంవత్సరములనుండి 100 గృహాములు 600 మంది పనిచేయుచున్నను సహాయము ఒసంగని విధానమును నిర్యూలించ నందులకు)

To reduce the allotment of Rs. 100 for Industries by Re. 1

(గృహ పరిశ్రమలకు ప్రతి గ్రామానికి సహాయము చేయలేని ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

The motions were negatived.

*DEMAND No. XXIV—Welfare of Scheduled Tribes Castes Etc - Rs.* 1,07,900

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 1,07,900 for Welfare of Scheduled Tribes Castes etc. by Rs. 100

(ప్రతి తాలూకాకు కనీసం ఒక హరిజన హాస్టలు ప్రారంభించలేని ప్రభుత్వ విధానమును ఖండించుటకు)

To reduce the allotment of Rs. 1,07,900 for Welfare of Scheduled Tribes Castes etc. by Rs. 100

(ప్రతి గ్రామానికి విద్యా, వైద్య, గృహ సౌకర్యములను హరిజనులకు కల్పించలేని విధానమును ఖండించుటకు)

The motions were negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 1,07,900 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(నర్సంపేట మల్టీ పర్పసు బ్లాకు ప్రారంభించి 1 సం. అయినా ట్రైబల్ ప్రజల విద్యాభివృద్ధికి తగు చర్యలు తీసుకోకపోవటం గురించి విమర్శించుటకు)

The motion was negatived.

*DEMAND No. XXV—Other Miscellaneous Departments* - 5,86,000

*Ms. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 5,86,000 for Other Miscellaneous Departments by Rs. 100

(ప్రభుత్వ పరీక్షా పత్రముల రహస్యమును కాపాడలేని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 5,86,000 for Other Miscellaneous Departments by Rs. 100

(లేబరు ఆక్టు, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు ఆక్టు ప్రదేశమంతట అనుకరించలేనటువంటి ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

The motions were negatived.

*DEMAND No. XXVI—Civil Works* - *Rs.* 14,13,100

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 14,13,100 for Civil Works by Rs. 100

(ఈ శాఖలో పెరిగిపోతున్న అబాధ్యతా ప్రవర్తనను, లంచగొండితనమును ఆపలేని ప్రభుత్వ అసమర్థతను విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 14,13,100 for Civil Works by Rs. 100

(ప్రతి తాలూకా కేంద్రమునకు తారురోడ్డు వ్యవస్థ చేయలేని ప్రభుత్వ అవ్యవస్థతను విమర్శించగలందులకు)

The motions were negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 14,13,100 for
Civil Works by Rs. 100

(వరంగల్లు నగరిలో చాల అధ్వాన్నంగా ఉన్న గల్లీలలోని రోడ్లను నిర్మించుటకు అవసరమైన సహాయాన్ని చేయకపోవటమును విమర్శించుటకు)

To reduce the allotment of Rs. 14,13,100 for
Civil Works by Rs. 100

(వరంగల్లు జిల్లాలో ఘనపురం - బమ్మెర - పాలకుర్తి రోడ్డును నిర్మించుట అవసరమని పార్లమెంటు స్పీకరు అనంతశయనం అయ్యంగారు వంటివారు గుర్తించినా, రాష్ట్రప్రభుత్వం దీని ప్రాముఖ్య అవసరాన్నిగురించి నిర్మించ బూనుకోనందులకు విమర్శించుటకు)

The motions were negatievd.

*DEMAND No. XXVIII—Famine - Rs.* 70,00,000

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 70,00,000 for
Famine by Rs. 100

(For not declaring famine in several parts of Chipurapalli Taluk though there was utter failure of crops this year.)

The motion were negatived.

*Sri M. Satyanarayana Raju*: I demand a division, Sir.

The House then divided.

Ayes- 27; Noes: 89

The motion was negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 70,00,000 for
Famine by Rs. 100

(కరువు నివారణకై సీజను సమయాలలో పేదలకు ధాన్యం నిలువచేయని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

The motion was negatievd.

*DEMAND No. XXXII—Stationery and Printing - Rs.* 9,65,400

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 9,65,400 for Stationery and Printing by Rs. 100

(To criticise the Government in dispatching the Andhra Pradesh Gazette irregular by, printing on a paper which can not withstand even for a week, and in not publishing the quarterly civil list regularly.

The motion was negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 9,65,400 for Stationery and printing by Rs. 100

(ప్రభుత్వ ప్రెస్‌లు ఉండగా ప్రయివేటు ప్రెస్‌లనుండి పనులు తీసికొను ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

The motion was negatived.

*DEMAND No. XXXVI—Compensation to Zamindars - Rs.* 7,40,000

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 7,40,000 for Compensation to Zamindars by Rs. 100

శోషణాశక్తులయిన జమీందార్లకు డబ్బునిచ్చు ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

The motion was negatived.

*DEMAND No. XXXVII—Capital Outlay on Irrigation Rs.* 74,51,600

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 74,51,600 for Capital Outlay on Irrigation by Rs. 100

(ప్రతి తాలూకాలోని గండ్లుపడిన చెరువులు కుంటలను పూర్తిగా బాగు చేయలేని విధానమును ఖండించుటకు)

To reduce the allotment of Rs. 74,51,600 for Capital Outlay on Irrigation by Rs. 100

(10 సంవత్సరాలనుండి దేవునూరు ప్రాజెక్టు పనులు ప్రారంభించలేని ప్రభుత్వ విధానమును ఖండించుటకు)

To reduce the allotment of Rs. 74,51,600 for Capital Outlay on Irrigation by Rs. 100

13

(నీటిపారుదల పనులలో జరుగుచున్న అబాధ్యతను అపలేనందున విమర్శించుటకు)

The motions were negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 74,51,600 for Capital Outlay on Irrigation by Rs. 100

(చరిత్రాత్మకమయిన రామప్ప తటాకపు కాల్వల రిపేర్సు మొదలగు విషయాలగురించి పూనుకొనుటకు అవసరమయిన సర్వేలు మొదలగు ఇన్వెస్టిగేషను గూడ జరుపుటలో ఆలస్యం జరుగుటగురించి విమర్శించుటకు)

To reduce the allotment of Rs. 74,51,600 for Capital Outlay on Irrigation by Rs. 100

(నల్లగొండ జిల్లా భువనగిరి తాలూకాలో మూసినదినుండి వెంకిరాల, రాఘవాపురం చేర్లకు నీటిని తీసుకుపోయె కాలవ కవసరమయిన రిపేర్సును చేయబూనుకొనుటలో జరుగుచున్న ఆలస్యాన్ని విమర్శించుటకు)

The motions were negatived.

*DEMAND No. XXXIX—Capital Outlay on Schemes of Agricultural Improvements and Research - Rs. 26,27,000*

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 26,27,000 for Capital Outlay on Schemes of Agricultural Improvements and Research by Rs. 100

(20, 30 పౌండ్లు తూకం తక్కువయున్న అమోనియం సంచులు అమ్మి, నష్టయిచేయు విధానమును విమర్శించ; సమయానికి ఎరువులు పంపనందున)

The motion was negatived.

*Demand No. XL—Capital Outlay on Industrial Development Rs. 8,04,700*

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 8,04,700 for Capital Outlay on Industrial Development by Rs. 100

(చేతి పరిశ్రమలకు తగిన సహాయం, అమ్ముకొను మార్కెటు సౌకర్యం పూర్తిగా చేయించలేని ప్రభుత్వ విధానమును విమర్శించుటకు)

The motion was negatived.

*DEMAND No. XLI—Capital Outlay on Multi-purpose River schemes - Rs.* 85,83,300

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 85,83,300 for
Capital Outlay on Multi-purpose River Schemes by Rs. 100

(To criticise the Government action in reducing the capacity of the Right side Cannal of Nagarjunasagar Project from 21000 cusecs to 11000 cusecs.)

The motion was negatived.

*Sri Vavilala Gopalakrishnayya :* Sir ; I demand a division Sir :

The House then divided.

Ayes: 27; Noes : 89.

The motion was negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 85,83,300 for
Capital Outlay on Multi-purpose River Schemes by Rs. 100

(ప్రతి తాలూకా కొకటైనా మల్టిపర్‌పస్ రివర్ స్కీమ్సు ప్రవేశ పెట్టలేని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

The motion was negatived.

*DEMAND No. XLII—Capital Outlay on Civil Works - Rs.* 800

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 800 for
Capital Outlay on Civil Works by Rs. 100

(ప్రతి తాలూకాకు డిస్ట్రిక్టుహెడ్‌క్వార్టర్సు నల్లా వ్యవస్థచేయలేని ప్రభుత్వ వ్యవస్థ చేయలేనందున విమర్శించుటకు)

The motion was negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 800 for
Capital Outlay on Civil works by Rs. 100

(వరంగల్లు జిల్లాలోగల తొర్రూరు - కేసముద్రం రోడ్డును రిపేర్సు చేయుటలో సకాలంలో పూనుకొని రిపేరుచేయకపోవటాన్ని విమర్శించుటకు)

To reduce the allotment of Rs. 800 for Capital Outlay on Civil works by 100

(తెలంగాణాలోనే చాలఎక్కువ ట్రాఫిక్‌గల హన్మకొండ - ఏలూరు - నీరాణం రోడ్డుకి సక్రమ రిపేర్సు చేయకపోవటాన్ని డస్టుప్రూఫింగు చేయడానికి పూనుకొనకపోవటాన్ని విమర్శించుటకు)

The motions were negatived.

## *DEMAND No. XLIII—Capital Outlay on Electricity Schemes*
## Rs. 8,04,48,600

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 8,04,48,600 for Capital Outlay on Eleetricity Schemes by Rs. 100

(హైద్రాబాదునుంచి 3-4 నెలలలోనే భువనగిరి పెద్ద ఎలక్ట్రిసిటీ యార్డులయిను వస్తున్నా అప్పటిదాకా ఆగక దారిలోగల 5000 జనాభాగల బీబీనగరిలో రు. 50,000 ల ఖర్చు పెట్టు డీసెలుయింజనుతో ఎలక్ట్రిసిటీ ఏర్పాటుచేసి ఇట్లు పబ్లికు ధనాన్ని వృధాచేయుటగురించి విమర్శించుటకు)

To reduce the allotment of Rs. 8,04,48,600 for Capital Outlay on Electricity Schemes by Rs. 100

(ధర్మలు పవరును తీసుకొనిపోవు మెయిను ఎలక్ట్రిక్ లైన్సు పోవు మార్గంలో తెలంగాణాలో బావులద్వారా తరి వ్యవసాయంకు ఎలక్ట్రిసిటీ ఇచ్చుటకు ప్రాధాన్యత ఇచ్చుటకు బదులు బీబీనగరు లాటి గ్రామాలలో వీధుల్లో లైట్లు పెట్టుటకు ఎక్కువ డబ్బును ఖర్చుపెట్టడంగురించి విమర్శించుటకు)

The motions wers negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 8,04,48,600 for Capital Outlay on Electricity Schemes by Rs. 100

(ప్రతి 20,30 గ్రామాల కేంద్రమయిన ఆర్. ఐ. హాల్కా కేంద్రములకు విద్యుత్ వ్యవస్థ చేయలేని ప్రభుత్వ విధానమును విమర్శించగలందులకు)

To reduce the allotment of Rs. 8,04,48,600 for Capital Outlay on Electricity Schemes by Rs. 100

(ఔెక్కుమాలు, పాపన్నపేట, శంకరంపేట, అల్లదుర్గం, పధాపురము పొడుచనపల్లి, చౌటుకూరు, దేవునూరు, ఖాదిరాబాదు మొదలయిన అందోలు తాలూకా గ్రామాలకు లైటు లేనందున)

The motions were negatived.

*DEMAND No. XLVI—Commuted value of Pensions Rs.* 4,23,000

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 4,23,000 for Commuted Value of Pensions by Rs. 100

(సమయానికి పెన్షనులు అందజేయలేని ప్రభుత్వవిధానము విమర్శించగలందులకు)

The motion was negatived.

*DEMAND No. XLVII—Capital Outlay on State Schemes of Government Trading –Rs.* 39,43,800

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 39,43,800 for Capital Outlay on State Schemes of Government Trading by Rs. 100

విత్తనాలు సమయానికి పంపకం మరియు పరసనలు డిపాజిటు తీసుకొనుటలో అవకతవకలు విమర్శించుటకు

The motion was negatived.

*DEMAND No. XLVIII—Loans and Advances by the State Government - Rs.* 100

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 100 for Loans and Advances by the State Government by Rs. 100

(To impress upon the Government to press upon the Government of India to reduce the rate of interest to the level as suggested by the Finance Commission.)

The motion was negatived.

*Mr. Speaker* : The question is :

"That the Government be granted the following sums not exceeding—

(*A*) *Expenditure on Revenue Account*

| | | | Rs. |
|---|---|---|---|
| Demand No. | III | Stamps Administration | 7,43,000 |
| ,, | IV | Forest Department | 2,32,800 |
| ,, | VII | General Sales Tax and Other Taxes and Duties Administration | 9,35,200 |
| ,, | IX | Heads of State, Ministers and Headquarters Staff | 10,50,600 |
| ,, | X | State Legislature | 70,000 |
| ,, | XI | District Administration and Miscellaneous | 14,38,600 |
| ,, | XIV | Police | 8,16,400 |
| ,, | XVI | Education | 4,05,900 |
| ,, | XVII | Medical | 80,400 |
| ,, | XVIII | Public Health | 9,12,500 |
| ,, | XXIII | Industries | 100 |
| ,, | XXIV | Welfare of Scheduled Tribes, Castes Etc. | 1,07,900 |
| ,, | XXV | Other Miscellaneous Departments | 5,86,000 |
| Demand No. | XXVI | Civil Works | 14,13,100 |
| ,, | XXVIII | Famine | 70,00,000 |
| ,, | XXXII | Stationery and Printing | 9,65,400 |
| ,, | XXXIII | Miscellaneous | 200 |

(*B*) *Other Expenditure*

| | | | |
|---|---|---|---|
| Demand No. | XXXVI | Compensation to Zamindars | 7,40,000 |
| ,, | XXXVII | Capital outlay on Irrigation | 74,51,600 |
| ,, | XXXIX | Capital outlay on Schemes of Agricultural improvements and research | 26,27,000 |

| | | Rs. |
|---|---|---|
| Demand No. | XL — Capital outlay on Industrial Development | 6,04,700 |
| „ | XLI — Capital outlay on Multipurpose River Schemes | 85,83,300 |
| „ | XLII — Capital outlay on Civil Works | 800 |
| „ | XLIII — Capital outlay on Electricity Schemes | 8,04,48,600 |
| „ | XLIV — Other state Works | 100 |
| „ | XLVI — Commuted Value of Pensions | 4,23,000 |
| „ | XLVII — Capital outlay on State Schemes of Government Trading | 39,43,800 |
| „ | XLVII-A — Appropriations to the Contingency Fund | 20,00,000 |
| „ | XLVIII — Loans and Advances by the State Government | 100 |
| „ | XLIX — Inter-State Settlement | 1,63,500 |

The motion was adopted.

*Mr. Speaker*: The House now stands adjourned till 8-30 A.M. on Monday, the 31st March, 1958.

*The House then adjourned till Half Past Eight of the Clock on Monday, the* 31*st March* '58.